HISTORY

ANCIENT INDIA

T/M

UPSC CSE MAINS

VOLUME-IV

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX

PROP: M.CHENCHI REDDY

ASHOKNAGAR X ROADS, HYD-20.

9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

ANCIENT INDIA

1. Romila Thapar Penguin Publications
2. Romila Thapar (small book)
3. Jha
4. A.L. Basham "The wonder that was India"
5. IGNOU material ***
6. Brilliant
7. NCERT***
8. A.U. Distance Education Material
9. Nilakanta Sastri South India
10. Gopala Reddy Material
11. Wikipedia (internet)
12. Y.D. Mishra Material
13. Ambedkar Open University Material***
14. Krishna Reddy

Ancient India - (7) పల్లవి. ఆసురాల్లి

INDEX

మలి వేద కాలంలో మతం

మలివేదకాల మతం తొలి దశలో 'యజ్ఞయాగాల'కు పెద్ద పీట వేసిన ప్రాధాన్యత, అనేక అనార్య మతాల అంశాలు ఆర్యమతంలో చోటు చేసుకోవడం కన్పిస్తాయి. మలివేదకాలం చివరి దశలో ఉపనిషత్తుల ద్వారా 'కర్మకాండ'కు వ్యతిరేకంగా 'ఆత్మ', 'సంసార' (transmigration), 'కర్మ' మొదలైన తాత్విక చింతన వృద్ధి చెంది 'ముక్తి'కి జ్ఞాన మార్గాన్ని బోధించడం కన్పిస్తుంది.

తొలి వేద కాలంలోని ప్రధాన దేవతలు 'ఇంద్ర', 'అగ్ని' ఈ కాలంలో వారి ప్రాధాన్యత కోల్పోయారు. 'ప్రజాపతి', సృష్టికర్త ప్రాముఖ్యం వహించాడు. వ్యవసాయ సమాజాలకి సృష్టి గాధలు చాలా ముఖ్యమైనవి, కాబట్టి పైన గమనించిన దేవతల ప్రాధాన్యతలో మార్పు స్థిర జీవిత ప్రాధాన్యతని చాలా చెప్తుంది. ఋగ్వేదంలో చిన్న దేవుడైన 'రుద్ర' ఇప్పుడు ప్రాముఖ్యత పొందాడు. ఋగ్వేద కాలంలో చిన్న సౌర దేవునిగా ఉన్న 'విష్ణు' ఈ కాలంలో సృష్టి సంరక్షకుని గా ప్రాధాన్యత వహించాడు. మలివేద కాల మతంలో 'ప్రజాపతి' అత్యంత ప్రాధాన్యత గల దైవం. ఈ దైవాలే గాక

కొన్ని వస్తువుల ను కూడా దివ్య చిహ్నాలు గా ఆరాధించడం మొదలైంది. మలివేద కాలంలో విగ్రహారాధన చిహ్నాలు కనిపిస్తాయి. మలివేద సమాజం లో ఏర్పడిన వర్ణ విభజన వల్ల దైవాలు కూడా ఆయా వర్ణాలకు ప్రత్యేకం గా వేరయ్యాయి. ఋగ్వేద కాలంలో పశుపాలన ఆర్యుల ప్రధాన వృత్తి అయినప్పటికీ, పశు సంరక్షకుడైన 'పూషన్' మలివేద కాలంలో శూద్రుల దైవం గా పరిగణించబడ్డాడు. దేవుళ్ల ప్రాధాన్యత లోని మార్పులు తెగలు పశుపాలక సమూహాల నుంచి స్థిర వ్యవసాయ సమూహాలు గా మారిన స్వభావాని కి సూచికలు. తొలి వేద కాలం లోని ప్రకృతి శక్తుల్ని ప్రతిబింబించే దేవుళ్ల ప్రాధాన్యత తగ్గిపోయారు. ప్రకృతి శక్తుల్ని మానవీకరించి వాటికి దివ్యత్వాన్ని ఆపాదించే చర్య చాలా సంక్లిష్టం గా మారింది. మలి వేద కాల స్తోత్రాల్లో కన్పించే దేవుళ్లు ఏ ప్రకృతి శక్తుల్ని ప్రతిబింబిస్తారో కనిపెట్టడం కష్టమైంది గా మారింది.

తొలి వేద కాలం లో వలెనే ఈ యుగం లో కూడా ప్రజలు దేవుళ్ళ ని అనేక భౌతిక కారణాల కోసం ఆరాధించారు. ఏమైనా, ఆరాధించే పద్ధతి లో మాత్రం గణనీయంగా మార్పులు వచ్చాయి.

ప్రార్థనలు చదవడం ఇంతా కొనసాగుతూనే ఉంది, కాని దేవుళ్ళ ని తృప్తి పరచడానికి ఇది యాగాదుల లేవి ప్రధాన మార్గం ఎంతమాత్రం కావు. మలి వేద కాలంలో 'యాగాలు' మిక్కిలి ప్రాధాన్యత వహించాయి. సామూహిక యాగాల్లో రాజు, మొత్తం తెగ అంతా పాల్గొనేవారు. కాగా వ్యక్తిగత యాగాలు వ్యక్తులచేత వారి ఇళ్ళ లో చేయబడేవి. ~~ఈ~~ కాలంలో ఆర్యులు స్థిర జీవితం అలవర్చుకుని క్రమమైన ఉత్సవాల్ని గడపడం ఇందుకు దోహదం చేసింది. వ్యక్తులు ఇళ్ళ కి చేసే ప్రతి నివేదనా ఆచారం లేదా యాగ రూపాన్ని పొందింది.

జానపద సంప్రదాయం : గురించిన సమాచారానికి [జానపద సంప్రదాయాన్ని] అధర్వవేదం గొప్ప నిధి. ఇందులోని విషయాలు వైదిక యాగ మతాన్నుంచి తీవ్రంగా భిన్నత్వాన్ని చూపుతాయి. ఇది చాలా వరకు మంత్రాల (magic) కి సంబంధించింది. ఈ అధర్వవేదం లోని విషయాలు మానవ జీవితం లోని వివిధ కోణాల్ని స్పృశిస్తాయి. ఇందలి శ్లోకాలు

- రోగాల కి ఉపశమనం
- ఆరోగ్యానికై ప్రార్థనలు
- కుటుంబం - పిల్లల బాగు కోసం మంత్రాలు
- పశువులు - పొలాలు
- సామరస్యం
- ప్రేమ - పెళ్ళిళ్ళు లేదా విరోధం - అసూయ ..... మొదలైన

వాని కోసం మంత్రాలు చెబుతాయి.

ఈ విధంగా అథర్వవేదం నాడు ప్రబలంగా ఉన్న మూఢనమ్మకాలు, విశ్వాసాల్ని వివరిస్తుంది. 'అథర్వన్' అనే పదం మంత్ర సూత్రాన్ని సూచిస్తుంది. అథర్వణ పురోహితులు ఈ మంత్రాన్ని నిర్వహించేవారు. వైదిక సంప్రదాయ దేవుళ్లని ప్రార్థించేవారు, అయితే వారికి ప్రార్థించడానికి గల కారణాలు మాత్రం చాలా వ్యక్తిగతమైనవి, చాలా స్వల్పమైనవి. అనేకమంది ఉపదేవుళ్ళని (godlings), ఆత్మలని అంటే పిశాచాలు, రాక్షసులు వంటి వాళ్ళ చెడు మరియు మంచి శక్తులను కూడా ఆరాధించేవారు. తద్వారా తమ స్నేహితులకి మంచి, శత్రువులకి హాని కలిగేలా ప్రార్థించేవారు. దేవుళ్ళని మొరపెట్టి పిలవడం, మంత్రాలు చదవడం నిత్యవ్యవహారాలకి - సాధారణ మానవుని దైనందిన అవసరాలకి చెందిన వాటి సాధన కోసంగా ఉండేవి. ఉదాహరణకి, ఇద్దర్ని ఇంటి దొంగను చంపమని; హృదయం రక్షించమని - ఎలుకల్ని చంపమని అగ్నిముని ప్రార్థించడం చెప్పవచ్చు.

మలి వేదకాలంలో యాగాలు చాలా సంక్లిష్టంగా మారాయి. యాగాల ఆచారాలు, సమయం/ వాటికి పట్టే కాలం విపరీతంగా పెరిగాయి. వైదిక

యాగంలో వివిధ ఆచారాలు నిర్వర్తించడానికి వివిధ
బ్రాహ్మణుల సమూహాలు ప్రత్యేకంగా సాధించారు. యాగాల్లో
ఇచ్చే బలులు, బ్రాహ్మణులకు ఇవ్వాల్సిన దక్షిణలు రెండూ బాగా
పెరిగి పోవడంతో యాగాలు చేయడం ఖరీదైన వ్యవహారం
గా మారింది]. ³ఋగ్వేదం లో లేని అనేక కొత్త యాగాలు
ప్రాముఖ్యం పొందాయి. యాగాల విజయం చాలా
వరకూ యాగ సమయంలో ఉచ్చరించే మంత్రాల
కచ్చితమైన ఉచ్చారణ మీదే ఆధారపడి ఉండేది/
ఉంటుందని నమ్మడం మలివేద కాలంలో ప్రధాన పరిణామం.

వైదిక ఆర్యులు పాటించే కొన్ని
ఆచారాలు ఇండో-యూరోపియన్ ప్రజలతో సామాన్యంగానే
ఉన్నా చాలా వరకు ఆర్యుల ఆచారాలు భారతీయ నేల
మీదే వృద్ధి చెందాయి. ఈ ఆచారాలు, మంత్రాలు,
యాగాలు బ్రాహ్మణులనే పురోహితులు కనుగొనడం, లేదా వృద్ధి
చేయడం, విస్తారం చేయడం చేశారు. బ్రాహ్మణులు మలివేద
కాలంలో పురోహిత జ్ఞానం, వైదిక క్రియల పై గుత్తాధిపత్యం
కోరారు.. వారు అనేక ఆచారాల్ని కనుగొన్నారు,
వాటిలో కొన్ని ఆర్యేతరుల నుంచి అరువు తెచ్చుకున్నవి ఉన్నాయి.

3 [మలివేద కాలంలో రాజు ప్రజాదరణ
వల్ల పదవి పొందిన వాడు కాకపోవడంతో అతడు తన
స్థానాన్ని న్యాయబద్ధం చేసుకొందుకు మతాచారాల
మీద అధికంగా ఆధారపడడం జరిగింది. ఇందుకు

'యాగాలు' సాధనాలు గా ఉపయోగపడ్డాయి.][3] అందుకే ఈ యాగాలను నిర్వహించే బ్రాహ్మణుడు "రాష్ట్రగోప" అనగా రాజు పరిపాలన ను రక్షించేవాడు గా ప్రసిద్ధి పొందాడు.

మరి వేద యాగాల్లో ముఖ్యమైనవి మూడు. 'వాజపేయ' (శక్తి నిచ్చు పానీయం) యాగం ఏడు రోజుల నుంచి ఏడాది దాకా జరిగేది. ఇది నడి వయస్సు రాజుకి శక్తి ని తిరిగి ఇవ్వడమే గాక అతన్ని సామాన్య 'రాజు' నుంచి 'సామ్రాట్' గా మలుస్తుందని నమ్మేవారు. 'రాజసూయ' యాగం రాజ పట్టాభిషేక ఉత్సవానికి చెందింది. ఈ యాగం ఒక రోజే జరిగినా దానికి సన్నాహాలు మాత్రం ఏడాది కి పైగానే చేసేవారు. ఇది రాజు కి దివ్య శక్తి ని కలిగిస్తుందని నమ్మేవారు. అదనంగా ఈ యాగ ప్రధాన పురోహితుడికి దక్షిణ గా 2,40,000 గోవులు అందేవి. మిక్కిలి ప్రాముఖ్యం పొందిన అతి క్లిష్టమైన యాగం 'అశ్వమేధ యాగం'. ఇది మూడు రోజుల పాటు జరిగినా సన్నాహాలు మాత్రం ఏడాది నుంచి రెండేళ్ల పాటు సాగేవి. ఇందులో 4 నిర్వాహకులు, రాజు 4 భార్యలు, వారి 400 పరిచారకులు అసంఖ్యాక ప్రేక్షకులు ఈ యాగం లో పాల్గొనేవారు. ఎంపిక చేసిన గుర్రాన్ని 400 యోధులు తోడురాగా స్వేచ్ఛగా

తిరగడానికి పంపిస్తారు, ఈ యోధులు ఏ రాజ్యాన్నా గుర్రాన్ని అడ్డగిస్తే వాళ్ళని ఓడిస్తారు. ఏడాది చివర గుర్రాన్ని రాజధానికి తిరిగి తీసుకొచ్చి దాన్ని మరి 600 ఎద్దులతో సహా బలి ఇస్తారు. రాజు భార్యలు carcass చుట్టూ తిరుగుతారు, ప్రధాన రాణి యాగాశ్వం పక్కన పడుకుని చేస్తుంది, ఇది రాజుకి / సంయోగానికి ప్రతీక. 21 వంధ్య గోవుల్ని బలి ఇవ్వడం, బ్రాహ్మణులకి భారంగా దక్షిణలు ఇవ్వడం తో ఈ యాగం ముగిసేది. అశ్వమేధయాగం రాజుకి విజయాన్ని, సార్వభౌమాధికారాన్ని అందించేది / అందిస్తుందని నమ్మేవారు. అప్పుడప్పుడు అశ్వమేధం ను పోలిన 'పురుషమేధయాగం' కూడా కన్పిస్తుంది.

7 [మలివేద కాలంలో మతపర ఆచారాలతో, చివరికి మరణం తర్వాత కూడా వర్తించే కుటుంబ ఆచారాల్ని చెప్పడం జరిగింది. ఇవి తర్వాత నలభై సంస్కారాలు గా చెప్పబడ్డాయి, గర్భదాన, పుంసవన, జాతకర్మ, నామకరణ మొ॥ నవి ఇందులో కొన్ని.] 7

మలి వేదాల సాహిత్యం లో యాగాల్లో పాల్గొనడం పై స్త్రీలకి సంబంధించిన కొత్త నియమాలు మొదటిసారి గా కన్పిస్తాయి. యాగాల్లో మొదటి మూడు వర్ణాలకి చెందిన మగవారే పాల్గొనవచ్చని చెప్పడం కన్పిస్తుంది. అంటే ఋగ్వేద కాలం లాగ తెగ అంతా సామూహికం గా పాల్గొనే స్వభావం క్రమంగా కనుమరుగవ్వసాగింది.

మలివేద సాహిత్యం లో తరచు గా వ్యక్తిగత యాగాల కు రాజులు చేయించే సంక్లిష్ట యాగాల కీ మధ్య సమాంతరాలు సాధించటం కన్పిస్తుంది. ఉదాహరణ కు గృహపతి చేసే 'అగ్నిహోత్ర' లేదా నిత్య అగ్ని యాగం అశ్వమేధ యాగం తో సమానమని చెప్పబడింది.

పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు మితిమీరిన యాగాల కర్మకాండ కి మలివేద కాలం చివరి భాగం లో వ్యతిరేకత వెల్లడి అయింది. పెద్ద పరిమాణం లో దక్షిణాలు, బలులు రాజుల కి తలకు మించిన భారం కాగా మరోవైపు బ్రాహ్మణులు ఆ దక్షిణలు పొంది బాగా లాభపడసాగారు. దాంతో నాటి వరకూ ఈ యాగాల కి పోషకులు గా ఉన్న క్షత్రియుల్లో కొందరు ఈ బర్బరమైన కర్మకాండ ని వ్యతిరేకించారు. తొలి వేద కాలం లోని 'ఋత' క్రమం విచ్ఛిన్నమవడం, సాంఘిక-రాజకీయ పరిస్థితుల్లో మార్పుల వలన కలిగిన అనిశ్చితి, అలజడి లో చిక్కుకున్న ప్రజల అభివ్యక్తి కూడా ఉపనిషత్తుల తాత్త్వికత కు దారి తీసింది. ఈ పరిస్థితుల్లో ప్రజలు సమాధానాలు గా పరమ సత్యం కోసం, తమ కు స్థిరత్వాన్ని, నిశ్చలత్వాన్ని అందించే తత్త్వం కోసం చేసిన అన్వేషణ చివరికి ఉపనిషత్తుల్లో ప్రతిఫలించి ఉంటుంది. అలాగే సమకాలీన సాంఘిక - రాజకీయ మార్పుల్ని అర్థం చేసుకోవడానికి, న్యాయబద్ధం చేయడానికి చేసిన ప్రయత్నాలు కూడా కర్మ సిద్ధాంత పరిణామాని కి దారి తీసి ఉండొచ్చు. దీని

ద్వారా ప్రస్తుత సాంఘిక- ఆర్థిక అసమానతలకు పూర్వజన్మ లో చేసిన / చేస్తున్న చర్యలే కారణమని వివరించడం జరిగింది.

పై కారణాల వల్ల మలివేద కాలం చివర్లో ఉపనిషత్తుల సాహిత్యం రూపు దాల్చింది. మొదట, ఆచారాల కు, వృథా ఖర్చుల కు వ్యతిరేకంగా (యాగాల లో జరిగే) 'ఆత్మ' జ్ఞానాన్ని నొక్కి చెప్పడం కన్పిస్తుంది. ఈ విధంగా, మతం యొక్క భౌతిక దృక్పథం నిష్ఫలం చేయబడి మతాన్ని తాత్త్వికతా స్థాయి కు తీసుకెళ్లారు. ఉపనిషత్తులు చెప్పిన 'ఆత్మ' యొక్క మార్పులేనితనం, అవిచ్ఛిన్నగుణం, శాశ్వత స్వభావాలు క్షత్రియ రాజు నిత్యత్వం లో అప్పుడప్పుడే ఎదుగుతున్న రాజ్యాధికారం స్థిరత్వం పొందడానికి దోహదపడ్డాయి. అలాగే 'ఆత్మ' 'బ్రహ్మ' లో లీనమవడం అనే ఆత్మ- బ్రహ్మ ల మధ్య సంబంధాన్ని నొక్కి చెప్పడం అత్యున్నతాధికారాని కి విధేయులై ఉండడాన్ని ప్రోత్సహించింది.

మలివేద కాలం చివరి దశలో పురోహితుల ఆధిపత్యం కు తీవ్ర వ్యతిరేకత ప్రబలింది, ముఖ్యంగా పాంచాల, విదేహ రాజ్యం లో ఈ భావాల లో క్రీ.పూ. 600 ప్రాంతం లో ఉపనిషత్తులు రూపు బడ్డాయి. ఇవి కర్మకాండ ని విమర్శించి సరైన విశ్వాసం, జ్ఞానాల విలువ ని నొక్కి చెప్పాయి. ఆత్మ జ్ఞానాన్ని సంపాదించాలని

'బ్రహ్మ' కి 'ఆత్మ' కి మధ్య సంబంధాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలని బోధించారు. 'బ్రహ్మ' అత్యున్నత అస్తిత్వం గా ఎదిగాడు, ఇతర సమకాలీన శక్తివంతమైన రాజులలో విశ్వదగినట్లు గా ఉంటాడు. వీరిలో, విదేహ లకు చెందిన క్షత్రియ రాజవంశీయులు కొందరు ఈ తరహా ఆలోచనలను వెంటబెట్టుకుని పురోహిత ఆధిక్యత గల మతాన్ని సంస్కరించే వాతావరణాన్ని సృష్టించారు.

1 [బృహదారణ్యకోపనిషత్తు', 'ఛాందోగ్య ఉపనిషత్తు' లలో వ్యక్తి ఆత్మ, పరమాత్మ లను అర్థం చేసుకోవడానికి వాటి మధ్య సంబంధాన్ని వివరించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ అన్వేషణ పర్యవసానం గానే 'అద్వైత' భావం అవతరించింది.] 1

బ్రాహ్మణ ఆధిక్యత కి, మితిమీరిన కర్మకాండలు గల మలివేద వైదిక మతాలకి ఒక నిరసన ఉపనిషత్తులలో కన్పిస్తుంది. వేదాలు చివరి కి కన్పించే అన్వేషణా పరమైన ఆలోచనల్ని ఇవి ప్రతిబింబిస్తాయి. ఉపనిషత్తుల తత్వం 'ఆత్మ' భావన చుట్టూ తిరుగుతుంది, అంటే గాలి యోగాన్ని చెప్తారు. సృష్టి విశ్వ ఆత్మ యొక్క primeval desire నుండి. వృద్ధి చెందింది అని చెప్తారు.

ఉపనిషత్తుల లో జన్మ నుంచి జన్మ కి ఆత్మ ప్రవహించే
మరో భావన కి ఆరంభం గా స్పష్టమైన రూపం / వివరణ
కల్పిస్తుంది. పూర్వ జన్మ ప్రవర్తన ఆధారం గా ఆత్మ
సుఖం లేదా దు:ఖం అనుభవించేది గా కల్పిస్తుంది.
దీని నుంచి 'కర్మ సిద్ధాంతం' జనించింది. దీని ప్రకారం
ఒక జన్మ చర్యలు తర్వాతి జన్మ ని ప్రభావితం చేస్తాయి.
ఈ సిద్ధాంతం మానవ బాధల కు వివరణ ని
అందించేందుకు ఉద్భవించింది, తర్వాతి భారతీయ
తాత్త్వికత కి ఇది చాలా ప్రాథమిక / మౌలిక
(fundamental) తత్త్వం గా పరిణమించింది.

ఉపనిషత్తుల కాలానికి వైరాగ్యం బాగా
ప్రబలింది. సన్యాసులు ( ) ఒంటరి గానో లేదా (సమూహం
నుంచి దూరం గా) చిన్న చిన్న సమూహాలు గానో ఉండేవారు.
అయితే కొందరు చరిత్ర కారులు భావించినట్లు వారు
Counter-culture ను సృష్టించారనడం అంత సబబు
గా తోచదు, ఎందుకంటే వారు సమాజ మనుల నుంచి
దూరం గా జీవించారు. ఏమైనప్పటికీ స్వయంశిక్షణ
ద్వారా సాధువులు అద్భుత శక్తులు సంపాదించేవారు.
ఈ అద్భుత శక్తులు కనుక యాగాల కి మాత్రమే
సాధ్యమైనవి గా తలచేవారు. ఫలితం గా వైరాగ్యం
వైదిక యాగాల ఆధిక్యత ని సవాలు చేసినట్లయ్యింది.
దానితో పాటే యాగాల ద్వారా ప్రధానం గా లాభపడే

బ్రాహ్మణుల ఆధిక్యతని ఎదిరించినట్లుగుంది.

బ్రాహ్మణులు రాజమార్గం గా ఒక సూత్రాన్ని కనిపెట్టారు.
దీని ప్రకారం వ్యక్తి జీవితం లో 'బ్రహ్మచర్య' –
(బ్రహ్మచర్యం పాటిస్తూ austere జీవితాన్ని విద్యార్థి గా
గురువు ఇంట్లో గడిపే దశ) 'గృహస్థ' – (విద్యాభ్యాసం
తర్వాత వివాహం చేసుకుని కుటుంబ బాధ్యతల్ని నిర్వర్తించే దశ)
'వానప్రస్థ' – (వయసు పెరిగాక ప్రాపంచిక జీవితాన్నుంచి
విరమించుకుని సాధువు గా మారే దశ) 'సన్యాసిన' –
(జీవిత చరమాంకం లో ఆతని ఆత్మ ని భౌతిక
బంధాల నుంచి ధ్యానం, ఆత్మ శోధనల ద్వారా విముక్తం
చేసుకుని అతడు సంచార సన్యాసి గా మారే దశ),
అనే చతురాశ్రమాలు ఉంటాయి. ఈ క్రమమే
పురాణాల లో వైరాగ్యాన్ని వ్యక్తి జీవిత చరమాంకం లో
చెప్పారు, తద్వారా తమ తమ సాంఘిక బాధ్యతల్ని
నెరవేర్చిన తర్వాత వైరాగ్యం స్వీకరించవచ్చు.

అయితే ఈ చాతురాశ్రమాలు శూద్రులకి
ఉద్దేశించినవి కావు.

Basham 242

Chapter-6

Q: Teachings of Buddha.

జ: చూ.పే. 48 - [illegible] చరిత్ర M.A. (N.U).

Q: Teachings of Mahavira.

జ: చూ.పే. 56. కృష్ణారెడ్డి భారతదేశ చరిత్ర ప్రాచీన భాగం.

Q: Early phase of State formation

జ: చూ.పే. 93 & 94 of భారతదేశ చరిత్ర upto 1526. అంబేద్కర్ Open. Univ.

Q: గణరాజ్యాల రాజ్య నిర్మాణ ప్రక్రియ.

జ: చూ.పే. 89 of ప్రాచీన భారతదేశ చరిత్ర రామ్ శరణ్ శర్మ.

Q: Urbanisation in pre-Mouryan period.

జ: చూ.పే. 63 of కృష్ణారెడ్డి భారతదేశ చరిత్ర. ప్రాచీన భాగం.

8-9 Chapters

Q: రాజవాహనుల పరిపాలనను తెల్పినది.

జ: పా.పే. 100 of M.A. దర్శనము భారతదేశ చరిత్ర 1336 A.D. తె. అ. book.

Q: తన ప్రకృతి ఘనకార్యములను తెల్పుము.

జ: పా.పే. 12 of chapter 6 of I.B.A. విక్రమ సేన భారతదేశ చరిత్ర సంగ్రహ

Q: స్వతంత్ర పరిపాలన యొక్క విధానం గురించి వ్రాయుము

జ: పా.పే. 136 of I.W.A. భారతదేశ చరిత్ర క్రీ.శ. 1526 వరకు తె.అ.

Q: కన ప్రకృతి రెండవ ఆగ్నేయ ఉత్తర పరిపాలన సంస్కరణ ఏమిటి?

జ: పా.పే. 16 of chapter 6 of I.B.A. విక్రమ సేన భారతదేశ చరిత్ర సంగ్రహ.

Q:

22-5-04

Q: Zin-ul-Abidin (Kashmir)

(క్రీ.శ. 1420-1470) కాశ్మీరులో 14వ శతాబ్దం ప్రారంభంలో హిందూ రాజు, యూసఫ్ ముస్లిం మంత్రి అయిన షా మీర్జా అను వ్యక్తి, రాజును తొలగించి సింహాసనాన్ని ఆక్రమించడంతో, కాశ్మీరులో ముస్లిం రాజవంశపాలన ప్రారంభమైనది. షా మీర్జా శంసుద్దీన్ షా పేరుతో 1349 వరకు పాలించాడు. అతని తరువాత అతని నలుగురు కొడుకులు 1394 వరకు పాలించారు. 1394 నుండి 1416 వరకు అతని మనుమడైన సికిందర్ పాలించాడు. ఇతనికి పరమత సహనం లేదు. విగ్రహారాధనను వ్యతిరేకించి ~~సుల్తాన్~~ [సుల్తాన్ సికిందర్ తరువాత అతని రెండవ కుమారుడైన జైన్-ఉల్-అబిదీన్ క్రీ.శ.1420లో సింహాసనాన్ని అధిష్ఠించాడు. క్రీ.శ.1470 వరకు సుదీర్ఘ పాలన కొనసాగించాడు. ఇతడు సమర్థుడు, ఉదారబుద్ధి గల పాలకుడు. కాశ్మీరును పాలించిన సుల్తానులలో అత్యంత గొప్పవాడు. కొందరు ఇతనిని అక్బరుతో పోల్చినారు. [ఇతని పాలనలో కాశ్మీరీ సంప్రదాయాలు వన్నెలతో సంపూర్ణంగా విస్తరించాయి.] హిందువుల పట్ల అక్బరు వంటి పరమత సహనాన్ని చూపించాడో ఇతడు కూడా అంతటి పరమత సహనాన్ని చూపించడం ఇతనిలో ఉన్న గొప్ప విశేషం.

[జోనరాజ (Jonaraja) వ్రాసిన రాజతరంగిణి రెండో భాగం ద్వారా మనకు జైన-ఉల్-అబిదిన్ సార్వభౌమాధికారం గాంధార, సింధు, మద్ర, రాజపురం వరకు విస్తరించినట్లు తెలియుచున్నది.] ఇతడు ఉదభాండపుర (Udabhandapura) రాజును పెక్కు పర్యాయాలు ఓడించాడు. భూట్టదేశ (లడక్) లోని గుగె (Guge) ప్రాంతం) లోని గొగ్గ (Gogga) ప్రాంతాన్ని, సాయ (Saya) ప్రాంతాన్ని [లే (Leh) పైనున్న షేహ్ (Sheh) ప్రాంతం] కూడ జయించాడు. జస్రత్ ఖొక్కర్ (Jasrath Khokkar) పంజాబు సంపాదించి తన అధీనంలోకి తెచ్చుకోవడానికి జైన-ఉల్-అబిదిన్ సహాయ-పడ్డాడు. టిబెట్, సింధునది ఒడ్డున ఉన్న ప్రాంతం అంతా జైన-ఉల్-అబిదిన్ అధీనంలోకి వచ్చాయి. ఇతడు బహలుల్ లోడి, మా మహమూద్ బెగర్హా, సౌరాష్ట్రకు చెందిన మండలిక, గ్వాలియర్ రాజులతో స్నేహ-పూర్వక సంబంధాలు కొనసాగించాడు. మక్కా, ఈజిప్టు, ఖురసాన్ పాలకులతో ఇతడు బహుమానాలు ఇచ్చి పుచ్చుకొనేవాడు.

[జైన-ఉల్-అబిదిన్ మంచి పరిపాలనాదక్షుడు.

ఇతడు తన రాజ్యంలో సిరములను [?] అనుమతించాడు.
దోపిడీ గాని, దొంగతనం గాని జరగనివ్వడు
ఆ గ్రామ అధికారికి జరిమానా విధించేవాడు.
ఇతని చర్యలవల్ల నేరాలు అదుపులోకి
వచ్చాయని తెలుస్తోంది. ఇతడు ధరలను
అదుపులో ఉంచాడు. అతడు వ్యాపారులు
సరకులను దాచిపెట్టకుండాను,
ఎక్కువ లాభాలకు అమ్మకుండాను ఆజ్ఞలు
జారీ చేశాడు. వివిధ సరుకుల ధరలు
రాగిరేకుల మీద వ్రాయబడేటట్లు చేశాడు.
అన్ని పట్టణాల్లో ఆ ధరలను బహిరంగంగా
ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు
చేశాడు. ప్రజలపై పన్నుల భారాన్ని
తగ్గించాడు. శిస్తు విధానంలో సంస్కరణలు
ప్రవేశపెట్టాడు. న్యాయ పాలన నిష్పక్షపాతంగా
ఇతడు సమర్థవంతంగా నిర్వహించి సాటిలేని
అంతటి వాడని పేరు గడించాడు. సంక్లిష్టమైన
కేసులలో, నిజాలను తెలుసుకొనేందుకు
అతడే స్వయంగా మారువేషంలో తిరిగేవాడు.
(3)
ఇతడు పెద్ద ప్రజాహిత పనులు

చేసి నిర్మించారు. దీవులు, కట్టించి, పంట కాలువలు త్రవ్వించి, వంతెనలు నిర్మించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడం చేశారు. రైతులకు పన్నుల రాయితీలు కల్పించి, స్టేట్ గవర్నర్ రైతులను అక్రమంగా పన్నులు వసూలు చేయకుండా నివారించి రైతుల సంక్షేమానికి పాటుపడ్డారు. ప్రజల పెద్ద (రాజ్య) నగరాల నిర్మాణానికి తోడ్పడం చేయడమే కాక, అనేక పెద్ద పెద్ద భవనాలను కట్టించారు. ఊలర్ సరస్సు (woolu lake) మధ్యలో మానవ నిర్మిత ద్వీపము - జైన లంక [illegible] నుంచి ఉదాహరణ. అలాగే అంతఃపురము, ఒక మసీదు ఈ ద్వీపంలో నిర్మించబడ్డాయి.

జైన్-ఉల్-అబిదీన కాశ్మీరు

(H) [illegible] ప్రోత్సహించాడు ఆ చర్యలు తీసుకున్నారు. కాగితం తయారీ, బుక్ బైండింగ్ లను అధ్యయనం చేయడానికి ప్రతిభావంతులను సమర్కండ్ పంపారు. రాళ్లను కోయటం, మెరుగు పెట్టడం, గాజుల తయారీ, బంగారం తో పని చేయటం మొదలైన హస్తకళలను

~~ప్రోత్సహించాడు.~~ శాలువాల తయారీని కూడ ప్రోత్సహించాడు. టపాసుల (fireworks) తయారీని కనిపెట్టించడమే కాక సహాయపడటమే-కాక, తన హయాంలో మొదటిసారిగా తుపాకులను (Muskets) తయారు చేయించాడు.

జైన్-ఉల్-అబిదిన్ స్వయంగా విద్వాంసుడు

సంగీతజ్ఞుడు, సారస్వత పోషకుడు. అతనికి ~~అరబ్బీ~~, పారసీ, సంస్కృతం, టిబెటన్ లాంటి అనేక భాషలు బాగా వచ్చు. అతడు పెక్కు అరబ్బీ, పారసీ గ్రంథాలను స్థానిక భాషలోనికి తర్జుమా చేయించాడు. అట్లే మహాభారతం, రాజతరంగిణి గ్రంథాలను పారసీ భాషలోనికి తర్జుమా చేయించాడు. అతని ఆస్థానంలో ముస్లిం, హిందూ పండితులు. వారి సమావేశాలలో అలరారుచుండేవి. హిందూ, ముస్లిం సిద్ధాంతాలు ఇతని ఆస్థానంలో చర్చలు జరిపేవారు. సుల్తాను సంగీతం అనే ఒక గ్రంథం. ఇది తెలిసిన గ్వాలియర్ రాజు, సుల్తానుకు సంగీతంపైన వ్రాయబడిన రెండు అరుదైన సంస్కృత గ్రంథాలను పంపించాడు.

అన్నిటిలో మంచి ప్రభువు

(6)

పరమత సహనంలో ఎంతో ఖ్యాతి గడించాడు. తనకు ముందు ఉన్న సుల్తానులు హిందువుల పట్ల చేసిన ఘోర తప్పిదములను సరిదిద్దుటకు అన్ని అవకాశములను చర్యలను చేపట్టాడు. ముస్లిములు కానివారిపై విధించే జిజియా పన్నును రద్దు చేశాడు. తన తండ్రి హయాంలో పడగొట్టబడిన దేవాలయములను తిరిగి రక్షించి వారికి ఉపకారవేతనములను, భూములను కేటాయించాడు. తన తండ్రి కూల్చివేయించిన దేవాలయములను తిరిగి నిర్మించుటకు అనుమతించాడు. ధ్వంసం చేయబడిన పాత విగ్రహముల స్థానంలో తిరిగి విగ్రహాలు ప్రతిష్ఠించుటకు తోడ్పడ్డాడు. ఎవరికి ఇష్టమైన మతమును వారు అనుసరించే వీలు కల్పించాడు. హిందూ ధర్మశాస్త్రముల ప్రకారము హిందువులకు వ్యక్తిగత చట్టం అమలు జరిగేందుకు కూడా తోడ్పడ్డాడు. హిందూ మహిళలు స్త్రీలకు పట్టలను కనిపెట్టి ఉంచాలని, భర్త తరఫు బంధువులు వేలంపట్టులలో ఉత్సవాలయాలను అంగీకరించి ఉంచాలని

రద్దు పరిచాడు. గోవధను కూడా నిషేధించాడు.
హిందువుల విశ్వాసాలను గౌరవించడానికి
సతీసహగమన ఆచారంపై ఉన్న నిషేధాన్ని
ఎత్తివేశాడు. [సమంజసం కాదు] అతని ప్రభుత్వంలో హిందువులను
ఉన్నత పదవులను ఇచ్చి ఆదరించాడు.
శ్రీయ భట్ (Sriya Bhatt) అనే హిందువును
న్యాయ మంత్రిగాను, ఆస్థాన వైద్యుడుగాను
నియమించాడు. అతని మంత్రులు ఇద్దరు
బ్రాహ్మణులు కూడ హిందువులే. వారి పేర్లు
శ్రీ వర్తలు. అన్ని మతాలవారి పట్ల సహనము
చూపవలెనని బహిరంగంగా చాటించాడు.

7

జైన-ఉల్-అబిదీన్ స్వయంగా సాధువు
వలె జీవించాడు. అతడు మాంసాహారమును
త్యజించాడు. ఈ విధంగా అతడు ఎన్నో
అక్బరు విధానాలను అనుసరించుటచే
అతనిని "కాశ్మీర్ యొక్క అక్బర్" అని
~~అంటున్నారు ఇత~~ పేరు పొంది, కాశ్మీర్
రాజులలో ప్రఖ్యాతిగాంచాడు. ఇతడు
క్రీ.శ. 1470 లో మరణించాడు.

అశోకుని శాసనాలు

అశోకుని శాసనాల్ని

ప్రకటన పెద్ద రాతిఫలకాలు పెద్దరాతిఫలక ప్రకటనలు
ప్రకటన చిన్న రాతిఫలకాలు చిన్నరాతిఫలక ప్రకటనలు
ప్రకటన పెద్ద స్తంభాలు పెద్ద స్తంభ ప్రకటనలు
ప్రకటన చిన్న స్తంభాలు చిన్న స్తంభ ప్రకటనలు
ప్రకటన స్మారక స్తంభాలు స్మారక స్తంభ ప్రకటనలు
- గుహా శాసనాలు

గా విభజించవచ్చు.

ప్రకటన పెద్ద రాతిఫలక ప్రకటనలు: [Major Rock Edicts]

ప్రకటన పెద్ద రాతిఫలక ప్రకటనలు (Edicts) పద్నాలుగు శాసనాల (inscriptions) సముదాయాన్ని కలిగి ఉంటాయి.

[illegible] ఈ పెద్దరాతి ఫలకాలు ఎనిమిది భిన్న ప్రాంతాల్లో వేయించబడ్డాయి.

అవి
1) షాబాజ్ గర్హి 2) మన్సెహ్రా 3) కాల్సి
4) గిర్నార్ 5) సోపారా 6) జౌగాడ
7) ఎర్రగుడి 8) ధౌలి

పెద్దరాతిఫలక ప్రకటనలు సామ్రాజ్య సరిహద్దుల వెంబడి వేయబడ్డాయి, ముఖ్యంగా

జయించబడిన మౌర్యులతో ప్రాంతం కళింగ

లాంటి రెండు రాతిఫలకాల లాగా సమాన ఇవి సమాంతరాల వెంబడే ప్రధానం గా కన్పిస్తాయి.

పెద్ద రాతి ఫలకాల్లోని పద్నాలుగు శాసనాలు క్రింది విషయాలు వివరిస్తాయి.

శాసనం – I : జంతువుల నాశనం పండుగల కోసం జంతువధ ని నిషేధించాడు. వేడుకల్లో జంతు పోరాటప్రదర్శనల్ని నిషేధించాడు.
ఒకటి – వధ

శాసనం – II : అశోకుడు తన సామ్రాజ్యంలోనూ పొరుగు రాజ్యాల్లోనూ వైద్య, పశు సదుపాయాల్ని అందించడం గురించి వివరిస్తుంది.
ద్వి – సదుపాయాలు

శాసనం – III : తన ప్రజల సంక్షేమం పెంపొందించడానికి అధికారులకు చక్రవర్తి ఆజ్ఞలు ఇవ్వడం గురించి ఉంది.
త్రి – ధర్మ

అశోక ధర్మ లోని సుశ్రూష, అపచితి, సంప్రతిపత్తి, దానం, అనరంభో ప్రాణానాం, అవిహింస భూతానాం వంటివి ఉన్నాయి.

మంత్రిమండలి ప్రభుత్వోద్యోగులపై బాధ్యతవహించి ఉండాలని చెప్పబడింది.

శాసనం – IV : 'ధర్మ' కోసం చక్రవర్తి చేసిన వివిధ కార్యకలాపాలు తెల్పుతుంది. అశోకుని వారసులైన భావి పాలకులందరూ ధర్మ కు కట్టుబడి ఉండాలని చెప్పబడింది.
four – future

రాజు సంపద ద్వారా గాక శీలము
వ్యక్తిత్వం ద్వారానే జనుల మెప్పు
పొందగలడని అశోకుడు భావించాడు.

శాసనం - V : ధర్మమహామాత్రుల పదవి ఏర్పర్చడం, వారి విధులు ఇందులో వివరించబడ్డాయి.

శాసనం - VI : వార్తావాహుల నియామకం, వారి విధులు తెల్పుతుంది.
ఆరు - వార్తావాహులు
అశోకుడు తన ప్రజల సంతోషమే తనకు అత్యున్నతమని చెప్పాడు.
తన ప్రజలు ఈ లోకం లోనూ పరలోకం లోనూ సుఖంగా ఉండాలని భగవంతుని కోరాడు.

శాసనం - VII : "అన్ని మతాల" ప్రజలు శాంతియుత సహజీవనం గడపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది.
ఏడవ - శాంతి

శాసనం - VIII : విహార (వేట) యాత్రలకు బదులుగా ధర్మయాత్రలను చక్రవర్తి ప్రారంభించినట్లు ప్రకటించారు. అశోకుని దానాలు, చెప్పబడ్డాయి. స్వయంగా అశోకుడే సామాన్య ప్రజలకు ధర్మాన్ని బోధించడం
ఎనిమిది - వేట

శాసనం - IX : ఖర్చైన మూఢాచారాలు నిరర్థకమని ధర్మప్రకారం నడుచుకోవడం మేలని చెబుతుంది.
తొమ్మిది - నిరర్థకం

శాసనం - X : అశోకుడు కీర్తికోసం వ్యక్తిగత
పది - పర్యవసానం

వైభవం, మరణానంతరం ముక్తి కోరుకోవడం వేదనే లేదనూ బంధనాల నించి వ్యక్తి పొందాలని మాత్రమే కోరుకున్నాడని చెబుతుంది.

శాసనం - XI : మన చుట్టూ ఉన్న వారందరికీ ధర్మాన్ని బోధించాలి.

శాసనం XII : ఇందులో పరమత సహనం ఆవశ్యకత, దాని ద్వారా స్వీయ మత ప్రబలత పెంచుకోగలరని చెప్పబడింది.

పన్నెండు - పరమత సహనం

శాసనం XIII : పెద్దరాతి ఫలకాల్లోని పద్నాలుగు శాసనాల్లో ఇది అతి పెద్దది. ఇందులో కళింగయుద్ధ భీభత్సం వివరించి ఇకపై పొందాల్సిన యుద్ధాలకి చరమగీతం పాడుతున్నట్లు ప్రకటించాడు. తాను ధర్మవిజయానికి బద్ధుడని చెప్పాడు.

శాసనం XIV : పై శాసనాల్లో కొన్ని విషయాలు చాలా ముఖ్యమైనవి కావడం చేత మళ్లీ మళ్లీ చెప్పబడ్డాయని ఇది పేర్కొంటుంది.

జౌగడ, ధౌలి లో గల పెద్ద రాతిఫలకాల్లో XI, XII, XIII శాసనాలు లేవు. వీటికి బదులుగా స్థానిక ప్రాంతాధికారుల్ని ఉద్దేశించిన శాసనాలు ఉన్నాయి. [XV - తోసలి XVI - సామాప మహామాత్రులనుద్దేశించినవి]

ప్రకటన
చిన్న రాతిఫలకాలు : (Minor Rock Edicts)

చిన్నరాతిఫలక ప్రకటనల్లో రెండు శాసనాల సముదాయాన్ని కలిగి ఉన్నాయి. వీటిలో ఒకటి 8 ఎనిమిది చిన్న ప్రాంతాల్లో చెక్కబడింది. రూపనాథ్, సహస్రాం, బైరాట్, మస్కి ప్రకటనల్లో ఒక శాసనం ఉంది. బ్రహ్మగిరి, సిద్ధాపుర, జటింగ-రామేశ్వరకొండ లపై గల ప్రకటనల్లో రెండవ శాసనం కూడా కలుప బడింది. జటింగ-రామేశ్వరకొండ ప్రకటనలో 3 వ శాసనం కూడా ఉంది.

అశోకుని చిన్నరాతిఫలక ప్రకటనల 8 కొత్త రూపం గవిమఠ్, పాల్కిగుండు కొండల వద్ద గల శాసనాల్లో కన్పిస్తుంది.

ఎర్రగుడి, రాజుల మందగిరి, గుజర్రా, అహ్రౌరా (మీర్జాపూర్ దగ్గర), సొందపూర లాంటి కూడా కొన్ని చిన్నరాతిఫలక ప్రకటనలు వెలుగు చూశాయి.

ఇవి చాలా వరకు సామ్రాజ్య దక్షిణ, మధ్య ప్రాంతాలలోనే నెలకొన్నాయి.

ఇవి అశోకుడు రాజుగా [Not like a monk] బౌద్ధమత విశ్వాసిగా చేసిన ప్రకటనలు, నైతిక నియమాలు వివరిస్తాయి. వీటిలో 'ధమ్మ' గురించి బౌద్ధ గ్రంథాలు చెప్పే విషయాలున్నాయి.

అశోకుని బిరుదులతో మాత్రమే శాసనాలన్నీ చెబుతుండగా కేవలం మస్కి, గుజర్రా శాసనాల్లోనే మనకు 'అశోక' అన్న పేరు కన్పిస్తుంది. పాత కాందహార్ లోని శాసనం గ్రీకు, అరామైక్ (Bramaic) లలో ద్విభాషా శాసనం గా ఉంది. (bilingual) దీన్ని డి.సి. సర్కార్ చిన్నశిలాఫలక ప్రకటన లో 4 వ శాసనము గారు.

Bhabru అశోకుడు బౌద్ధమతం స్వీకరించినట్లు భాబ్రూ శాసనం తెలుపుతుంది.

పెద్ద స్తంభ ప్రకటనలు :

ఢిల్లీ- టోప్రా స్తంభం పై ఏడు శాసనాల సముదాయం ఉంది. ఇతర 5 స్తంభాల పై ఈ వరుసలో ఆరు శాసనాలు చెక్కబడ్డాయి.

ఇవి సామ్రాజ్యం లోపల ముఖ్య రహదారుల వెంట, ప్రధాన నగరాల్లోనూ వేయబడ్డాయి.

పెద్ద స్తంభ ప్రకటనలు గల ప్రదేశాలు

1) టోప్రా 2) మీరట్ 3) అలహాబాద్ - కౌశాంబి

4) లౌరియా అరరాజ్ 5) లౌరియా నందనగర్

6) రాంపూర్వా

శాసనం I : ధర్మ ప్రచారం కోసం మహామాత్రులకి ఇవ్వబడిన ఆదేశాల్ని వివరిస్తుంది.

శాసనం II : తన రాజ్య ప్రజలు, జంతువుల సంక్షేమం కోసం అశోకుడు చేసిన అన్ని మంచి పనుల్ని వివరిస్తుంది.

శాసనం III : ఇందులో ఐదేళ్ళ పర్యటనల అవసరాన్ని వివరించబడె.

శాసనం IV : ఈ శాసనం 'రజ్జుకుల' అధికార విధుల్ని వివరిస్తుంది.

శాసనం V : జంతువుల వధ పై నియంత్రణలు విధిస్తుంది.

శాసనం VI : ప్రజలు చదివి ధర్మమార్గానికి స్ఫూర్తి పొందాలన్న కారణం చేత ఈ స్తంభ శాసనాలు వేయించినట్లు చెప్పబడె.

Spi - స్ఫూర్తి

శాసనం VII : ఇది పెద్ద స్తంభ శాసనాలన్నింటిలో అతి పెద్దది. 'ధర్మ' యొక్క వివిధ కోణాల్ని తెల్పడం, అశోకుని పలు సంక్షేమ చర్యల్ని వివరించడం ఇందలి విషయం.

చిన్న స్తంభ ప్రకటనలు :

ఇవి సాంచి, సారనాథ్ లందున్నాయి.

వీటిలో గల మూడు శాసనాల్లో చీలికలు తెచ్చే వారికి శిక్షలు చెప్పబడ్డాయి. తద్వారా 'సంఘ' లో ఐక్యత కాపాడబడి ధర్మం కొనసాగగలదని ఆశించబడింది.

అలహాబాదు - కౌశాంబి స్తంభం మీద పెద్ద స్తంభ ప్రకటనకు చెందిన ఆరు శాసనాలు

తో పాటుగా రాతి శాసనం, ఫలక శాసనం కూడా ఉన్నాయి. అశోకుని రెండవ రాణి 'కరువకి' దానాలని ఇది (రాణి శాసనం) వివరిస్తుంది.

స్మారక స్తంభ శాసనాలు :

రుమ్మిందై స్తంభ శాసనం ద్వారా అశోకుడు లుంబిని ని దర్శించినట్లు లుంబిని గ్రామాన్ని పన్నుల్లో మినహాయింపు కల్పించినట్లు తెలుస్తుంది.

నిగాలి సాంగర్ స్తంభ శాసనం ద్వారా అశోకుడు ఇచట స్తూపాన్ని పెద్దదిగా చేసినట్లు, ఈ స్థలాన్ని స్వయంగా దర్శించి స్తంభం వేయించినట్లు తెలుస్తుంది.

గుహా శాసనాలు :

గయ కు ఉత్తరాన గల బరాబర్ గుహల్లోని అశోక శాసనాలు గుహల్ని అశోకుడు ఆజీవిక సన్యాసులకు దానం చేసిన విషయాన్ని వివరిస్తుంది.

EAMCET 26.5.04 result date

ఋగ్వేద కాలం (సుమారు క్రీ.పూ 1500 - క్రీ.పూ 1000)

రాజకీయ పరిస్థితులు. పరిపాలనా వ్యవస్థ: ఋగ్వేద కాలంలో ఇండియాలో రాజకీయ వ్యవస్థ (ఈ విధంగా) ~~ఉండేది~~ ఆరోహణక్రమంలో ఉండేది

(i)	కుటుంబము (kula)	కుటుంబము ↓
(ii)	గ్రామము (grama)	గ్రామము ↓
(iii)	విశ (clan)	విస్ ↓
(iv)	జనం (jana)	జన తెగ
(v)	~~రాష్ట్రం (rashtra)~~	

కుటుంబము (అ) పెద్దలుగా చూసే వారిని ఒక కప్పు కింద [అంటే ఒక ఇల్లు (griha)] నివసించే ప్రజలతో కుటుంబం ఏర్పడేది. అనేక కుటుంబాలు కలసి ఒక గ్రామం ఏర్పడింది. ఆ గ్రామ పెద్దను (gramani) గ్రామణి అనేవారు. కొన్ని గ్రామాలు కలిసి విస్ (vis) ఏర్పడి ఉండేది. విస్ నాయకుడిని విస్పతి (Vispati) అనేవారు. పెక్కు విస్‌లు కలిసి జన (jana or tribe)

మలివేద కాలం (సుమారు క్రీ.పూ 1000 - క్రీ.పూ 600)

(మలివేద కాలంలో విశాలమైన రాజ్యాలు ఏర్పడుటం చేత విస్తృతమైన రాజకీయ, పరిపాలనా వ్యవస్థల ఆవిర్భావానికి దారితీసింది. విశాలమైన రాజ్యాల స్థాపనతో రాజుకు తెగ నాయకుని అధికారాలు పెరిగాయి. తెగ పేర ప్రకారం ఒక ప్రాంతం పేర ప్రకారంగా పిలవబడింది) ~~(ప్రాంతానికి)~~ రాజు తెగలను పరిపాలించాడు. కాని వీరిలో బలవంతులైన తెగలు విశాలప్రాంతాలను ఆక్రమించుకున్నాయి. ఆ ప్రాంతంలో ఆ తెగలతో పాటు ఇతర తెగలు కూడా ఉండేవి (ప్రాంతానికి అక్కడ మొట్టమొదట స్థిరనివాసం ఏర్పరచుకున్న తెగపేరే ఉండేది. కాలక్రమాన ప్రాంతాల పేర్లు తెగ పేరు కాదు ప్రాంతాలకే వచ్చాయి. మొదట ప్రాంతాల అన్నది ఒక ప్రాంతంలో నివాసం

తెగ పేర్లు పలు ఉంది. ఋగ్వేదంలో భరత, మత్స్య, క్రివి, త్రిత్సు, యాదవ మొదలైన తెగల పేర్ల ప్రస్తావన ఉంది. తెగ నాయకుల కేంద్రంగా ఋగ్వేద కాలపు ఆర్యుల పరిపాలన - [illegible] అంటే 'రాజు' అని [illegible] పిలిచేవారు. అలాగే ప్రజల (jana) రక్షకుడు [illegible]

~~[illegible] సాధారణంగా [illegible] కాని [illegible] పెద్ద [illegible] [illegible]~~

ఋగ్వేద కాలంలో రాజరికం వంశపారంపర్యంగా స్థిరపడినట్లు అనిపిస్తుంది. కాని రాజును ఎన్నుకొన్న సందర్భాలు కూడా కొన్ని తెగలలో కనిపిస్తాయి. [ప్రజలు (jana) సమితి [illegible] నాయకులను ఎన్నుకొన్న సందర్భాలు కూడా మనం చూస్తాము.]

వశిష్ఠ [illegible] ప్రజల తెగ పేరు. తరువాతి కాలంలో ప్రత్యేకంగా పేరుగా ప్రచారంలోకి వచ్చింది. మొట్టమొదటి సారిగా ప్రాంతాన్ని సూచించే 'రాష్ట్రం' అన్న పదం ఈ కాలంలోనే ఉపయోగించబడింది.)

చెందిన గ్రంథాల్లో రాజును [illegible] నాయకులుగా ఎన్నుకున్న సాక్ష్యాలు కూడా కనిపిస్తాయి. రాజు బంధువుల నుండి, సాధారణ ప్రజల నుండి [illegible] 'విశ్' అనే పేరుతో [illegible] (మహాపితామహం [illegible]) ఎన్నుకోబడిన రాజు [illegible] వంశపారంపర్యంగా మారి - 'పతి' అని [illegible] [illegible] నిర్ణయం చేసి [illegible] [illegible] ప్రారంభించాడు (రాజుల ఎన్నిక ద్వారా రాజ్యానికి వచ్చే పద్ధతి

(రాజు [illegible] రాజ్యానికి [illegible] [illegible] [illegible]

ఈ సందర్భాలు కూడ మనం చెప్పాలి.

(రాజులు యజ్ఞాల ద్వారా రాజ్యానికి వచ్చే పద్ధతి

(రాజుకు (తీవ్ర నాయకత్వ) పద్ధతిని అధికారాలు ఉండేవి కావు. అంతేకాక తెగ ఆధిపత్య సంఘాలకు ప్రజలు చెప్పవలసిన అవసరం ఉండేది. 'సభ', 'సమితి', 'విదధ', 'గణ' అను పేర్లతో తెగల ప్రతినిధి సంఘాలు ఋగ్వేదంలో ప్రస్తావించబడ్డాయి) (వాటికి చర్చలు చేయటం, సైనిక మత కార్యక్రమాలను నిర్వహించటం విధులుగా ఉండేవి. ఋగ్వేదకాలంలో 'సభ', 'విదధ' సమావేశాలకు స్త్రీలు కూడా హాజరయ్యేవారు. వీటిలో 'సభ', 'సమితి' అత్యంత ప్రధానమైన సంఘాలు. వీటి ప్రాధాన్యత ఎంత ఎక్కువగా వుండేదంటే - వీటి సహకారాన్ని పొందడానికి రాజులు, నాయకులు ఉత్సాహాన్ని చూపించేవారు) [ఈ 'సభ', 'సమితి' ల యొక్క సంఘటనాన్ని గురించి వాటి [illegible] గల తేడాలు గురించి మనకు నిర్దుష్ట సమాచారం లేదు] (అయితే సామాన్య ప్రజలు [illegible]

ఋగ్వేద అనంతర కాలంలో అభివృద్ధి చెందని మంత్రాలు (బ్రాహ్మణాలని 'రాజానాం రాజ్యకర్త' అనే నానుడి వల్ల తెలుస్తుంది. ఈ వ్యాఖ్య వారసత్వం బలపడి నట్లు తెల్పుతుంది) (అంతే కాకుండా 'శతపథ బ్రాహ్మణం' అనేది శత పథ (బ్రాహ్మణాని వ్యాఖ్య. అంటే 'పదిహేను' వరకు - పది తరాల వరకు రాజ్యం చేసినవారిని తెల్పుతుంది. అంటే యజ్ఞ ద్వారా కాక తన బల ప్రయత్న మీద అధికారం ద్వారా రాజు ప్రజల మీద రాజ్యాధికారాన్ని చేపట్టినవాడని అర్థం అవుతుంది. (కాలక్రమంలో రాజరికానికి దైవత్వం divine origin) ఆపాదించబడింది. రాజులను రాజు అనే భావన కూడ తలెత్తింది. చాలా గ్రంథాల్లో అధిరాజ, రాజాధిరాజ, సామ్రాట్ అనే పదాలు గోచరిస్తాయి)

అలాగే రాజు అధికారానికి ఆటంకం [illegible]

భాగంగా ఉండే సమితి రాజులను విషయాలు, విధాన నిర్ణయాలు తీసుకోవటంలో ప్రముఖ పాత్ర వహించేవని, సభ్య రాజుల స్వభావం భిన్నంగా ఉండి, ఎంపిక చేసిన పెద్దలతో ప్రముఖులు మాత్రమే సభ్యులుగా ఉండేవారని తెలుస్తోంది. ఋగ్వేద కాలంలో రాజుల అధికారానికి మాత్రమే ప్రజలతో. ప్రజాస్వామ్య [illegible] ఉన్నప్పటికీ రాజు పదవి వంశపారంపర్యం అయ్యేది.

(గ్రామాల పరిపాలనలో రాజుకు సహాయపడేందుకు ఉద్యోగులు సాయం చేసేవారు. వీరిలో ప్రధానమైన వారు పురోహితులు. ఋగ్వేద కాలంలో గొప్ప పేరున్న పురోహితులు వశిష్టుడు, విశ్వామిత్రుడు. పురోహితులు అనేక విధాలుగా రాజుకు (సలహాలిచ్చి) ప్రోత్సహించి, అతని

భావించేవారు. పురోహితులు (బ్రాహ్మణులు) రాజును లేక గ్రామ పెద్దలను అభిషిక్తులను చేసేవారు. సభ, సమితి అనే రాజును ఎన్నుకునే సంస్థలు. ఇంకా [illegible] కూడా రాజును నియంత్రించేవి. రాజు ప్రజలను, రాజ్య సంపదను [illegible] పరిరక్షించాలి. ప్రజలు రాజును దైవ ప్రతినిధిగా మాత్రమే వ్యవహరించేవారు.

[illegible] మాత్రమే రాజు పాలనను వృద్ధి చేసేవి. రాజులు సామాన్యంగా యజ్ఞాలు చేసేవారు. దానివల్ల తమకు దైవ శక్తి లభిస్తుందని నమ్మేవారు. వారు అశ్వమేధ యాగాలు కూడా చేసేవారు. తమ సామ్రాజ్యం [illegible] తెలియజేసేందుకు తమ రాజ్యానికి [illegible] రాజులు రాజసూయ యాగాలు కూడా నిర్వహించేవారు.

విజయాలను కీర్తించి, ప్రతిఫలంగా గోవులను [illegible] [illegible] [illegible]

రాజు నా (నాయకుడి) ఔన్నత్యం పెంచి, అతని
విజయాలను కీర్తించి, ప్రతిఫలంగా గ్రామాలను,
భూదానాలను పెద్ద సంఖ్యలో అగ్రహారాలు (బ్రాహ్మణులకు)
గ్రహించేవారు. బ్రాహ్మణులు యువరాజు, ప్రధాన
ఉద్యోగి సేనాని (ప్రధాన సైనికాధికారి).
దానమ్మ (దానం చేయు / ధర్మం) [illegible]
ఉద్యోగి.) బ్రాహ్మణులు, ఇతర ఉద్యోగుల
సాయంతో రాజు పాలన చేసేవారు.
రాజుకు మంత్రులు, సామంతులు కూడా ఉండేవారని
తెలుస్తుంది. సమాజ వ్యవస్థలోని కార్యక్రమాల మీద
కన్నువేసి ఉంచటంకోసం సామంతులను
ఉపయోగించేవారు. రాజులు,
సామంతులు చూపిన సేవలకు, ప్రజలనుంచి
వారి (ప్రజల) ఇష్టంగా కట్టే 'బలి' అన్న
చందాలను (పన్నుల రూపంలో) గ్రహించేవారు.
ఈ 'బలి'ని [illegible] ప్రజలనుంచి [illegible],

రాజులు రాజ్యపాలన్ని కూడా నిర్వహించారు.
శాసనాల్లో జరిగే పండితుల రాజుగారి రథం
అతని బంధువుల రథాన్ని నడిపించారు. ఆ
యాజ్ఞవల్క్యాలు (ప్రజలలో రాజు గౌరవాన్ని,
ప్రతిష్ఠను పెంచేవి.

(రాష్ట్ర పతి) పెరుగుదలలో పాలనాయంత్రాంగం
విస్తృత పర్యంతం చెప్పని స్థాయిలో. దక్షిణ కాలంలో
ప్రాంతాల్లో, సేనానులతో పాటు 'భాగదుఘ'
(పన్నుల వసూలు అధికారి), సంగ్రహీత), దూత,
సంధివిగ్రహ (విదేశ వ్యవహార కర్త), అక్షవాప
(ఆట పాటలను పర్యవేక్షించువారు), పాలాగల,
స్థపతి, గ్రామణి వంటి ఉద్యోగుల పేర్లు
నాటి వాఙ్మయంలో పేర్కొనబడటం జరిగింది.
[illegible] 'ద్వాదశరత్నిన్' అని వాఙ్మయాలు
పేర్కొన్నాయి. ఇందులో బ్రాహ్మణుడు,
సైన్యాధిపతి, పట్టమహిషి వంటివారు రాజుగారి
అధికార అనుయాయులుగా వెలుగొందారు ఉండాలి.

ఆయుధంలో ఓటమి పాలైన ప్రజలనుంచి కూడా
స్వీకరించేవారు. రాజు ఆయుధ శాసనాధికారం
ద్వారా కూడా ఆదాయాన్ని పొందేవారు.
(ఆయుధ శాసనాధికారాన్ని రాజు, భూస్వాములను,
గ్రామ పెద్దలను, ప్రజలకు అందరికీ
పంచేవారు. ఈ పంపకంలో రాజు, భూస్వాములు
ఎక్కువ వాటా (అధిక) లాభాన్ని పొందేవారు.
(సుగ్రీవ కాలంనాటి ప్రాముఖ్యం గిరిజన
ప్రాముఖ్యం. యుద్ధంలో సైనిక ప్రభావం ఎక్కువగా
ఉండేది కాని రాజు నమ్మకమైన సైన్యాన్ని పోషించే
-వారు కారు. ఆయుధ సామగ్రిలో బాణం, కత్తి,
గొడ్డలి మొదలైన లోహాలను సంఘం నుండి
పొందుట వీలు లేకపోయేవారు. ఆ కాలంలో
ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం పశుపాలన పైన
ఆధారపడి ఉండేది - ఉత్పత్తి (ప్రజలు వ్యవసాయ ఉత్పత్తులలో,
ఆరవ వంతు పన్ను రాజుకు చెల్లించే
వారు. ఆ పద్ధతి ఉండేది. (ఇది నిర్ణయం కాదు.)

(ఉత్తర వేదకాలంలో రాజ్య వ్యవస్థ
రాజ్యాధికారం వంశపారంపర్యంగా, ప్రజాస్వామ్యంగా
ప్రభుత్వాలు ఏర్పడింది. సభ, సమితి, విదథ
అప్పుడు ఉన్నాయి. 'సభ' 'సమితి' అనే రెండు
పాత స్వభావం మారిపోయింది. సామంతులు,
ధనిక రాజు బంధువులు, (బ్రాహ్మణులు) పెద్ద
పెత్తనం చెలాయించారు. (ప్రాముఖ్యం పెరిగింది.
'సభ' లో స్త్రీల పాల్గొనడం నిషేధించబడింది.)

పూర్వ వేదయుగం > ఉత్తర వేదయుగం >

ఋగ్వేదకాల సమాజము

(1) ఋగ్వేదకాలంలో సమాజంలో కుటుంబము అత్యంత చిన్న యూనిట్. ఒకే కప్పుకింద అంటే ఒకే గృహంలో (griha) నివసించే ప్రజలంతా కుటుంబం క్రిందకి వస్తారు. అనేక కుటుంబాలు కలిసి ఒక గ్రామం ఏర్పడుతుంది. పెద్ద గ్రామాలు కలిసి ఒక 'విస్' ఏర్పడుతుంది. అలాంటి విస్‌లు కలిసి జన లేదా తెగ ఏర్పడుతుంది. తెగ నాయకుడిని రాజు లేదా రాజన్య అని అంటారు. ఋగ్వేదకాలంలో ఆర్యులు తెగలుతెగలుగా ఏర్పడ్డారు. (2) కుటుంబాన్ని రక్షించుకొనే వ్యక్తిని 'కులప' లేదా తండ్రి అంటారు. ఆర్యులు తమ సమాజాన్ని రక్తసంబంధం ప్రకారం ఏర్పాటు చేసుకున్నారు. అందుకే అది పితృస్వామిక సమాజం అయింది. సాధారణంగా

మలివేదకాల సమాజము

వ్యక్తి గుర్తింపు తెగ నుండి ప్రాంతానికి మళ్ళింది. మలివేదకాలంలో విశాలమైన రాజ్యాల కారణంగా రాజులకు లేదా నాయకునికి అధికారాలు పెరిగాయి (1) తెగపరమైన అధికారం ఒక ప్రాంతం పరమైన అధికారంగా పరిణమించింది. కాలక్రమాన ప్రాంతం పేరు తెగపేరు కూడా ప్రచారంలోకి వచ్చాయి. ఉదా: కురు పాంచాల అనేది ఒక ప్రాంతంలో నివాసం ఏర్పరచుకున్న ప్రజల తెగ పేరు. తరువాత కాలం అది ప్రాంతం పేరుగా ప్రచారంలోకి వచ్చింది. మొదటిసారి ప్రాంతాన్ని సూచిస్తూ 'రాష్ట్రం' అన్న పదం ఈ కాలంలోనే ప్రయోగించబడింది. రాచరికం వంశపారంపర్యం అవ్వడం వారసత్వం బలపడింది. కాలక్రమంలో రాచరికానికి దైవత్వం ఆపాదించబడింది. రాజులకు దైవాంశ అనే భావన కూడ తలెత్తింది. బ్రాహ్మణ గ్రంథాల్లో అధిరాజు, రాజాధిరాజు, సామ్రాట్ అనే పదాలు కనిపిస్తాయి.

కుటుంబం విడిపోక అందరితో ఉమ్మడిగా ఉండటం ఆచారంగా కనిపిస్తుంది. అందరిలోకి వయసులో పెద్దవాడు లేదా తండ్రి గృహస్థుగా కుటుంబంలో ఉన్నత స్థానాన్ని కలిగి వుంటాడు. అతడి తర్వాత అంతటి పెద్ద కుమారుడు ఆ స్థానాన్ని ఆక్రమిస్తాడు.

(3) స్త్రీ స్థానం: ఆనాటి పురుషాధిక్యత స్త్రీకి, ఎట్టి కూడా ఎలాంటి అధికారాన్నివ్వలేదు. అయితే స్త్రీకి ఋగ్వేదకాల సమాజంలో గౌరవప్రదమైన స్థానముందని మాత్రం చెప్పగలం. తల్లిదండ్రుల దగ్గర పెరిగిన అమ్మాయిల ప్రస్తావన ద్వారా బాలికలు యుక్త వయస్కులు అయిన తర్వాతనే వివాహాలు జరిగేవని తెలుస్తుంది. బాల్యవివాహాలు ఋగ్వేదంలో కానరావు. స్త్రీ [illegible] ఎన్నికలో స్వేచ్ఛ వుండేది. స్త్రీ భర్తలతోపాటు

రాజకీయాల్లో పెత్తనం [illegible] అనే వాళ్ళ [illegible] బలపడసాగింది.

ఈకాలంలో కుటుంబంలో తండ్రి (2) ప్రాబల్యం పెరగటం కనిపిస్తుంది. అతడు తన కొడుకును కూడా వారసుడు కాదని తిరస్కరించవచ్చు. ~~కుటుంబాలలో~~ పితృదేవతలను పూజించే ఆరాధించే సాంప్రదాయం ప్రారంభమైంది.

మలివేదకాలంలో సిద్ధాంతరీత్యానే భార్యకి ఉన్నత స్థానం మిగిలింది. స్త్రీల స్థానం నెమ్మదిగా (3) దిగజారసాగింది. కొందరు స్త్రీలు (గార్గి, మైత్రేయి మొ॥) శాస్త్రీయ చర్చలలో పాల్గొన్నా, మరికొందరు రాజుల పట్టాభిషేకాల్లో పాల్గొన్నా, సాధారణంగా స్త్రీల స్థానం పురుషుల కంటే తక్కువగా ఉండేది. వారు ఉపనయన ఉత్సవానికి అర్హులు కారు. [illegible] స్త్రీలను [illegible] వంటి రాజకీయ సమావేశాలకు అనుమతించటం మానివేశారు. [illegible] లేదు.

[illegible]

ఆ ప్రాంతాలలో, మరపరమైన కట్టుబాట్లు పాటించారు. సప్త, 5 విధాల అనే తెగల ప్రజలు సంఘాల సమావేశాలకు స్త్రీలు [illegible] హాజరయ్యేవారు. చర్చల సందర్భాలలో గానీ, ఉన్నత పదవులలో కానీ ఆనాటి స్త్రీలు లేకపోలేదు. ఉత్సవాలు, పండుగల సమయంలో బయటకు వచ్చి, తమ శక్తి సామర్థ్యాలను చూపిన స్త్రీలు ఎందరో ఉన్నారు. నగరాలలో సమానంగా అన్ని రంగాల్లోను, తమను తాము సాటి అని ఆధిక్యతను నిరూపించుకొన్న స్త్రీలున్నారు. విశ్వవార 'అపాల' వంటి బ్రహ్మవాదినులు స్వతంత్రంగా తామే యాగాలు చేయడమూ గమనించవచ్చు. ఋగ్వేదంలో కొన్ని సూక్తాలను రచించిన స్త్రీలలో పైన పేర్కొన్నవారితో పాటు ఘోష అనే స్త్రీ కూడ ఉంది. అన్న చూపోతో, వదినను కూతురు [struck] పరవశ్యలోకి మాలపాని నమ్ముకుంటే కూతురు ప్రత్యేకంగా పట్టించుకోవాలి కాదు. [struck] ఉన్నత వర్గాల్లో బహుభార్యత్వం బాగా ప్రబలింది. మైత్రాయణి సంహితలో మనువుకు పది భార్యలు చెప్పబడ్డారు. సాధారణంగా వరకట్నాలు ఇచ్చేవారు. అధర్వణవేదం ప్రాచీన సతి ఆచారాన్ని గురించి ప్రస్తావించింది. ఇది ప్రాచీనకాలానికి చెందిన ఆచారం. అంటే భర్తను బతికి ఒక బాధ్యతను చెల్లిస్తూ తగుల బెట్టటం. అయితే సతికి తర్వాతి కాలంలో ఏర్పడిన ఆచారాలను మలివేద కాలంలో 'సతి' ఆచారం లేదని చెప్పవచ్చు. విధవల పునర్వివాహాన్ని అంగీకరించేవారు.

వివాహం చేసుకోవటం, విధవా పునర్వివాహం
సుస్పష్టంగా కనిపిస్తాయి.

(4) కొంతవరకు అనాగరికత

సంప్రదాయాలు కొనసాగినా వివాహ వ్యవస్థ
అప్పటికే స్థిరపడిపోయింది. పాణిగ్రహణ,
సప్తపది వంటి సాంప్రదాయాలు వివాహంలో
ముఖ్యమైన ఘట్టాలు. 'స్వయంవరం' అనే
పద్ధతి ద్వారా వరున్ని ఎంచుకునే స్వేచ్ఛ
స్త్రీకి ఉండి కానీ, ఈ అవకాశం రాజకుటుంబాల్లో
ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా
స్త్రీ వివాహం ఆమె తల్లిదండ్రులు, బంధువుల
ఆమోదంతో జరుగుతుంది. కాని ఏది
తప్పనిసరి అని నియమం లేదు. కాని
తండ్రికి ఇష్టం లేకపోయినా, కుమార్తె నచ్చిన వరుడు
వెళ్ళిపోయి, గాంధర్వ వివాహం చేసుకున్న

మలివేదయుగంలోని 'గోత్ర సాంప్రదాయం' కూడా
ప్రారంభమైంది. 'గోత్రం' అన్న పదానికి గోవుల కోసం
ఒక తెగకు చెందిన గోవుల నన్నింటిని ఉంచే
చోటు అని అర్థం. కాలక్రమేణ వంశానికి
మూలపురుషున్ని సూచించే పదంగా ఇది
పరిణామం చెందింది. తరువాత కాలంలో
ఒకే గోత్రానికి చెందిన కుటుంబాల మధ్య
వివాహాలను (సగోత్ర వివాహాలు) నిషేధించటం
ప్రారంభించారు.

అలవాట్లు (5) పద్ధతులు:: మలివేదకాలపు ఆహార.

[illegible] ప్రసక్తి కూడా కనిపిస్తుంది.

ఋగ్వేదంలో సతీసహగమన ప్రసక్తి చాల తక్కువ. అగ్ని దగ్ధ భర్త శవంతో బాటు, చితిమీద పడుకొని ఉన్న స్త్రీని బయటకు వచ్చేయమన్న సంఘటనలు, ఈ ఆచారాన్ని సూచిస్తున్నా, బాగా ప్రాబల్యంలో లేదని తెలుస్తోంది. అధికతూడ స్త్రీలు వరంలోని [illegible] కనిపిస్తుంది. ఋగ్వేద కాలంనాటి సంఘంలో ఏక పత్నీ వ్రతమే ఉన్నా, బహు భార్యాత్వం కూడ కనిపిస్తుంది. ~~[illegible]~~ బహుభార్యాత్వం చాల వరకు రాజవర్గానికే పరిమితమై ఉండేది. ఋగ్వేదంలో బహు భర్తృత్వం ప్రసక్తి లేదు.

అలవాట్లు ⑤ [illegible]: వైదిక కాలపు ఆచార, అలవాట్లు నుంచి 'గృహ సూత్రాలు' బాగా తెలియజేస్తాయి. అతిథిని సర్వకాల సర్వావస్థలలో ఆహ్వానించేవారు. గురువు, రాజువంటి ప్రత్యేక అతిథుల్ని ప్రత్యేకించి గౌరవించేవారు. పెద్దల్ని గౌరవించడం, ఆత్మనిగ్రహం, నైతిక ప్రవర్తన, విశ్వసనీయత మొదలైన గుణాలు ప్రోత్సహించారు. 'ధర్మం' కేవలం ఒక అలవాటుగానే కాక వ్యామోహం లాగా తనకు ఉండేది. జీవితం [illegible] బాధ్యతగా చేయబడేది

గడుసు ప్రశ్నలను ప్రత్యేకంగా ఎంచుకొని, శ్లోకాలు కల్పిస్తాయి గాని, మిగిలిన ప్రశ్నలకి శ్లోకాలు కల్పించలేవు. పైగా ఆ వేదకాలంలో చాల వరకు ప్రముఖ దైవాలన్నీ మగ దేవతలే.

అలనాటి కంటే ఆ వేద కాలంలో భేదాలు లేనట్టే ఉన్నా అటువంటి ప్రాకారం, పాడగల, పురుషుల, స్త్రీల పద్ధతులు స్త్రీలు చేపట్టవచ్చు ననడానికి ఎట్టి ఆధారాలూ లేవు. అందువలన లింగ (7) ఆధారంగా కొంతమేర సాంఘిక విభజన స్పష్టంగా గమనించవచ్చు.

(8) పండుగ శ్లోకాలు ఋగ్వేదకాలంనాటి విద్యావిధానాన్ని గురించి తెలుపుతున్నాయి. ఋగ్వేదంలో బ్రహ్మచర్యాన్ని గురించి ఋగ్వేదంలో చెప్పబడింది. గురుకులంలో విద్యాభ్యాస

గురుశుశ్రూష: జరిగేది. విద్యాభ్యాసం చేయడం

వేదకాలంలో మానవ జీవితాన్ని (6) 'ఆశ్రమాలు' అన్న నాలుగు దశలుగా విభజించడానికి గొప్ప ప్రాముఖ్యం లేదు. వేదయుగం చివరలో వచ్చిన గ్రంథాలలోనే ఆశ్రమాల ప్రస్తావన ఉంది. బ్రహ్మచర్యం, గార్హస్థ్యం, వానప్రస్థం, సన్యాసం అన్నవి ఈ నాలుగు ఆశ్రమాలు. మలివేద-కాలానికి చెందిన గ్రంథాలలో మొదటి మూడు ఆశ్రమాలు మాత్రమే పేర్కొనబడ్డాయి. నాలుగవ ఆశ్రమం (సన్యాసం) ఉండేది కాని ప్రసిద్ధంగా మాత్రం ఉండేది కాదు. వేదకాలం చివరిలో అన్ని వర్ణాలకు చెందిన ప్రజలు గృహస్థ ధర్మాన్ని ఎక్కువగా పాటించారు.

నాలుగు వేద గ్రంథాలు (7) సారస్వతంగా చేసి విద్యార్థుల బోధనలు జరుగుతుండేవి. చరిత్ర సంబంధమైన [illegible] విద్యాభ్యాసంలో భాగమే. నీతి న్యాయాలను నేర్పబడటం, ఆనాటి విద్యావిధానంలో

భాగమైంది. [illegible]

చెప్పబడింది. గురుకులాలలో విద్యాభ్యాస

గురుశిష్య సంప్రదాయం జరిగేది. విద్యాభ్యాసం చేయడం వల్లె వేసే మాధ్యమం ద్వారా జరిగేది. ఋగ్వేద కాలం నుండే గురుకులాలు … కణ్వాశ్రమము వంటివి ఉదాహరణలు.

సంగీతం (గాత్రం, వాయిద్యం), రథ పోటీలు, గుర్రపు పోటీలు, జూదం మొదలైనవి ఆ కాలంలో ముఖ్యమైన వినోదాలు (9)

(10) ఆర్యులందరూ బహుళ మాంసాహారులే. ఆనాటి వ్యక్తి కూడా శాకాహార - మాంసాహార విభక్తము లేదు. పురోడాశము (పాయసము) అన్నాల దేవతలకు ప్రీతికరమైన భోజనం. విప్రులు (ఋషులు, భరద్వాజుడు మొదలైన) ప్రాచీన రుషులు ధాన (వేయించిన ధాన్యం), కరంభ (పిండి), అపూపములు (రొట్టెలు) అను అనేక వంటలు పేర్కొన్నారు. ఋగ్వేదంలో … (…) గురించి చెప్పబడింది.

నిర్వహించబడటం, ఆనాటి విద్యావ్యవస్థలో ముఖ్యమైంది. "మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ" అన్న ఉపనిషత్ వాక్యాలు నేటికీ మన చెవుల్లో మారుమ్రోగుతూనే ఉన్నాయి. …, గార్గి, మైత్రేయి, అరుంధతి లాంటి వారి వల్ల, గురుకులాలలో విద్యాభ్యాసం 'ఉపనిషత్' అనే చివరి పాఠం వల్ల, ఆ కాలపు విద్య ఎంత ఉన్నత స్థాయిలో ఉండేదో తెలుస్తుంది.

జూదం (8) విశేష ప్రచారంగా ఆడబడినా, క్రమేపి దానికి దాసులై నశనమైన సంఘటనలు మనకు కనిపిస్తాయి.

ఋగ్వేద కాలంలో వరి పంట ఎలా ఉండేదో … ఆ తరువాత … ఉంది. (9) పంటపండించే కళ బాగా వృద్ధి చెందింది. మలి వేదకాలంలో మాత్రం వ్రీహి (వరి), యవ, తిల, శ్యామాక, ముద్గ, సర్షప వంటి అనేక పంటలు ఆహారంగా ఉన్నాయి. అభూర ధాన్య (పగిలిన ధాన్యం), లాజ (వేయించిన ధాన్యం), ఓదన (ఉడకబెట్టిన బియ్యం), దధిమంథ (పెరుగు, పేలాలు కలిసిన అన్నం) మొ॥ కొన్ని ఆహార రకాలు …

పాలు పెరుగు, వెన్న, నెయ్యి ఆహారంలో
ప్రధానంగా వుండేవి. వారికి తేనె తెలుసు.
చేపలు, పక్షులు, అడవి జంతువుల్లో కొన్ని పంది,
జింకలు, గౌరు (gaur) మొ॥ వాటి మాంసం
తినేవారు. అంతేకాక [illegible] బయల్పడే
[illegible] గొర్రె, మేకల మాంసం కూడా తినేవారు.
[illegible] సుర అనే మద్యపానీయాలను
సేవించేవారు. వారి భోజనంలో పళ్ళు కూడా
ఒక భాగం (అరటి పండ్లు, [illegible], సీతాఫలం, మామిడి మొ॥)

ఋగ్వేదకాలంనాటి దుస్తులు (11) రెండు
భాగాలుగా ఉండేవి. 'వాస' అంటే (క్రింది భాగపు)
వస్త్రం. 'అధివాస' పై భాగపు వస్త్రం. వీరు [illegible]
రంగు రంగుల [illegible] ధరించే [illegible]
తెలుస్తుంది. ఆ కాలంలో ఆభరణాలు [illegible]
ఎక్కువగా ధరించేవారు. [illegible]

[illegible] గానాలు చెప్పబడ్డాయి [illegible].
మంత్రాలు, [illegible] ఆశ్రయించేవారు.
(10) [illegible] నిర్వహించే [illegible]
చెప్పబడేవి. [illegible] ప్రాధాన్యత ఇచ్చారు.

(11) ఆర్యుల వేదకాలంలో 'నివి' అనబడే [illegible]
వస్త్రం కూడా ఉపయోగించబడింది. ప్రముఖ
[illegible], అంచుల [illegible] ముఖ్యమైనవి.
[illegible] వర్ణాలు [illegible]
ధరించేవారు. [illegible] వాడకం
[illegible] ఉంది. [illegible]
[illegible] ధరించడం [illegible]

[illegible] బంగారు [illegible] గాజులు [illegible] ఉంది.

సామాజిక విభజన — Evolution of Varna system

కేవలం వర్ణం (రంగు) మాత్రమే కారణం కాదు. వీరి ప్రధాన కారణం ఆర్యులు స్థానిక ప్రజలను జయించటం ద్వారా దాసులు, దస్యులను జయించటం. వీరిని ఆర్యులు బానిసలుగా, శూద్రులుగా చూశారు.

తెగనాయకులు, పురోహితులు, యుద్ధ లోపిడీ ధనం సింహభాగం తామే పంచుకోవడం ద్వారా వారు సామాన్య తెగప్రజలని పూర్తిగా పెత్తనం చేసి అధికారాన్ని పెంపొందించుకున్నారు. ఇది సామాజిక అసమానతలకి దారితీసింది. క్రమక్రమంగా తెగలలో మూడు సంఘాలు ఏర్పడ్డాయి. వారు యోధులు, పురోహితులు, సామాన్య ప్రజలు. నాల్గవ వర్గమైన శూద్రులు ఋగ్వేదకాలం చివరలో మొదటిసారిగా కనిపిస్తారు. వారిని గురించిన ప్రస్తావన మొదటిసారిగా ఋగ్వేదం యొక్క పదవ మండలంలో

Varna system

సామాజిక వర్ణవ్యవస్థ — ఋగ్వేదకాలంలో సమాజం బ్రాహ్మణులు, రాజన్యులు (క్షత్రియులు), వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణాలుగా విభజింపబడింది. వేదాల్లోని ఉత్పత్తి నిత్యమైన విక్రయాల అవసరాలను తగ్గించింది. ఫలితంగా బ్రాహ్మణులు ప్రత్యేక వర్గంగా ఎదిగారు. మొట్టమొదట బ్రాహ్మణులు 16 పురోహిత వర్గాలలో ఒకరుగా మాత్రమే ఉండేవారు. కాలక్రమేణ వీరు ఇతర పురోహిత వర్గాలను తోసివేసి ప్రధానమైన వర్గంగా తయారయ్యారు. వీరు యజ్ఞయాగాదులను యజమానుల కోసం చేసేవారు. ప్రజలకోసం చేయించేవారు. వ్యవసాయానికి సంబంధించిన పండుగలను నిర్వహించేవారు. ఆర్యులు వ్యాపించడంతో క్షత్రియ వర్గం ప్రాధాన్యత పెరిగింది. దాంతో క్షత్రియులు

(13) ప్రాచీన కాలంలో బానిసలుగా ఉపయోగించిన
బానిసత్వం గురించి కూడా మనకు తెలుసు. వీరు
ప్రధానంగా స్త్రీ బానిసలు. వీరిని ఇంటి పనులు
చేయడానికి వినియోగించేవారు. ఋగ్వేద కాలంలో
బానిసత్వ వ్యవహారం లాంటి కొన్ని రంగాలలో
ఉపయోగించేవారన్నది మాత్రం స్పష్టం.
ఋగ్వేద కాలంలోనే వృత్తిపరమైన ఆధారపడ్డ
సామాజిక విభజన ప్రారంభమైంది. కానీ ఆ విభజన
(14) మరీ తీవ్రంగా ఉండేది కాదు. "నేను కవిని. నాన్న
వైద్యుడు. మా అమ్మ ధాన్యం పిండి రుబ్బుతుంది. ఇలా వివిధ
వృత్తులు అనుసరిస్తూ, అవసరమైనంత సంపాదిస్తూ
మేము కలిసి జీవిస్తున్నాము" అని ఒక కుటుంబాన్ని
గురించి ఒక శ్లోకం చెబుతోంది. అయితే ఋగ్వేద
కాలంలో వృత్తుల తేడా (15) సాంఘిక తేడాలలో
ప్రతిబింబించాలని చెప్పలేము. వివిధ వృత్తి సమూహాలు,
నేతపనివారు, లోహకారులు, వడ్రంగి [illegible],
రథకారులు, [illegible] [illegible]
రకాలు [illegible] ప్రత్యేక [illegible]

ప్రత్యేక వర్గంగా ఆవిర్భవించారు. సాధారణ ప్రజలు
పవిత్ర సాహిత్య జ్ఞానం కలవారిని, యజ్ఞయాగాదులను
చేయగలిగే పురోహితులను భయభక్తులతో,
గౌరవంతో చూడటం సహజమే. అందువల్ల
బ్రాహ్మణులు క్షత్రియులు రెండు అధికారగల
వర్గంగా ఎదిగారు. బ్రాహ్మణులు తమ పోషకులైన
రాజుల విజయం కోసం ప్రార్థనలు చేసేవారు.
దానికి ప్రతిగా రాజులు వారికి విలువైన వాటిని
దానం చేస్తామని ప్రతిజ్ఞ చేసేవారు. అప్పుడప్పుడు
బ్రాహ్మణులు [illegible], రాజబంధువులు
ఆధిపత్యం కోసం ఘర్షణ పడేవారు. కాని
కింది వర్గాలతో సంఘర్షణ వచ్చినప్పుడు
మాత్రం ఐక్యంగా కలిసిపోయేవారు. వేదకాల-
యుగం చివరి దశలో సమాజాన్ని
పరిపాలించటం కోసం వివిధ రకాల
పన్నులు సహకరించాలన్న ఆలోచన [illegible]

అనుభవించేవారు). బట్ట నేతగాళ్లు, లోహపనివారు,
[illegible]

చెప్పుకోతగినవి వచ్చాయి.

రథకులు, బ్రాహ్మణులు మొదలైన వృత్తిదారులుండేవారు.
[illegible]
తీరు మారి వారిలో ఏవీ ఋగ్వేదంలో
ప్రస్తావించబడలేదు. ఏదైనప్పటికీ సమాజం
ఆర్థిక పరంగా (16) విభజింపబడి వుండేది. ధనికులు
దరిద్రులు, పాలు సంపదని కలిగి వ్యక్తులుగా దానాలు
చేసినట్లు కొన్ని శ్లోకాలు చెబితే, ఆకలికి బాధలు
[illegible] ఉన్నారని మరో శ్లోకంలో ఒకరు వ్యథ
చెందటం కన్పిస్తుంది. కానీ ఆర్థిక వ్యవస్థ
ప్రధానంగా ఆహార ఉత్పత్తి మీద కాక, పశుపాలన మీద
ఆధారపడి వుంది (X) సమాజం ఆనాటికింకా తెగ
పొరనే ఆధారపడి వుండేది. (సాంఘిక పరంగా
చూసినట్లయితే ప్రధానంగా అది చాలా వరకు సమానసమాజం (17)
(egalitarian society) కూడా)

180 పశువులు (X) పశుగణాలతో సంచార తెగలుగానే ఈ కాలంలో
ఆర్యుల జీవనం కొనసాగింది.

[illegible]
ఒకరు సహకరించుకోవాలన్న విషయం నొక్కి
[illegible]
కానీ ప్రజలు వివిధ వృత్తులుగా పిలువబడ్డారు
వీరు వ్యవసాయం, పశుపోషణ వంటి ఉత్పత్తి
కార్యక్రమాలను నిర్వహించారు. వీరిలో కొందరు
చేతి వృత్తులను కూడా ఆచరించేవారు.
వీరు చిన్న చిన్న సమూహాలుగా - రథకులు/
రథకారులు, లోహకారులు, వడ్రంగం వారు,
లోహపని వారు మొదలుగా ఉండి పనిచేసేవారు,
వీరిలో రథకారులు ఉన్నత సాంఘిక
హోదాను అనుభవించేవారు. వేదకాలం
చివరి దశలో వీరు వ్యాపారంలోకి కూడా
దిగారు. మలి వేదకాలంలో పన్నులు చెల్లించే
జనం వైశ్యులు మాత్రమే. శూద్రులు వైశ్యులు
చెల్లించిన పన్నుల మీద ఆధారపడే వారుగా ఆనాటి
సాహిత్యంలో చిత్రించబడ్డారు. ఆర్థిక సంస్థలు
ఈ ఇతర ప్రజల సేవలు పనులు

యుద్ధాలలో నాయకత్వం వహించడం వల్ల సమాజం
లోని ఇతర సమూహాలతో పోల్చినప్పుడు రాజు స్థితి 'బలి'
ని మరింత స్థిర ప్రాతిపదికలపై కోరడానికి ప్రోత్సహించి
ఉంటుంది. అందువల్ల తులనాత్మకంగా సమాంతర సమాజ
నిర్మాణం ఏర్పాటుకి తొలివేద కాలం లో ఉన్న
యుద్ధ పిపాస సంపద పంపకాల విధానం లో
అంతర్గతంగా సాంఘిక - ఆర్థిక విభేదాలకి
అవకాశాన్ని కలిగి ఉందని చెప్పవచ్చు. ఈ
ప్రవాహం మలివేదకాలం లో చెప్పదగినంత
గా వృద్ధి చెందింది.

చెప్పిందేలా ఆంగ్లేయ కార్యక్రమం చాలాకాలం
కొనసాగింది. రాజులకు, వారి సమీప బంధువులైన
రాజన్యులకు, అరగబడే స్వభావం కలిగిన
(పశువుల (వస్తువు పేద వైశ్యులు) లాంటిలా
చేయడానికి ప్రత్యేక యాగ కర్మలు ఏర్పడ్డాయి.
క్రతు ప్రక్రియలో వర్ణ సమాజంలో జరిగింది.
సాధారణ ప్రజల బిల్వ క్షత్రియ వర్ణం కా
బలపడింది. పై మూడు వర్ణాల వారికి
వేదోక్తంగా 'ఉపనయనం' (యజ్ఞోపవీతాన్ని
ధరించటం) ప్రత్యేక కల్పించబడింది.

[illegible] జయించబడిన దాస, దస్యులను
అడవుల బానిస, శూద్రుల పాదాను ఉన్నారు.
శూద్ర వర్ణం. ఋగ్వేద కాలం చివర్లో మాత్రమే
కనిపిస్తుంది. ఈ పదాన్ని ఒకానొక లాంగ్ తెగ
[illegible] పేరు నుండి
గ్రహించారు.

రాజన్య సంప్రదాయానికి ప్రతినిధి అయిన రాజు

[illegible] సర్వాధికారానికి ప్రతినిధి అయిన రాజు
మిగిలిన మూడు వర్ణాల మీదా తన అధికారాన్ని
ప్రయోగించడానికి ప్రయత్నించాడు.
మలివేదయుగానికి చెందిన "శతపథ బ్రాహ్మణం"
ప్రకారం బ్రాహ్మణుడు తన జీవన భృతిని
రాజునుంచే పొందేవాడు. రాజు బ్రాహ్మణునికిచ్చే
బహుమతులని తనకు ఇష్టం లేకపోతే
ఆపివేయవచ్చు. పన్నులు చెల్లించే వైశ్యులను
రాజు కొట్టవచ్చు. అణగదొక్కవచ్చు.
అందరికంటే హీనమైన స్థానం శూద్రులది. ప్రభువు
భృత్యుడు. [illegible] అయిన వీరిని
పనిచేయించుకొనే ప్రకారం, [illegible] ప్రకారం
[illegible].

సాధారణంగా మలివేదయుగానికి చెందిన
గ్రంథాలు పై మూడు వర్ణాలకు, శూద్రులకు మధ్య
ఒక సరిహద్దు రేఖను గీస్తాయి. కాని రాజు

పద్యాభిషేకానికి చెందిన సామాజిక కార్యకలాప
ఖాతాలు పాల్గొన్నట్లు ఆధారాలున్నాయి. ఋగ్వేద
వీరు ఎలా అర్హత పొందు చెందిన [illegible] -
వంటివారు గ్రామస్థులు. (రథకారుడు వంటి [illegible]
కొందరు వృత్తుల వారికి సమాజంలో
ఉన్నత స్థానం ఉండేది. దీనిబట్టి
ఋగ్వేదకాలానికి కూడా వర్ణ వ్యవస్థలు
వంశపారంపర్యంగా ఉండేవి కావని తెలుస్తోంది.)
మలివేదకాలంలో సమాజం 4
వర్గాలుగా విభజింపబడినా కులవ్యవస్థ
దాని కఠినరూపంలో అంత స్థిరపడలేదు.
బ్రాహ్మణుని కాకుండా బ్రాహ్మణ వర్ణానికి చెందాలని
సూచించే ఆధారాలు. వశిష్ఠ, విశ్వామిత్ర
వేదాలు, వేదికల పరిజ్ఞానవేత్తగాని, వారసత్వం
ఒక వ్యక్తిని బ్రాహ్మణునిగా గుర్తింపబడటానికి
అర్హత కాదనేందుకు ఆధారాలున్నాయి. అంటే

ఒక వ్యక్తి బ్రాహ్మణుడిగా నిర్ణయింపబడటానికి
అర్హత కాదగినందుకు ఆధారాలున్నాయి. అంతే
కాని ప్రస్తుత కేవలం పుట్టుక ఆధారంగా మాత్రమే
నిర్ణయింపబడతాడు. పైగా వివిధ కులాలను
కలుపుకోబడిన వృత్తి ఆచరణలో అంటే
ఉ.దా. (2) అప్పటిదాకా ఏమీ పాటించలేదు. వివిధ
వర్ణాల మధ్య కలిసి భోజనం చేయడాన్ని
(పంచదార (3) పానీయాలు) నిషేధించాలని కూడా
కూడా కనీసం నడుస్తాడు. వివిధ వర్ణాల
మధ్య (4) వివాహాలు జరగడం కూడా తప్పిస్తుంది.
మొత్తంమీద ఈ యుగం చివరికల్లా
అస్పృశ్యుల, శూద్రులకి మధ్య వైరుధ్యం కూడా
పెరిగింది. బ్రాహ్మణేతర గ్రంథాలు కులాలను
అనుష్ఠించు చేయడానికి (1) పవిత్ర (2) గ్రంథాలు
చదవడానికి అభ్యంతరం చెప్పుతాయి కాని వేద
చివర ఈ కాలంలో వారికి హక్కులు లేవని
వాదించారు. శూద్రులను రక్షించే (3) ఆచారం

లేక సతమతమవుతుంది. కూలీలలో చాలామంది అప్పులపాలై-
-వారు (4) కూడా. కూలీల ప్రమాదాలు ఎన్నో ఉంటాయి,
వారి ఆరోగ్యం కోసం వారికి (5) పాలకులు ఏర్పాటు చేయాలని చెప్పారు.
ఇవన్నీ కూడా కూలీల తీవ్ర అవమానకర-
స్థితికి అద్దంపడుతున్నాయి. ప్రభుత్వాలు
ప్రజలు సమాజంలో తీరు. జీవించడానికి,
ఆత్మస్థైర్యంగా గడపడానికి కూలీలకు గల
హక్కులను గుర్తించాలి. వారి క్షేమం కోసం
కూడా చర్యలు తీసుకోవాలి. [460 words]

ఋగ్వేద, మలివేద కాలాల సామాజిక - సాంస్కృతిక పరిస్థితుల తులనాత్మక పరిశీలన

క్రీ.పూ. 1500 - 1000 కాలానికి చెందిన ఋగ్వేద యుగానికి, క్రీ.పూ. 1000 - 600 కాలానికి చెందిన మలివేద యుగానికి సామాజిక - సాంస్కృతిక పరిస్థితుల్లో ఎన్నో మార్పులు జరిగాయి.

ఋగ్వేద కాల సమాజం వ్యవసాయం కన్నా పశుపోషణ ప్రధానంగా గల తెగ స్వభావం గలది. అందువల్లనే, వీరిది పాక్షిక సంచార జీవనం అయ్యింది. మలివేద కాలంలో వ్యవసాయం ప్రధానంగా ఎదిగింది. దాంతో వీరు స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఫలితంగా వ్యక్తి గుర్తింపు ఒక తెగ నుండి ప్రాంతానికి మారింది.

ఋగ్వేద కాల తెగ నాయకుడు రాజన్. ఈ నాయకత్వం వారసత్వంగా అనిపించినా రాజును ఎన్నుకున్న సందర్భాలూ కన్పిస్తాయి. రాజు ప్రజలు ఇచ్ఛికంగా ఇచ్చే కానుకలు 'బలి' స్వీకరించేవాడు. అయితే మలివేద కాలంలో రాచరికంలో వారసత్వం బాగా స్థిరపడిందని ఐతరేయ బ్రాహ్మణంలోని 'రాజానాం రాజపిత' ప్రయోగం తెల్పుతుంది. అదేగాక దీనిమీదట 'బలి' నిర్బంధంగా వసూలు చేయబడేది. ఋగ్వేద కాలంలో ప్రజాసంఘాలైన 'సభ' 'సమితి' మొదలైనవి రాజు మీద మంచి అదుపు కలిగి ఉండేవి. కాని మలివేద కాలంలో రాజాధికారం పుంజుకొని ప్రజాసంఘాల ప్రాబల్యం తగ్గింది. "విధాత"

'గణం' ప్రాంతీ గా అభివృద్ధమయ్యాయి. 'సభ'
'సమితి' కొనసాగుతూ వాటి స్వభావం ప్రాంతీ గా
మారిపోయింది. ధనిక రాజ బంధువులు, బ్రాహ్మణులు
వాటి మీద పెత్తనం చెలాయించటం మొదలైంది.
స్త్రీలు వీటిలో పాల్గొనడాన్ని నిషేధించారు. ఋగ్వేద
కాలం లో చాలా పరిమితం గా ప్రభుత్వోద్యోగులుండేవారు.
కాగా మలివేదయుగం లో 'ద్వాదశ రత్నిన్' వంటి పదాల
ద్వారా వారి సంఖ్య విస్తృతమైందని తెలుస్తుంది.

ఋగ్వేద కాలం లోనే తండ్రి కుటుంబ
పెద్ద గా గౌరవం పొందాడు. అయితే మలివేద కాలం లో
తండ్రి ప్రాబల్యం ఉధృతమైంది. అతడు తన కొడుకుని
వారసత్వాన్ని కూడా తిరస్కరించవచ్చు. పితృదేవతారాధన
కూడా మలివేదకాలం లోనే మొదలయ్యింది.

తొలివేదయుగం లో పితృస్వామ్య సమాజం
స్త్రీ కి ఎలాంటి అధికారాన్ని ఇవ్వలేదు. ~~అయితే~~ స్త్రీ కి
గౌరవప్రద స్థానముండేదని చెప్పవచ్చు. ఋగ్వేదం లో
ఎక్కడా బాల్యవివాహాలు కన్పించవు. వధువు ఎంపిక లో
కన్య కి స్వేచ్ఛ ఉండేది. ఆమె భర్త తో పాటు మతపర
కార్యక్రమాల్లో క్రతువుల్లో పాల్గొనేది. సభ, సమితుల కు
హాజరయ్యేది. వితంతు వివాహాలు కనిపిస్తాయి. తొలివేద
కాలం లో ఏకపత్నీత్వం సామాన్య నియమం గా
కన్పిస్తుంది. బహుభార్యాత్వం ఉన్నా అరుదు గా అది
క్షత్రియుల కే పరిమితమై కన్పిస్తుంది.

కాని మలివేదకాలం లో స్త్రీల స్థానం దిగజారసాగింది. గార్గి, మైత్రేయి వంటి వారు తాత్విక చర్చల్లో పాల్గొన్నా లింగ ఆధారంగా ఋగ్వేదకాలం లోని కొంతమేర ఏర్పడ్డ సాంఘిక విభజన ఈ కాలం లో మరింత స్పష్టంగా తీవ్ర రూపం లో కన్పిస్తుంది. బాలికలు ఇకపై ఉపనయనానికి అర్హత కోల్పోయారు. సభ, సమితి లలో అర్హత కోల్పోయారు. వారసత్వ హక్కు కోల్పోయారు. ఋగ్వేద యుగం లో సోదరులు కూతుళ్లకి ప్రత్యేక స్థానాలు లేవు. ఈ కాలం లో ఆమె పుట్టుక ని దురదృష్టాల కి మూలమని భావించబడటం మొదలైంది. ఉన్నత వర్ణాల్లో బహు భార్యాత్వం బాగా ప్రబలింది. మైత్రాయణి సంహిత లో మనువు కు పది మంది భార్యలు చెప్పబడ్డారు. విధవల వివాహాన్ని అంగీకరించడం కొనసాగింది. మలివేద కాలం లో 'సతి' ఆచారం కేవలం ప్రతీకాత్మకం గా బొమ్మను దహనం చేయడానికి పరిమితమైంది,

ఋగ్వేద కాలం లో లేని రీతి గా మలివేద కాలం లో 'సగోత్ర వివాహాలు' నిషేధించబడ్డాయి.

వేదకాలం లో జీవితాన్ని 'ఆశ్రమాలు' గా విభజించడాని కి అంత ప్రాముఖ్యం లేదు. మలివేద కాలం లో బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ అనే మూడు ఆశ్రమాలే చెప్పబడ్డాయి.

ఋగ్వేద కాలం లో సంగీతం, గుర్రపు పందాలు, రథాల పందాలు, జూదం వంటివి వినోదాలు గా ఉండేవి. మలివేద కాలం లో జూదం వ్యసనమై పలువురు అవస్థలు

పడినట్లు నాటి వాఙ్మయం చెబుతుంది.

తొలివేద కాల ఆర్యులందరూ మాంసాహారులే. శాకాహార - మాంసాహార విభజనగా ఏమీ లేదని వస్తుంది. ఋగ్వేదం లో ఎద్దులను (బుల్స్) తరచూ వేల్చేవారు. గోధుమలూ వాడేవారు. సోమ, సుర మద్యపానీయాలు తాగేవారు. అశ్వ మాంసం మాత్రం ప్రత్యేక సందర్భాలలో పరిమితమయ్యింది. మలివేద కాలం లో తొలివేద యుగం లో వలె పాలు, పాల ఉత్పత్తులకు ఆదరణ కొనసాగుతూనే ఉంది. వంట చేసే కళ వృద్ధి చెందింది. ఘృతం (వరి), మధు, తిల, శ్యామక, ముద్గ, సర్షప వంటి అనేక రకాల వంటలు ఈ కాలం లో కన్పిస్తున్నాయి. మలివేద కాలం లో మాంసం తినడాన్ని మాత్రం అయిష్టం గా చూసేవారు.

ఋగ్వేదకాలం లో 'వాస' అనే క్రింది వస్త్రం 'అధివాస' అనే పై భాగపు వస్త్రం ధరించేవారు. రంగురంగుల తలపాగాలు వివిధ ఆభరణాలు స్త్రీ, పురుషులిద్దరూ ధరించేవారు. మలివేద కాలం లో 'నివి' అనే లోపలి వస్త్రం కూడా ధరించేవారు. 'ఉత్తరీయం', 'అంతరీయం' ఈ కాలం లో ప్రాచుర్యం పొందాయి.

తొలివేద యుగం లో తులనాత్మకం గా సమానత్వ సమాజం ఉన్నప్పటికీ యుద్ధదోపిడీ సంపద పంపకాల విధానం అంతర్గతం గా నిరంకుశ - ఆర్థిక విభేదాల కు అవకాశాన్ని కల్పిస్తుంది అని చెప్పవచ్చు. యుద్ధ దోపిడీ లో అగ్రభాగ 'విశ' కంటే రాజు, పురోహితులు ఎక్కువ వాటా తీసుకోవడం మలి యుగం లో రాజవర్గం, పురోహితులు, సామాన్య

ప్రజలు ఈ మూడు వర్ణాల సామాజిక విభజన కు దారితీసింది.
శూద్రులు ఋగ్వేదయుగం చివర్లో మాత్రమే ఏర్పడి ఉంటారు.
ఋగ్వేద పదవ మండలం లో ఆలస్యంగా వారి ప్రస్తావన
ఉంది.

మలివేద కాలం లో యుద్ధదోపిడి లో 'భాగ' ను విస్ ను పంచినట్లు లేదు గా మాత్రమే ప్రస్తావనలున్నాయి. పంపకం బహుశా రాజన్య, పురోహితులకే పరిమితమై ఉండొచ్చు. ఈ కాలం లో వేదాల్లోని అస్పష్టత, క్లిష్టత బ్రాహ్మణుల ప్రాబల్యం పెరిగేలా చేసింది. రాజ్యం పెద్దదవడం వల్ల రక్షణ కర్త (క్షత్రియులు) ప్రాబల్యం పొందారు. ఈ రెండు వర్ణాల మధ్య అధికారం కై ఘర్షణలు జరిగినా కిందివర్గం వారితో ఘర్షణ వస్తే ఏకమయి పోయేవారు. ఆర్యులు తాము లొంగదీసుకున్న దాస, దస్యులని శూద్రులుగా, బానిసలుగా చేశారు. 'శూద్ర' పదం బహుశా లొంగదీసుకున్న తెగ పేరు నుంచి గ్రహించారు.

ఋగ్వేద శ్లోకాల్లో సంపద కలిగి దానాలు చేసేవారూ, ఆకలితో అల్లాడే బిక్షగాళ్ళు ఉన్నారని బాధ చెందేవారూ కన్పిస్తున్నారు. అందువల్ల ఆర్థికపరంగా ఋగ్వేద సమాజం విభజింపబడిందని చెప్పవచ్చు. ఈ కాలం లోనే వృత్తి మీద ఆధారపడ్డ సామాజిక విభజన మొదలయినా ఒకే ఇంట్లో వివిధ వృత్తులు చేసేవారు కలిసి జీవించేవారు. అది అంత గాఢం గా లేదని చెప్పవచ్చు. అలాగే ఋగ్వేదకాలం లో వృత్తుల భేదం సదా సాంఘిక భేదాలుగా పరిగణించాలని నియమం లేదు. వృత్తి కారుడే అయినా రథికుడు మంచి సాంఘిక హోదా కలిగి ఉండేవాడు. ఏదేమైనా మొత్తం మీద ఇంకా పాక్షిక సంచార తెగలుగానే ఉన్న ఋగ్వేద సమాజం లో సాంఘిక పరంగా సమానత్వ సమాజం ఉండేదని చెప్పవచ్చు.

మలివేదకాలం లో మాత్రం సాంఘికంగా

సామాజిక విభజన చాలా స్పష్టం గా కన్పిస్తుంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకే 'ఉపనయనం' పరిమితం చేశారు. శూద్రులకు దీనిని సంస్కారాన్ని తిరస్కరించారు. వారిని సేవకులుగా తలచి యజ్ఞానికి వాడే పాలను తాకరాదన్నారు. అయితే [illegible] మాత్రం అంత వృద్ధి చెందలేదు. శూద్రులతో వివాహాల్ని తప్పుపట్టేవారు కారు. అయితే వివిధ వర్ణాల వారి మధ్య కలిసి భోంచేయడాన్ని గాని వర్ణాంతర వివాహాల్ని గాని నిషేధించడం జరగలేదన్నది గమనించదగింది.

ఋగ్వేదకాలం లో ప్రకృతి శక్తుల్ని దేవతలు గా ఆరాధించారు. పురందరుడైన - వానదేవుడైన 'ఇంద్రుడు', 'అగ్ని' ప్రకృతి నియమాల్ని రక్షించే 'వరుణ' వరుసలో తొలి మూడుస్థానాలు ఆక్రమించారు. స్త్రీ దేవతలకు పురుష దేవతలంతటి ప్రాధాన్యం ఉండేది కాదు. ఈ కాలం లో యజ్ఞాలు ఉన్నప్పటికీ దేవతారాధన కి సామూహికం గా మంత్రాలను, స్తుతుల్ని చదవడం ప్రధానమార్గం గా ఉండేది. యజ్ఞాల్ని కూడా సామూహికం గానే చేసేవారు. తొలివేదకాలం లో యాగ కర్మకాండ అంతగా కన్పించదు. యజ్ఞ మంత్రాల ఉచ్చారణ శబ్దానికి మంత్రశక్తి ఉందన్న అభిప్రాయం బలం గా ఉండేది కాదు.

మలివేద కాలం లో ఇంద్ర, అగ్నుల ప్రాబల్యం పోయి సృష్టికర్తయిన ప్రజాపతి కి అత్యున్నత స్థానం వచ్చింది. ఋగ్వేదయుగం లోని కొందరు అప్రధాన దేవతలు ఇప్పుడు ప్రాబల్యం పొందారు. స్థిరనివాసం వల్ల విష్ణువు వారి రక్షకుడయ్యాడు. దైవత్వానికి చిహ్నలుగా కొన్ని వస్తువుల్ని పూజించడం, విగ్రహారాధన లక్షణాలు మలివేదయుగం లోనే మొదలయ్యాయి. తొలివేదకాలం లో వలె భౌతిక లాభాల కోసమే దేవతల్ని ఆరాధించారు. అయితే ప్రార్థనల్ని గానం చేయటానికి ప్రాధాన్యత తగ్గి యజ్ఞాల ప్రాబల్యం విపరీతమయ్యింది. యజ్ఞాల కర్మకాండ సంక్లిష్టం గా మారింది. వాటికి పట్టే

సమయమూ బాగా పెరిగింది. యాగఫలం మంత్రాలు దోషంలే-
-కుండా ఉచ్ఛరించడం మీద ఆధారపడి ఉంటుందనే నమ్మకం (63)
బాగా ప్రబలింది. జంతుబలి విస్తారమయ్యింది. మలివేదయుగ
చివరి దశ లో బ్రాహ్మణుల ఆధిపత్యానికి, యజ్ఞాల కర్మకాండకి
వ్యతిరేకం గా ఆత్మజ్ఞానాన్ని ప్రవచించే ఉపనిషత్తులు
వెలిశాయి.

ఈ విధంగా ఋగ్వేద కాలం లో బీజ ప్రాయంగా ఉన్న పలు అంశాలు, విభజనరేఖలూ మలివేదకాలం లో ప్రబలమై వృద్ధి చెంది గణనీయ సామాజిక-సాంస్కృతిక మార్పులకు కారణమయ్యాయి.

— o —

Post-Mauryan period in northern and peninsular India - Society, economy culture and religion

క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 300 ల మధ్యకాలం ను మౌర్యానంతర యుగం గా పరిగణిస్తున్నారు. ప్రాచీన భారత చరిత్ర లో ఈ యుగం లో చెలరేగిన సాంఘిక, ఆర్థిక, మత, సాహిత్యాలలోని మార్పులు అనేక విధాలా ప్రాధాన్యతని సంతరించుకున్నాయి.

సాంఘికం గా ఈ యుగం లో కులవ్యవస్థ లోని రెండు ప్రధాన మార్పులు - (1) వైశ్యుని స్థాయిపరమైన హోదా ను కలం ప్రభావితం చేయడం (అంటే ఒకే నేరానికి శూద్రులకి తీవ్రమైన శిక్షలు, ఉన్నత కులాల వారికి సరళమైన శిక్షలు నిర్ణయించబడ్డాయి), అనేకమంది విదేశీయులు రావడం వల్ల (2) కులాల మిశ్రమం అధికంగా జరిగి పలు మిశ్రమ కులాలు తలెత్తడమని ఆర్.సి. మజుందారు వివరించారు.

సాంఘికం గా 'వర్ణ' గుర్తింపు కు పుట్టుక, వృత్తి లతో పాటు ఒక ప్రాంతం లో నివసించడం కూడా అవసరమయ్యేది. కాని మౌర్యానంతరకాలంలో వర్తకవాణిజ్యాల వల్ల నగరాల్లో (3) ప్రవాహాత్వం పెరిగింది. నాటి ధర్మశాస్త్రాలు అందుకే నగర జీవితాన్ని తక్కువ గా చూశాయి.

ఈ యుగం లో రాజకీయ-ఆర్థిక రంగాల్లో ప్రముఖులు గా మారిన విదేశీయుల (4) క్షత్రియ వర్ణ సిద్ధాంతాల నిర్మాణాన్ని తప్పనిసరి గా సవరణలు చేసిందని చెప్పొచ్చు). రాజకీయంగా -కారణం వల్ల వారిని కులభ్రష్టులు గా చూడలేక బ్రాహ్మణులు వారికి 'దిగజారిన క్షత్రియులు' హోదా ఇచ్చారు.

మౌర్యానంతర యుగం లో చేతివృత్తికారులు

ఎక్కువ గా మొందుతారు. ఈ కాలం లో వర్తకం పరిధి విస్తరించి వారి ఆర్థిక స్థితి మెరుగైంది. క్రమంగా వైశ్యులకు శూద్రులకు మధ్య ఆర్థిక వ్యత్యాసాలు క్రమంగా (5) తగ్గుతూ వచ్చాయి. కానీ చాలా వరకు చేతివృత్తికారులు పట్టణాల్లోనే స్థిరపడటం వల్ల ఒక వర్గం (6) గా శూద్రుల జీవిత పరిస్థితుల్లో గొప్ప మార్పు కలిగిందని చెప్పటం కష్టమైంది. సాధారణం గా వారు కూలీలు, బానిసలు గానే ఉండేవారు.

ఈ యుగం లో బౌద్ధ సమాజం లో గుర్తింపు

పని - వృత్తి
work & craft

వృత్తుల ఆధారం గా ఉండేది, వీరి సమాజం లో వర్తకులకు (7) ఉన్నతస్థానం ఉండేది.

మౌర్యానంతర కాలం లో చేతివృత్తికారుల్ని శ్రేణుల్ని సమైక్యంగా బలపడటం వల్ల, ఆటవిక తెగల్ని - విదేశీయుల్ని కలుపుకోవడం వల్ల వర్ణవ్యవస్థ లో అంతర్గత విభజనలు జరిగి జాతులు (8) పరిణామం పొందడం గుర్తించదగిన మార్పు. (a) వర్ణ దేశమంతా ఒకేలా ఉంటే జాతి స్థానికం గా ఉంటుంది. (b) వర్ణ విధుల ఆధారం గా విభజింపబడ్డాయి. జాతి ప్రమాణాలకై శ్రేణి ప్రయోజనాల సంపూర్ణ పద్ధతి లేనప్పటికీ ఇతర కులాల మూలాన్ని బట్టి ఆధారపడింది (c) వర్ణ అనేక జాతుల్ని కలుపుకొని ఉంటుంది.

ఈ యుగం లో వైశ్యవర్ణం లో నిర్దిష్ట వృత్తి, ప్రాంతాల (9) మూలానికి దారి తీసి బ్రాహ్మణుల్లో నిర్దిష్ట సంప్రదాయవిద్య లో ప్రత్యేకించి, ప్రాంతం మూలాలకు దారి తీసాయి.

ఈ కాలం లో తరచూ అసంతృప్తి లో రగిలిపోయే శూద్రులు ఉన్నతవర్ణాలకు వ్యతిరేకం గా అలజడి (10) సృష్టించడం లో తప్పు కల్పించదు. ఈ యుగ ధర్మశాస్త్రాలు బ్రాహ్మణుల వాదాన్ని ఎవరో సవాలు చేస్తే వారు స్పందించి రాసినట్లు ఉంటాయి. ఈ కాలం లో బౌద్ధం (a) రాజాదరణ లో ప్రముఖమతం కావడం,

జైనం(b) అఖిల భారత మతం అవ్వడం, విదేశీయులు(c) పెద్ద సంఖ్యలో మన దేశానికి రావడం, వర్తక(d) వృద్ధి వైశ్య-శూద్రుల సాంఘిక హోదాలో మార్పుల్ని కోరడం, (e) జైన-బౌద్ధాలు సరళంగా వ్యవహరించడం ఇదంతా 'కలియుగ'(11) ప్రభావంగా విశ్వనాశనానికి దారితీసేదిగా స్మృతులు వర్ణించాయి. ఫలితంగా "సిద్ధాంతస్థాయిలో" విభజనల్ని నియమాల్ని కఠినతరం(12) చేశాయి. అయితే "ఆచరణలో" సామాజిక జీవనంలో సౌలభ్యత పరిధి విస్తేది.

సంఘంలో స్త్రీ(13) స్థాయి సిద్ధాంతస్థాయిలో దిగజార్చబడింది. ఈ కాలంలో జైన, బౌద్ధ సంఘాల్లో ఉన్న సన్యాసినుల సంఖ్య, దానాలు చేయగలిగేంతగా వారికున్న సంపద కొంత ఆసక్తి కలిగించేవి.

తమిళకం(14) సమాజంలో భౌగోళిక ప్రాంతం, వృత్తి ఉత్పత్తి ఆధారంగా విభజన ఉండేవి. క్రమంగా ఆర్యసంస్కృతి ప్రభావంలో మిశ్రస్వభావాన్ని తమిళకం సమాజం చవిచూసినట్లు నీలకంఠశాస్త్రి వివరించింది సబబే.

ఆర్థికంగా వర్తకోన్నత యుగంలో "శ్రేణుల్ని(1)" ప్రత్యేకలక్షణంగా చెప్పాలి. శ్రేణి వృత్తిదారుల, వర్తకుల సమూహ స్వభావం కలిగినది, వీరు కలిసికట్టుగా పని చేస్తారు. వాణిజ్య ఉత్పత్తి, అమ్మకాలపై శిస్తు వసూళ్లలో సౌలభ్యం ఏర్పడుతుందని శ్రేణుల్ని ప్రభుత్వాలు ప్రోత్సహించేవి.

సాధారణంగా శ్రేణి(15) కాలం యొక్క విధుల్ని తెలుసుకోవడం కష్టమైంది, వివాదాలు శ్రేణిలోపలే చేసుకోవాలనడం అందులో ముఖ్యమైంది. శ్రేణి ప్రయోజనం 'శ్రేణిధర్మ' కాపాడేది. శ్రేణి తన సభ్యుల వ్యక్తిగత జీవితాల్లో కూడా జోక్యం చేసుకునేది. శ్రేణులు ట్రస్టులుగా(2) బ్యాంకర్లుగా వ్యవహరించేవి.

ఇవి నాణేలను[3] గాని ముద్రించినట్లు పురావస్తు ఆధారాలు తెల్పుతున్నాయి. శ్రేణి వ్యవస్థ ఉండడం వల్ల దేశ వాణిజ్యానికి జీవితం పై ప్రభుత్వ నియంత్రణ[4] వదులైంది.

ఈ యుగం లో భారత దేశం రోమన్ సామ్రాజ్యానికి[5] మధ్య వర్తకం విరివిగా సాగింది. మొదట్లో భూమార్గం ద్వారా సాగిన ఈ వర్తకం శక, పార్థియన్, కుషాణుల కదలికల వల్ల క్రీ.శ. ఒకటి శతాబ్దం నుంచి సముద్ర[6] మార్గం ద్వారా సాగింది. ఇందులో అరబ్బులు మధ్యవర్తులుగా గల తొలిదశ, రోమన్ పడవల[7] సాయం లో ప్రత్యక్ష సంబంధాలు గల మలిదశ గమనించవచ్చు. విరివిగా సాగిన ఈ వర్తకం లో నిత్యోపయోగ వస్తువులు లేకపోవడం[8] ఆసక్తిదాయకం. భారత్ నుండి మసాలాలు, జంతువులు ; వృక్ష ఉత్పత్తులు; మణులు ప్రధాన ఎగుమతులు. భారత్ కు సారాయి, మృణ్మయ పాత్రలు మొదలైనవి దిగుమతులు. రోమను సామ్రాజ్యం వారు ప్రధానంగా బంగారం ఇచ్చేవారు. రోమన్లే[9] దక్షిణ భారత దేశాలకి వారి సరుకులు తీసుకొచ్చేవారు తిరిగి వారే మనదేశం నుండి తమ దేశానికి సరుకులు తీసుకుపోయేవారు. భారత్ కు ఈ వ్యాపారం బాగా లాభించింది.

దక్షిణ భారత్ కు శ్రీలంక, ఆగ్నేయాసియాలతో[10] సుగంధద్రవ్యాలు, కర్పూరం లకి చెందిన వర్తక సంబంధాలుండేవి. ఈ వర్తకం లో తమిళ వర్తకులు చొరవ చూపేవారు.

శాతవాహనానంతర యుగం లో చైనా నుంచి స్పెయిన్ వరకూ మెడిటరేనియా లో సహా విస్తరించిన[11] ప్రపంచ వాణిజ్యానికి భారతదేశం కేంద్రం అయ్యింది.

రోమను సామ్రాజ్యం లో మనది 'డెలికల్ వర్తకం' గాను చైనాతో ఆగ్నేయాసియాలతో మనది 'ట్రాన్సిట్ ట్రేడ్' అని చెప్పవచ్చు.

శా. యుగం లో ఆర్థిక పరిస్థితి.

(12) ఉత్తర-దక్షిణ భారతాల మధ్య వర్తకం బాగా సాగేది. వర్తకం- నాణాల వాడుక వల్ల నగరీకరణ(13) వృద్ధి చెందింది. చేతివృత్తులు, పరిశ్రమల సంఖ్య పెరిగింది. ప్రాచీన భారత చరిత్ర లో మరేదశలోనూ ఈ యుగంలో ముద్రించినన్ని రకాల(14) నాణాలు ముద్రించబడలేదు.

మౌర్యానంతర కాలంలో భూమి పై(15) ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోయింది. ప్రైవేటు వ్యక్తులు భూమిని దానం గా ఇవ్వడం శాసనాల్లో కన్పించడం వల్ల భూమిపై ప్రైవేటు యాజమాన్యం వృద్ధి చెందిందని తెలుస్తుంది. సంఘ లేక దేవుడికి భూముల్ని దానంగా ఇవ్వడం కూడా కన్పిస్తుంది. దానంగా ఇచ్చిన భూముల్లో పన్నులే గాక పాలనా హక్కుల్ని రాజులు వదులుకోవడం ఈ యుగంలోనే బాగా బలపడినట్లు కన్పిస్తుంది. (గాంధార శిల్పం) శాతవాహనుల కాలంలో దక్షిణలో రెవెన్యూ విధానం(16) ఎక్కువ క్రమబద్ధమైంది. దక్షిణ భారతంలో సముద్ర వాణిజ్యానికి రాజ్య మద్దతు లభించడం వల్ల దీన్ని "పాలిత వర్తకం"(17) గా అందరు చరిత్రకారులు పిలిచారు. మొత్తం మీద ఈ కాలంలో వ్యవసాయం కూడా వృద్ధి పొందినా నాటకీయమైన(18) వృద్ధి మాత్రం వర్తక రంగంలోనే కన్పిస్తుంది.

మత పరంగా మౌర్యానంతరయుగం పెను మార్పులు చూసింది. బుద్ధుని వాస్తవ బోధనల్లో భాగం కానివి– (a) బుద్ధుణ్ని దైవంగా ఎంచి అతని విగ్రహాన్ని పూజించడం, (b) బోధిసత్వ భావన, (c) ఆధ్యాత్మిక యోగ్యతని బదిలీ చేయవచ్చు భావన వంటివి ఈ యుగంలో బౌద్ధాన్ని హీనయాన (1) మహాయానాలుగా విభజించింది. మహాయానం మీద క్రైస్తవం, జొరాస్ట్రియనిజం వంటి ఇతర (a) మతాలు ప్రభావం (2) చూపాయి. ప్రజా బాహుళ్య మత ప్రభావం చే సంకీర్ణ (b) ఆరాధనా ఆచారాల్ని కూడా మహాయానం తనలో ఇముడ్చుకుంది. బౌద్ధమతం ప్రోత్సాహం పొందడం తో పాటు అనేక శాఖలుగా (3) చీలిపోవడం కూడా ఈ యుగంలో కన్పిస్తుంది. కౌశాంబి లో థేరవాదులు; మధుర లో సర్వాస్తివాదులు; నాసిక్-కన్హేరిల్లో భద్రయానీయులు ఇందుకు ఉదాహరణలు.

మహాయానం లో బుద్ధుడు మోక్ష బోధకుడి
స్థాయి నుంచి రక్షించే దేవుడిగా ఎదిగాడు.

జైనమతం లో కూడా శ్వేతాంబర, దిగంబర
చీలిక ఆరంభించింది. ముఖ్యంగా స్త్రీలకు కైవల్యాన్ని ప్రసాదించే
"యాపనీయ" శాఖ వృద్ధి చెందింది (క్రీ.శ. ఐదో శతాబ్దం లో).
జైనం లో కూడా విగ్రహారాధన ప్రబలమయ్యింది.

మౌర్యానంతరయుగం లో వైదిక బ్రాహ్మణాలకి
భిన్నమయిన శైవ, వైష్ణవాలు తలెత్తాయి. క్రీ.శ. ఐదో
శతాబ్దం లో వెలువడ్డ పురాణాలు ఒక్కొక్క పురాణం ప్రత్యేక
దైవానికై ప్రత్యేకీకరించబడినవి. ఈ మతాల్లో ఆరాధనా
విధానం యాగాలకి భిన్నమయిన 'పూజ' గా అవతరించింది.
దైవానికి అర్పించడం లో యాగాలకి కొనసాగింపు గా
లో బాగా ఈ మతాల్లో జంతుబలి విశ్వాసం గా మారింది.
పైగా ఇకపై దైవం నివసించని రూపం లో గాక ఆలయం లో
'విగ్రహారూపం' లో ఉంటుంది - ఈ రెండూ గాఢమైన మార్పులు.
ఇతిహాసాలు ఈ కాలం లో పవిత్ర మతగ్రంథాల స్థాయిని
పొందడం లో మతసాహిత్యం గా తోడ్పడేందుకు వాటిని
పునఃస్మరణ చేశారు. శైవ, వైష్ణవాల్లో శ్రమణక మతాల్లో
వలె ఆరాధనా లక్ష్యం 'మోక్షం' గా చేయడం వీటికి
విపరీత ప్రజాదరణ కి దోహదం చేసింది.

మౌర్యానంతరయుగం లో అన్ని మతాలన్నూ
(దాదాపుగా) ఆదిమ మతాచారాల్ని, ఇతర మతాల ప్రభావాల్ని
తమ లో ఇముడ్చుకోవడం ద్వారా ప్రజాదరణ పొందాలను
కోవడం కనిపిస్తుంది.

ఈ కాలం లో దానాలు అగ్రహారాల్నివ్వడమేకాక

ని పొందడం లో మొదలుపెట్టబడ్డాయి, ఇది ఆర్థిక మూలాల్లోనూ
కనిపిస్తుంది. జైన, బౌద్ధాల్లో క్షత్రియులే గాక ఎవరైనా దానాలు
ఇవ్వవచ్చు. క్రమంగా ఈ మత సంఘాల ప్రభావం లో కొన్ని
బ్రాహ్మణ గ్రంథాలు కూడా బ్రాహ్మణులు శూద్రుల నుంచి దానాలు
స్వీకరించవచ్చని చెప్పాయి (పరిమితులకు లోబడి). దానం ఇవ్వడం
అన్నది లేదా విస్తృత కుటుంబానికో చెందిన విధి కాదు, అది
ఖ్యాతి గా వ్యక్తీకరింపబడింది.

మౌర్యానంతర యుగం లో కళలు & కళలకు రాజాదరణ
మాత్రమే గాక వివిధ సాంఘిక వర్గాల ఆదరణ కూడా లభించిందని
పురావస్తు, శాసనాధారాలు సూచిస్తున్నాయి. ఈ కాలం లో
విదేశీ కళా శైలులతో నిరంతర సంబంధాలు కన్పిస్తాయి. కళలకు
ప్రధాన స్ఫూర్తి బౌద్ధ, జైన మతాల నుంచి వచ్చిందని చెప్పవచ్చు.
లిపి లో పలు ప్రాంతీయ రీతులు జనించాయి.

శిల్పశైలుల్లో పలు ప్రాంతీయ శైలులు కన్పిస్తాయి.
గ్రీకు టెక్నిక్, భారతీయ వస్తువు-తో కలిసిన గాంధార శైలి
బుద్ధుని చిహ్నాల ద్వారా గాక విగ్రహ మానవ రూపం లో ప్రసిద్ధం
చేయడం విప్లవాత్మకమైన మార్పు. మథురశైలి లో ప్రతిమల్ని
విగ్రహకళా భావాలతో సమన్వయపరచడం ప్రాధాన్యత సంతరించుకుంది
అమరావతి శైలి చక్కగా కథ దృశ్యాల్ని మలచడం లో
అద్భుత నైపుణ్యం చూపింది.

టెర్రకోటాలు లౌకిక పనులకు గా చేయబడేవి,
తర్వాత గ్రీకు ప్రభావం లో దృఢమైన అచ్చులు కన్పిస్తాయి.

ఈ కాలపు అజంతా గుహల్లో ఉత్తమ చిత్రాలు
గూళ్ళ, ఎద్దుల సహాయంతో నాగరాజ్ని చూపే చిత్రాలున్నాయి.
ఎరుపు, పసుపు మట్టి కొద్ది రంగులనే వాడారు. తర్వాతి కాలం లో
కన్పించే వెలుగు-నీడల ప్రభావం ఇంకా చిత్రించబడలేదు.

మౌర్యానంతర కాలం లో వైద్యశాస్త్రాలు
పాశ్చాత్య ప్రపంచం లో సంబంధాల వల్ల బాగా లాభపడ్డాయి.

ఈ కాలం లో సంస్కృతం బాగా (డాంబికంగా ఆడంబరంగా) అలంకారిక శైలి ని పొందింది. 'మహావస్తు' 'లలిత విస్తార' వంటి బౌద్ధ గ్రంథాల్లో మిశ్ర సంస్కృతం వాడారు. ఈ కాలం లో బ్రాహ్మీ లిపి అక్షరాల [illegible]. వాయువ్యం లో ఖరోష్ఠి లిపి పరిఢవిల్లింది. మిగత దక్షిణం లో తమిళం స్వతంత్రంగా వృద్ధి చెందింది.

మొత్తం మీద మౌర్యానంతరయుగం ఈ విధంగా సాంఘిక, ఆర్థిక, మత, సాంస్కృతిక రంగాలన్నింటిలో గణనీయమైన మార్పుల్ని పొంది తర్వాతి భారతీయ చరిత్ర పై బలమైన ప్రభావాన్ని చూపింది.

Sources and approaches to the study of early Indian history

చరిత్ర పునర్నిర్మాణానికి తగిన ఆధారాలు అత్యావసరం. 'చరిత్ర రచన పట్ల విముఖత మన సంస్కృతిలోని లోపము' ఆర్.సి. మజుందార్ గారన్నది నిజమే, అయినా మన ప్రాచీన చరిత్ర పునర్నిర్మాణానికి మనకు ఎన్నో ఆధారాలు ఉన్నాయి.

ప్రాచీన భారత చరిత్ర ఆధారాలు

- వాఙ్మయ ఆధారాలు
  - స్వదేశీ రచనలు
    - మతగ్రంథాలు
    - మతేతర గ్రంథాలు
  - విదేశీ రచనలు
- పురావస్తు ఆధారాలు
  - శాసనాలు
  - నాణాలు
  - పురావస్తు శిథిలాలు
    - [illegible]
    - శిల్పాలు
    - చిత్రకళ
    - దేవాలయాలు

లిఖిత ఆధారాల్లో స్వదేశీ రచనల్లోని మతగ్రంథాల్లో ఋగ్వేదం అతిప్రాచీనమైంది. క్రీ.పూ. 1500-1000 నాటి ఆర్యుల సర్వవిషయాలకు ఇదొక్కటే ఆధారం. యజు, సామ, అథర్వణ వేదాలు క్రీ.పూ. 1000-600 మధ్యగల మలివేద ఆర్యుల జీవనశైలిని తెల్పుతాయి.

మహాభారతం ఉత్తరదేశ సార్వభౌమత్వానికి ఆర్యుల మధ్య సంఘర్షణను వివరిస్తే రామాయణం ఆర్యులు దక్షిణదేశానికి వ్యాపించడాన్ని తెల్పుతుంది.

అష్టాదశ పురాణాలు చరిత్రకుపయోగపడినా వీటిలో ఊహాజనిత అంశాలు చాలా ఉంటాయి కాబట్టి వీటిని చరిత్రకారులు జాగ్రత్తగా వాడుకోవాలి. విష్ణు పురాణం మౌర్యుల గూర్చి, మత్స్యపురాణం ఆంధ్రశాతవాహనుల గూర్చి వాయుపురాణం గుప్తుల గూర్చి తెల్పుతున్నాయి.

బౌద్ధమత గ్రంథాలైన త్రిపిటకాలు, జాతక కథలు బుద్ధుని జీవితాన్ని, బోధనలను, బౌద్ధమత తాత్త్వికతనూ తెల్పడంతో పాటు క్రీ.పూ. 6 వ శతాబ్దం నాటి దేశ రాజకీయ, సాంఘిక, ఆర్థిక, మత పరిస్థితుల గూర్చి కూడా తెల్పుతాయి. "మిళిందపన్హ" అనునది తర్వాతి దేశ రాజకీయ, మత పరిస్థితుల్ని వివరించేందుకు ముఖ్యాధారం.

జైనమత గ్రంథాలైన ద్వాదశాంగాలు జైనమత సిద్ధాంతాల్నే గాక మహావీరుని జీవితాన్ని అతని సమకాలీన క్రీ.పూ. 6 వ శతాబ్ది భారత పరిస్థితుల్ని కూడా తెల్పుతాయి. భద్రబాహుని కల్పసూత్రాలు క్రీ.పూ. 4 వ శతాబ్ది పరిస్థితుల్ని ఆవశ్యకసూత్రాలు కవుల దండయాత్రల్ని వివరిస్తాయి.

మతేతర గ్రంథాల్లో కౌటిల్యుని "అర్థశాస్త్రము" అనే రాజనీతిగ్రంథం మౌర్యుల రాజకీయ, సాంఘిక, ఆర్థిక స్థితిగతుల్ని వివరిస్తుంది. కల్హణుని "రాజతరంగిణి" కాశ్మీర రాజుల చరిత్రని సవిస్తరంగా చెప్పే చారిత్రకగ్రంథం. బాణుని 'హర్షచరిత్ర' బిల్హణుని 'విక్రమాంకదేవ చరిత్ర' వాక్పతి 'గౌడవహో' ఆయా రాజుల గూర్చి తెల్పుతాయి.

హాలుని 'గాథాసప్తశతి' గుణాఢ్యుని 'బృహత్ కథ' క్రీ.శ. తొలి శతాబ్దంలో దక్షిణ పరిస్థితుల్ని తెల్పుతాయి. సంగం వాఙ్మయం తమిళకం చరిత్రకు ముఖ్యాధారం.

సారస్వత గ్రంథాలైన పాణిని ~~అష్టాధ్యాయి~~, పతంజలి మహాభాష్యం మొ॥ వాటిలో ; భాసుడు, కాళిదాసు, విశాఖదత్తు, శూద్రక, దండి, అశ్వఘోష, హర్ష మొ॥ వారి సారస్వత గ్రంథాలలో కూడా ఆయా కాలాల్లోని భారతదేశ పరిస్థితులు పలు చోటుచేసుకున్నాయి.

విదేశీ రచనల్లో ప్రముఖమైన అరియన్, స్ట్రాబో, ప్లూటార్క్ మొ॥ వారి రచనల్లో భారత్ పై అలెగ్జాండర్ దండయాత్రని వివరిస్తాయి. మెగస్తనీసు "ఇండికా" మౌర్య చంద్రగుప్తుని పరిపాలనా విశేషాల్ని తెల్పుతుంది. "పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ", ప్లినీ, టాలెమీ మొ॥ వారి రచనలు భారతదేశపు నాటి క్రీ.శ. 1 వ శతాబ్ది నాటి భౌగోళిక పరిస్థితులు, విదేశాలతో గల వాణిజ్యసంబంధాలు తెల్పుతాయి.

చైనా యాత్రికుడు ఫాహియాన్ రచనలు చంద్రగుప్త II నాటి భారతదేశ పరిస్థితుల్ని, హ్యుయాన్ త్సాంగ్ రచనలు హర్షుని గూర్చి హర్షుని నాటి భారతదేశం గూర్చి, ఇత్సింగ్ రచనలు హర్షుని మరణానంతరం క్రీ.శ. 7 వ శతాబ్ది దేశ పరిస్థితుల్ని వివరిస్తున్నాయి.

"వాఙ్మయ ఆధారముల కంటే పురావస్తు ఆధారాలే విప్లవ విశ్వసనీయోపాదానాలు" అన్న ఆచార్య నీలకంఠశాస్త్రిగారి మాటలు అక్షరసత్యాలు.

"శాసనాలు ఏ దేశానికి ఏ కాలానికి చెందినవో ఆ దేశం, ఆ కాలం నాటి రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు తెల్పుకోవడానికి అవి అమూల్యమైన ఆధారాలు" అని కాప్పున పండితుడు యదార్థం చెప్పాడు.

అశోకుని శాసనాలే స్వదేశీ శాసనాల్లో అతి ప్రాచీనమైనవి. ఇవి అశోకుని వ్యక్తిగత వివరాలు, అతని రాజ్య వివరాలు, నాటి దేశపరిస్థితులు, విదేశీ సంబంధాలు, రాజ్యసరిహద్దులు, నాటి భాషా-లిపులు మొ॥ తెల్పుతున్నాయి. సముద్రగుప్తుని అలహాబాదు శాసనం, పులకేశి II ఐహోలు శాసనం, ఖారవేలుని హాథిగుంఫా శాసనం, రుద్రదాముని జునాగఢ్ శాసనం లేకుంటే ఆయా రాజుల గూర్చి మనకు వివరాలు అంతగా తెలిసేవి కావు. శాతవాహనులు, పల్లవులు గూర్చి శాసనాలే ప్రబలాధారం.

ఆసియామైనర్, బొగజ్కోయి శాసనాలు ఆర్యుల వలస గురించి, ఆగ్నేయాసియా దేశాల్లోని శాసనాలు వాటితో భారతదేశ వాణిజ్య సంబంధాల గురించి తెల్పుతున్నాయి.

'నాణాలు' మరో ముఖ్య ఆధారం. ఇండో-బాక్ట్రియన్, ఇండో-సిథియన్ రాజుల చరిత్రకు నాణాలే కీలకాధారాలు. గణతంత్రరాజ్యాల ఉనికి తెల్పుకోవడానికి, సముద్రగుప్త, కనిష్క వంటి రాజుల అభిరుచులు, మతం నాణాలు తెల్పుతాయి. నాణాల స్వరూపం ద్వారా/లోహ మిశ్రమం ద్వారా నాటి ఆర్థిక పరిస్థితులు అంచనా వేయవచ్చు.
ఉదా: కుమారగుప్తుని నాణాలు
నాణాలు విదేశీ వ్యాపారాన్ని తెల్పుతాయి. ఉదా. కు

దక్షిణ భారతం లో దొరికిన (విస్తారంగా) రోమను నాణాలు 77
రోమను సామ్రాజ్యం లో విరివిగా సాగిన వర్తకాన్ని తెలుపుతున్నాయి.

చరిత్రపూర్వయుగం (Pre-historic age)

శిలాజాలు
చిత్రకళ
ఆయుధాలు
పనిముట్లు
మొ॥

ఈ యుగానికి ఆధారం పురావస్తు సంపదే. 1921 లో బయల్పడిన సింధూనాగరికతా అవశేషాలు మనదేశచరిత్ర ని ప్రపంచ ప్రాచీన నాగరికతల్లో మహోన్నతంగా నిలబెట్టాయి. తక్షశిల, నలంద, నాగార్జునకొండల్లో విలువైన చారిత్రక అవశేషాలు బయల్పడ్డాయి.

కాంబోడియా లో అంగ్‌కోర్‌వాట్, జావా లో బొరొబుదుర్ వంటి ఆగ్నేయాసియా పురావస్తు సంపద మన సంస్కృతి వ్యాప్తి ని వివరిస్తుంది.

ప్రాచీన భారతదేశ చరిత్ర అధ్యయనం/రచన లో పలు దృక్పథాలు (approaches) ఉన్నాయి.

తొలి ఓరియంటలిస్టులు మార్పులేని భారత గ్రామ సమాజాన్ని గురించి గొప్పగా చెప్పేవారు. భారత ను పరమును గురించి ఆలోచించే వేదాంతులుండే దేశం గా చెప్పారు.

స్మిత్ వంటి యూరోపియన్ చరిత్రకారులు సామ్రాజ్యవాద ధోరణి లో ప్రాచీన భారత చరిత్ర ని రచించారు. గ్రీకు నాగరికత అత్యంత ఉత్కృష్టమైందని నమ్మి, ఏ నాగరికత కొత్తగా బయల్పడినా అందులోని గొప్ప లక్షణాల్ని గ్రీకు నాగరికత కి ఆపాదించేవారు. అజంతా చిత్రాలు గ్రీసు కళ నించి రూపుదిద్దుకున్నాయనడం ఇటువంటి అసంబద్ధమైన వ్యాఖ్యలే.

సామ్రాజ్యవాద దృక్పథం గల చరిత్రకారులు ప్రాచీన భారత్ ను నిరంకుశపాలన గల నేల గా చిత్రించి బ్రిటిషు నిరంకుశత్వాన్ని సమర్థించయత్నించారు. భారత్ ది 'స్తబ్ధ సంస్కృతి' అని చిత్రించారు.

ప్రాచీన భారత చరిత్ర ఎక్కువగా సంస్కృత మత ఆధారాల ద్వారానే పునర్నిర్మించబడడం తో అది మతం రంగు పులుముకుంది. సామ్రాజ్యవాదులు తమ "విభజించి పాలించు" విధానానికి అనుగుణంగా ప్రాచీన భారతాన్ని హిందూయుగమని మధ్యభారతాన్ని ముస్లింయుగమని మతం రంగు పులిమారు.

ప్రాచీన భారతచరిత్ర అధ్యయనానికి <u>జాతీయ వాద దృక్పథం</u> మరొకటి.

జాతీయవాద చరిత్రకారుల్లో రాజేంద్రలాల్ మిత్రా వంటి వారు <u>వేదవాద ధోరణి</u> అవలంబించారు. మిత్రా తన "ఇండో - ఆర్యన్స" గ్రంథం లో ప్రాచీన భారతీయులు ఎద్దు మాంసం తినేవారని నమ్మడానికి తగిన ఆధారాలు చూపారు.

డి. ఆర. భండార్కర, హెచ్.సి. రాయచౌదరి, ఆర.సి. మజుందార్ వంటి చరిత్రకారులు <u>హిందూ పునరుజ్జీవన దృష్టి</u> గల జాతీయవాదులు. భారతీయ పాలకుల గొప్పదనాన్ని చాటే సంఘటనల్ని వారు ప్రముఖంగా పేర్కొన్నారు.

కె.పి. జయస్వాల్, ఎ.ఎస్. ఆల్టేకర పండితులు శకులు, కుషానుల పాలన నుండి దేశాన్ని విడిపించడం లో భారతీయ రాజుల ప్రయత్నాల్ని అతిగా చిత్రించారు, ఇది అనవసరం, అసమంజసం. ఇండియా ప్రాచీన భారత మంతా నిరంకుశత్వమే నన్న మిథ్య ను ధ్వంసం చేయడానికి గానూ జయస్వాల్ ప్రాచీన భారతంలో రిపబ్లికలున్నాయని నిరూపించారు.

కె.డి. హెడ్గేవార్ వంటి కొందరు ప్రాచీన భారత చరిత్ర ఘనత ను చాటడం అంటే హిందూ

భారతీయ ఘనతను చాటడమేనన్న వీరందరూ జాతీయవాద దృక్పథాన్ని ప్రదర్శించారు. (79)

ఎ.ఎల్. బాషం రచన "ది వండర్ దట్ వజ్ ఇండియా" లో రాజకీయ చరిత్ర నుండి రాజకీయేతర చరిత్ర కు మారే దృక్పథం కన్పిస్తుంది. ఇది నిష్పక్షపాతమైన రచన.

బాషం మత, సాంస్కృతిక అంశాలకి ప్రాధాన్యతనిచ్చి ప్రాచీన భారత చరిత్ర రచిస్తే డి.డి. కోశాంబి రాజకీయేతర చరిత్రే అయినా ఆర్థిక అంశాలకి ప్రాధాన్యతనిచ్చి రచించాడు. కారల్ మార్క్స్ మార్క్సిజం ఆధారంగా ప్రాచీన భారత చరిత్ర ని రచించి భారత చరిత్ర రచనా విధానం లో కొత్త పుంతలు తొక్కాడు.

ఇటీవలి కాలం లో ప్రాచీన భారత చరిత్ర అధ్యయనం లో నూతన మార్పులు కన్పిస్తున్నాయి. గ్రంథాలలోని అంశాల్ని పురావస్తుశాస్త్రపర, ఆంత్రోపాలజీ పరంగా రుజువులు కనుగొనే చర్యలు చేపట్టబడ్డాయి. ఇలా వివిధ విభాగాల మధ్య సమన్వయం చరిత్ర అధ్యయనానికి శుభసూచకం. అధ్యయన ప్రగతి కి

ఏదేమయినా ప్రాచీన భారత అధ్యయనానికి మార్క్సిస్టు తీవ్ర జాతీయవాదం గాని పక్షపాతపు సామ్రాజ్య వాద దృక్పథం గాని ప్రగతిశీలకమైనవి కావు. కాబట్టి సమతౌల్యం గా గుణాత్మకం గా ఉండే దృక్పథం లో ప్రాచీన భారత చరిత్ర ని అధ్యయనం చేయడం సమంజసం.

భారతీయ ఘనతను చాటడమేనన్న వీరజాతీయవాద దృక్పథాన్ని ప్రదర్శించారు.

ఎ. ఎల్. బాషం రచన "ద వండర్ దట్ వజ్ ఇండియా" లో రాజకీయ చరిత్ర నుండి రాజకీయేతర చరిత్ర కు మారే దృక్పథం కన్పిస్తుంది. ఇది నిష్పక్షపాతమైన రచన.

బాషం మత, సాంస్కృతిక అంశాలకి ప్రాధాన్యతనిచ్చి ప్రాచీన భారత చరిత్ర రచిస్తే డి. డి. కోశాంబి రాజకీయేతర చరిత్రే అయినా ఆర్థిక అంశాలకి ప్రాధాన్యతనిచ్చి రచించాడు. కారల్‌మార్క్స్ మార్క్సిజం ఆధారం గా ప్రాచీన భారత చరిత్ర ని రచించి భారత చరిత్రరచనా విధానం లో కొత్త పుంతలు తొక్కాడు.

ఇటీవలి కాలం లో ప్రాచీన భారత చరిత్ర అధ్యయనం లో నూతన మార్పులు కన్పిస్తున్నాయి. గ్రంధాలలోని అంశాల్ని పురావస్తుశాస్త్రపర, ఆంత్రోపాలజీ పరంగా ఋజువులు కనుగొనే చర్యలు చేపట్టబడ్డాయి. ఇలా వివిధ విభాగాల మధ్య సమన్వయం చరిత్ర అధ్యయనానికి శుభసూచకం. అధ్యయన ప్రగతి కి

ఏదేమయినా ప్రాచీన భారత అధ్యయనానికి మూర్ఖపు తీవ్ర జాతీయవాదం గాని పక్షపాతపు సామ్రాజ్య వాద దృక్పథం గాని ప్రగతిశీలకమైనవి కావు. కాబట్టి సమతౌల్యం గా గుణాత్మకం గా ఉండే దృక్పథం లో ప్రాచీన భారత చరిత్ర ని అధ్యయనం చేయడం సమంజసం.

Chapter - 6

Age of Buddha

Contemporary society

నార్తర్న్ బ్లాక్ పాలిష్డ్ వేర్ వంటి పురావస్తు ఆధారాలు, సంస్కృత సూత్ర సాహిత్యం - గృహ్య, ధర్మ శ్రౌత సూత్రాలు, పాళీ బౌద్ధ గ్రంథాల అధ్యయనం ద్వారా క్రీ.పూ. 6వ శతాబ్దం నాటి సమాజాన్ని అర్థం చేసుకోవచ్చు.

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటి సమాజం తీవ్రమైన మార్పులకు గురౌతున్న సమాజం. చారిత్రక భారతదేశం లో మొట్టమొదటి సారిగా ఈ కాలం లోనే నగరాలు వెలిశాయి. తవ్వకాల్లో బయల్పడ్డ కౌశాంబి, శ్రావస్తి వంటి నగరాలు పి.జి.డబ్ల్యు - బూడిద రంగు (BC 1000-600) పాత్రలు లభించిన నివాసాలతో పోల్చి చూసినప్పుడు జనసంఖ్య చాలా ఎక్కువగా పెరుగుతున్నట్లు ఇవి సూచిస్తాయి.

సమకాలీన సాహిత్యం లో క్షత్రియులు అత్యంత బలీయమైన శక్తివంతమైన సాంఘిక వర్గం గా చెప్తాయి. బ్రాహ్మణ గ్రంథాల్లో క్షత్రియుల్ని యుద్ధవీర వర్గం గా వర్ణక్రమం లో రెండో స్థానంగా చిత్రించారు. కానీ బౌద్ధ గ్రంథాలు పైన చిత్రిస్తాయి. క్షత్రియులు 'గణసంఘాల' పాలక వర్గాలుగా (ఉదా. కు వైశాలి కపిలవస్తు వంటివి గణసంఘాలు. పాలక వర్గాలు శాక్య లిచ్ఛవీలు, మల్లలు మొ॥) చెప్పబడ్డారు. వీరు సామూహికంగా భూమి పై యాజమాన్యం గల సమూహాలు. 'దాస' 'కర్మకార' వంటి బానిసలు,

బానిసలు వారి భూముల్ని సాగు చేసే వారు. బౌద్ధ సాహిత్యం గ్రంథాల్లో ఎక్కువ కులం, తక్కువ కులం అనే రెండు విభజనలే చెబుతుంది.

ఈ క్షత్రియుల తెగలు వివిధ వివాహ ఆచారాలు cross-cousin marriages తో సహా పాటించేవి. కోసల రాజు ప్రసేనజిత్తు శాక్య కన్యతో వివాహం చేసుకోగోరాడు. శాక్యులు దాన్ని కాదనలేక తమ ఆచారాన్ని వదులుకోలేక కనుక ఓ బానిస శాక్య కన్య ని పంపారు. ఆమె కి ప్రసేనజిత్తు కి కలిగిన సంతానం సింహాసనానికి వచ్చాడు. ఇతడు శాక్యుల కుట్ర తెలిసుకొని వారిని నాశనం చేశాడు — అంటే కోసలలు, శాక్యు ఇరువురూ క్షత్రియులే అయినా వారు వివాహం చేసుకొనేవారని తెలుస్తుంది. అందువల్ల 'క్షత్రియులు' అంటే మనమనుకునే 'కులం' వంటిది కాదని తెలుస్తుంది. క్షత్రియులు వారి వంశం, హోదా పై చాలా గర్వ పడేవారు. శాక్యులు, లిచ్ఛవులు మొ|| వారు వారి వారి సమావేశాల కి ఇతరుల్ని రానిచ్చేవారు కాదు. ఈ సమావేశాలు సమాజం లో ముఖ్య సాంఘిక-రాజకీయ విషయాల్ని చర్చించేవి. వారు భూమిని దున్నేవారు కాదు. వారికి సిద్ధ సైన్యం ఉండేది కాదు. యుద్ధాలప్పుడు మొత్తం తెగ అంతా వంశమంతా (lineage) ఆయుధాలు పట్టేది.

బౌద్ధ గ్రంథాలు క్షత్రియుల్ని చాతుర్వర్ణ్య వ్యవస్థ లో మొదటి హోదా లో ఉంచాయి. బ్రాహ్మణ గ్రంథాలు చెప్పే యుద్ధవీరులైన కులంగా క్షత్రియుల్లాగాది నిజానికి ఎగువ, మధ్య గంగా మైదానాల్లోని కొన్ని

రాచకుటుంబాల కి మాత్రమే వర్తిస్తుంది.
క్షత్రియులు బోధన, వర్తకం, వ్యవసాయాన్ని
ప్రవేశించడం మాట వైవిధ్య వృత్తులు చేసేవారు.
ముఖ్యంగా ఉత్తర ఇండియాలో క్షత్రియులు ఒక కులం
గా కాదు, నిజానికి ఇక్కడ చాలా వేర్వేరు సమూహాలు
తమని తాము క్షత్రియులుగా చెప్పుకునేవారు.

సమకాలీన సాహిత్యం లోని బ్రాహ్మణుల
ప్రస్తావన 'కులం' గా బాగా కన్పిస్తుంది. బ్రాహ్మణుడిగా
పుట్టినవాడు బ్రాహ్మణుడు. బ్రాహ్మణ మత గ్రంథాల్లో
మనిషి కి దేవుడికి బ్రాహ్మణుడు మధ్యవర్తిగా చెప్పారు.
యజ్ఞయాగాలు చేసే వాళ్ళు కేవలం బ్రాహ్మణులే.
అపవిత్ర ఆహారం, ఆహారాన్ని దూరంగా ఉంచే
నియమాలు పాటించేవారు. శతపథ బ్రాహ్మణం
లో బ్రాహ్మణ తల్లిదండ్రులు, తగిన ప్రవర్తన, కీర్తి సంపాదన,
బోధలు చేయడం అనే నాలుగు బ్రాహ్మణుల లక్షణాలు
గా చెప్పబడ్డాయి. బౌద్ధ సాహిత్యం బ్రాహ్మణుల్ని
సాధారణంగా విమర్శిస్తున్నట్లు కనబడుతుంది. ఒక జాతక
కథ ప్రకారం బ్రాహ్మణులు సేవకులు, శిస్తు వసూలు దార్లు,
వడ్రంగులు, వర్తకులు, కసాయిలు, వేటగాళ్ళ, ఇలా వివిధ వృత్తుల్లో
ఉన్నట్లు చూపుతుంది. వృత్తులు మారినా వారిని
విలువలేని బ్రాహ్మణులు గానే పరిగణించేవారు,
అంతేగాని వారు తమ కులాన్ని కోల్పోయేవారు
కాదు. అయితే దైవ సంబంధమైన కులం గా
బ్రాహ్మణుల ప్రాధమిక గుర్తింపు స్థిరంగా ఉండిపోయింది.
బ్రాహ్మణ చాతుర్వర్ణ వ్యవస్థ లో

వైశ్యులది మూడో స్థానం. వారికి పశుపోషణ, వ్యవసాయం, వర్తకం చెప్పబడ్డాయి. బౌద్ధ సాహిత్యం తరచూ "గహపతి" పదం ప్రయోగిస్తుంది. వీరు తలెత్తటం అన్నది కుటుంబం, సంపద పై వ్యక్తిగత యాజమాన్యం తలెత్తటానికి చిహ్నం. పూర్వం మొత్తం వంశమంతా సామూహికంగా సంపద పై యాజమాన్యం కలిగి ఉండేది. గహపతులతో పాటు బౌద్ధ సాహిత్యం వివిధ వృత్తుల్ని, వర్తకుల్ని పేర్కొంది, ఇవి బ్రాహ్మణ మత గ్రంథాల్లోని వైశ్యుల క్రిందికి రాగలవు. వీరి గుర్తింపు వారి భౌగోళిక ప్రదేశం, వారి వృత్తి ఆధారంగా ఉండేది. వీరంతా వైశ్యస్థాయి వారే ఐనా ఎవరికి వారు నిర్బంధ సమూహాలుగా ఉండి సమూహం వెలుపల వారితో వివాహాలు చేసుకునేవారు కాదు. అందువల్ల బ్రాహ్మణ అర్థం లో వైశ్యులు అన్నది ఎప్పుడూ లేదు.

గణసంఘాలలో భూమి క్షత్రియుల యాజమాన్యం లో ఉండడం వల్ల గహపతుల ప్రస్తావన అరుదు. మధ్యగాంగేయ లోయ ఏకరాజ్యాల్లో వీరి ప్రస్తావన అధికం. వీరు వ్యవసాయం ప్రధానం గా చేసేవారు. రాజు కు పన్నుల రూపం గా ఆదాయం వీరి నుండే వచ్చేది.

సంపద పై వ్యక్తిగత హక్కు, బ్రాహ్మణ మత ప్రభావం అంతగా లేకపోవడం గహపతులు (వాళ్లు లేక కుటుంబికు) తమ సంపదని వర్తకానికి వాడేందుకు దోహదపడింది. ఫలితంగా రాజులతో దగ్గరి సంబంధాలు గల ధనిక వర్తకులు, పెద్ద వ్యాపారులు "శెట్టి - గహపతులు" గా ఎదిగారు. త్రపుస్సు లా కొలిమాత్రుల్ని బుద్ధుని కి

దానం చేసిన అనథపిండిక అలాంటి ఒక ధనిక శెట్టి. సమకాలీన సాహిత్యం లోనూ, శాసనాల్లోనూ నాణేల వాడకం పెరిగినట్లు తెలుస్తుంది. సముద్ర వర్తకం తరచూ ప్రస్తావించబడింది.

కుమ్మరులు, వడ్రంగులు, దంతపుకారులు ఇలా వృత్తి సమూహాలు ఏర్పడ్డాయి. కులంలో పుట్టినవాడు తప్ప ఇంకెవ్వరూ ఆ వృత్తి చేపట్టరాదు. ఇలా స్థానిక విభజనలు, వృత్తి వంశపారంపర్యం చేయడం 'శ్రేణి' స్వభావానికి దారి తీశాయి.

చాతుర్వర్ణ్య వ్యవస్థలో (బ్రాహ్మణమతం) శూద్రులది ఆఖరి స్థానం. పై మూడు వర్ణాలకీ సేవ చేయడమే వీరి కర్తవ్యం. 'ధర్మసూత్రాల' ప్రకారం కులాంతర వివాహాల ఫలితంగా ఏర్పడ్డ 'సంకీర్ణజాతి' ఈ శూద్రుల ఆవిర్భావానికి కారణం. యుద్ధ ఖైదీలు, ఋణాలు తీర్చలేని వారిని ప్రధానంగా శూద్ర బానిసలుగా చేయించేవారు. 'దాసులు' 'కర్మకరులు' 'కర్షకులు' గ్రామీణ ప్రాంతాల్లో శ్రామికులుగా ఉండేవారు.

బౌద్ధ / బుద్ధుని కాలంలో ఉన్న సామాజిక తరగతులు పైవే కాక ఇంకా ఎన్నో ఉన్నాయి — సంచార గాయకులు, నాట్యకారులు, సైనికులు, మావటీలు, రచయితలు, విలుకాండ్రు, మంగలి, ఇంద్రజాలికులు మొ॥ వారు. వీరిని వర్ణవ్యవస్థలో ఇమడ్చడం కష్టం.

పేద శూద్రులు గ్రామాలకి వెలుపల నివసించబడం... క్రమంగా పంచములుగా చండాలురు ఏర్పడ్డారు. చండాలుర ఉనికి ఎంత హీనంగా భావించబడేదంటే ఒక శెట్టి కూతురు చండాలుని చూడగానే తన కళ్లు కడుక్కొంటుంది.

పరివ్రాజకులు, శ్రమణులు సన్యాస జీవితాన్ని గడిపేవారు.

క్రీ. పూ. 6 వ శతాబ్దం లో ఉదాహరణ, బానిస లాంటి భార్య ఆదర్శ భార్యగా భావింపబడేది. అయితే పేద ధనికుల భార్యలో విషయం లోనే సామ్యము చెప్పాలి. వారికి ప్రధాన కర్తవ్యం న్యాయబద్ధమైన వారసుణ్ని కని ఇవ్వడమే. అయితే చాలా మంది స్త్రీలు వారి యజమానుల్ని, యజమానురాళ్ళ కి సేవలు చేస్తుండేవారు. పురుషుల కంటె స్త్రీలు తక్కువగా చూడబడేవారు. ప్రజా సమావేశాల్లో పాల్గొనడానికి వారు అనర్హులుగా చూడబడేవారు. వారు శాశ్వతంగా పురుషుల - తండ్రి, సోదరుడు, భర్త, కొడుకు ల పై ఆధారపడి ఉండాల్సి వచ్చేది. వారు "సంఘం"లో చేరినా పురుషుల కంటే తక్కువగానే చూడబడే వారు.

బౌద్ధ, గ్రీకు సాహిత్యం, ఇతిహాసాలు మాత్రం స్త్రీలు కొంత స్వేచ్ఛ అనుభవించినట్లు చిత్రించారు. స్త్రీ విద్యావంతులు ఉన్నారు. స్త్రీలని వధించడం పట్ల అయిష్టత అపరాధ భావం కన్పిస్తుంది. విధవా వివాహం, విధవ భర్త సోదరుణ్ని వివాహమాడడం ఇంకా కనపడుతూనే ఉన్నాయి. కొన్ని అత్యద్భుత ఘటనలు ఉన్నా 'సతి' కి న్యాయ సమ్మతి కర్తల సమ్మతం లేదు. బాల్య వివాహాల్ని ప్రోత్సహించడం కన్పిస్తుంది. కన్యాదానాన్ని అంగీకరించారు. అనులోమ వివాహాల్ని అంగీకరించినా ప్రతిలోమ వివాహాల్ని భయోత్పాతం గా చూశారు.

+ NCERT R.S. Sharma

Social Philosophy of Buddhism

క్రీ.పూ. 6 వ శతాబ్దం నాటి సమాజం లో నూతన ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అనేక మత తాత్విక వాదనలకు దారి తీసాయి.

ఈ శతాబ్దం లోని ఒక ముఖ్య తాత్విక ధోరణి అజీవకుల విధివాదం. ఈ తత్వం తీవ్ర నిరాశ తో నిండి వ్యక్తి విధి మీద మానవనియంత్రణ ఉండదని నమ్మింది.

ఇటువంటి అజీవకుల కు పూర్తి విరుద్ధంగా బౌద్ధమతం మానవ చర్య/కృషి శక్తి మీద బలమైన నమ్మకం కలిగి ఉంది. బౌద్ధమత తాత్వికత లో ప్రపంచం దుఃఖమయం అన్నది కేంద్రం అయినా అది నిరాశావాదం కాదు. ఎందుకంటే బౌద్ధం ఆ దుఃఖాన్నించి తప్పించుకునే మార్గం ఉందని ప్రవచిస్తుంది కనుక.

నిజానికి తాత్వికస్థాయిలో దుఃఖానికి బుద్ధుడు అధిక ప్రాధాన్యత నివ్వడమన్నది అతని పరిసరాల్లో నెలకొన్న పరిస్థితుల పట్ల అతని ప్రతిస్పందన ప్రభావం. ఈ వాస్తవానికి బుద్ధుడు రెండు విధాలుగా ప్రతిస్పందించాడు.

1) పాత వర్గరహిత ఆదిమతెగల సమాజాలు శిథిలమైనా అంతరించారన్న వాస్తవాన్ని అతడు గుర్తించి అతడు వాటిని "సంఘం" లకు ఆదర్శం గా వినియోగించాడు. "సంఘం" లో పాలనా, సంపద

తదితరాలపై ఆధారపడ్డ వివక్షతలు అంగీకరించబడవు.

2) అదే సమయంలో బుద్ధుడు 'సంఘం' వెలుపల ఉన్న ప్రపంచంలోని అసమానతలను నిర్మూలించను గుర్తించాడు. బుద్ధుడు సాంఘిక అసమానతలు ఉండటాన్ని గుర్తించినా, అసమానతలను ఆమోదించేందుకు గాక పేదరిక చెడులను తొలగించటానికి నిరంతరం ప్రయత్నించటంలో శ్రమించాడు. శ్రద్ధ చూపాడు. ఆదర్శ బౌద్ధ సమాజంలో పేదరికానికి, నిరాదరణకు చోటు లేదు.

practical thinking

ఈ చెడులను తొలగించే బాధ్యత రాజుకి అప్పజెప్పబడింది. బుద్ధుడి దృష్టిలో మెరుగైన సాంఘిక వాతావరణాన్ని కల్పించటానికి అధికారం పాత్ర కీలకమైందని చెప్పవచ్చు. చక్రవర్తి / "చక్కవత్తి ధమ్మికో ధమ్మరాజ", సుపరిపాలనది బాధ్యతగా, విధిగా అందరికి జీవనాధారం కల్పించబడటం చెప్పబడింది.

అయితే బుద్ధుడి ఆదర్శ సమాజం, చక్రవర్తి ద్వారా పేదరికం నాశనం చేయబడటం ఇటువంటి భవిష్యత్తుకు మార్గదర్శనం లాంటివే, కఠిన వాస్తవాన్ని ఎదుర్కొంటున్న మానవాళికి ఈ సుదూర స్వప్నం కేవల మానసిక ఆనందానికి తోడ్పడగలదు.

అందువల్ల బుద్ధుడు తప్పకుండా

సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరాన్ని గుర్తించాడు. అందుకే అతడు రెండు మార్గాలు అవలంబించాడు.

1) బుద్ధుడు పారిపోయి వచ్చిన బానిసల్ని, సైనికుల్ని, ఋణగ్రస్తుల్ని "సంఘం" లోకి అనుమతించలేదు. తద్వారా తన ప్రధాన మద్దతుదారులైన రాజులు, సంపన్నుల్ని దూరం కాకుండా చూసుకున్నాడు.

ప్రస్తుత వాస్తవాన్ని మితవాద (moderation) మార్గం ద్వారా సంస్కరించ ప్రయత్నించాడు. ఇందులో భాగంగా తన అనుయాయులు బానిస వర్తకం ద్వారా వచ్చిన లాభాలపై జీవించరాదని నిషేధం విధించాడు. అలాగే తమ కోసం శ్రమ చేసే వారి పట్ల ఉదారంగా ప్రవర్తించాలని వారికి తగినంత ఆహారం, భత్యం ఇవ్వాలని అస్వస్థులైతే సెలవులు ఇవ్వాలని చెప్పాడు. శ్రామికుల్ని ఉదారంగా చూసినట్లయితే వారు వారి యజమానులకి బంధువుల మాదిరిగా సేవ చేస్తారని బుద్ధుడు బోధించాడు. ఇలా బుద్ధుడు ఉన్న సమాజ వ్యవస్థ కి లోబడే యజమానులకి, శ్రామికులకి సుహృద్భావ సంబంధాలు నెలకొల్పేందుకు ప్రయత్నించాడు.

అయితే నిర్బంధం, శిక్ష అనుమానాలు, లోబడి ఉండటం - అధికారం

చెలాయించేవారు అన్ని సంబంధాలు రెండూ బుద్ధుని భావిష్య ఆదర్శ సమాజం లోనూ అతని సమకాలీన సమాజానికి అతడిచ్చిన మార్పు రూపం లోనూ ఉంటున్నది గమనించదగినది.

2) సమాజం లో ఉన్న అసమానతలు, ప్రమాణాలతో శ్రేణుల నుండి ప్రభావవంతమైన బయటపడే ఏకైక ఆచరణాత్మక మార్గం "సంఘం" అని బుద్ధుడు భావించాడు. 'సంఘం' మానవ సంబంధాల నిర్మాణం లో <u>సమాంతర సమాజం</u> గా ఏర్పడింది. 'సంఘం' సకలం లోని అంటే వర్గ సమాజాల పూర్వ సమాజం ఆదర్శం గా ఏర్పడింది. <u>అందరికీ అది సమానంగా తెరువబడింది. ప్రైవేటు ఆస్తి రద్దు చేయబడింది. అన్ని వివాదాలూ చర్చ ద్వారా పరిష్కరించబడేవి. సమాంతర సూత్రం</u> పై బుద్ధుని ప్రభావం బౌద్ధ గ్రంథాల్లో పదే పదే ప్రస్తావించబడింది, అది వర్ణ ఆధారం గా చాతుర్వర్ణ ప్రమాణాల శ్రేణులలో నిండిన సమాజం పై బ్రాహ్మణుల వ్యాఖ్యానికి పూర్తి విరుద్ధమైంది.

ఈ విధంగా బుద్ధుడు తన సమకాలీన సమాజ సమస్యలకి రెండు మార్గాల్లో – సంఘం ద్వారా చర్చ; సంఘం వెలుపల మరింత ఆచరణీయాత్మకమైన మార్గం ద్వారా మరాఠీ సాంఘిక-ఆర్థిక అసమానతల్ని తగ్గించేందుకు ప్రయత్నించాడు. తద్వారా సాంఘిక సమస్యలకి మత పరమైన పరిష్కారాల్ని ప్రతిపాదించిన తొలి తత్త్వవేత్త అయ్యాడు.

ఇక్యి

Pattern of settlement, economy, social organisation and religion of India during c.2000 to 500 B.C. from archaeological evidences.

క్రీ.పూ. 2000 - క్రీ.పూ. 500 మధ్య భారతదేశం లో పలు ప్రాంతీయ సంస్కృతులు వెలుగు చూశాయి. వాటిలో క్రీ.పూ. రెండవ సహస్రాబ్దం లో విలసిల్లిన చాల్కోలిథిక్ సంస్కృతి విశిష్టమైంది.

చాల్కోలిథిక్ నివాసాలు

ఆగ్నేయ రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, పశ్చిమ మహారాష్ట్ర, వింధ్య ప్రాంతం, పశ్చిమ బెంగాల్ లో మధ్యగంగాలోయ, కర్ణాటక లలో బయల్పడ్డాయి. త్రవ్వకాలు అధికంగా మహారాష్ట్ర లో జరిగాయి.

చాల్కోలిథిక్ సంస్కృతులలోని ముఖ్య ప్రాంతీయ సంస్కృతులు కయధ (క్రీ.పూ.2000-1800) బనస్ (క్రీ.పూ. 2000 - 1400) మాల్వా (క్రీ.పూ. 1700 - 1200) జోర్వే (క్రీ.పూ. 1400 - 700) ముఖ్య చాల్కోలిథిక్ కేంద్రాలు (sites) - అహర్, గిలుండ్, ఎరాండ్, నవదటోలి, నెవాస, దైమాబాద్, ఇనాంగాంవ్, జోర్వే, సంగనకల్లు.

(1)

చాల్కోలిథిక్ నివాసాలు చాలా వరకు చిన్నవే. ఇవి ప్రధానం గా గ్రామాలే

SP

అయితే ఇనాంగావ్ లాంటి చోట్ల దాదాపు పట్టణాదశ కు చేరుకున్నాయి.]

చాల్కోలిథిక్ సంస్కృతులల్లో ముఖ్య ఉమ్మడి (common) లక్షణాలు

- రంగుపూసిన మృణ్మయపాత్రలు ప్రధానంగా ఇవి ఎరుపు మీద నలుపు (కుమ్మరిచక్రం మీదవి)
- సిలిషియస్ (siliceous) రాళ్ల తో బ్లేడ్ పరిశ్రమ.

[చాల్కోలిథిక్ సంస్కృతుల ఆర్థికవ్యవస్థ ప్రధానంగా జీవనం కోసం (subsistence) వ్యవసాయం, పశు పాలన మీద ఆధారపడింది. వేట, చేపలు ఇతర ఆహార వనరులు.]

లభ్యాల ఆధారాల ఆధారంగా బార్లీ, గోధుమ, వరి, సజ్జ, జొన్న, లెంటిల్, బఠాణీ, మినుములు, పెసలు ప్రధాన పంటలని తెలుస్తుంది. [ఈ కాలం లో బార్లీ ప్రధాన పంట. ఇనాంగావ్ ఆధారాలు పంట మార్పిడి (crop rotation), కృత్రిమ నీటిపారుదలా సమాచారాన్ని తెల్పుతాయి.]

ఆవులు, గొర్రెలు, మేకలు, గేదెలు, పందులు, గుర్రాలు ప్రధానంగా వీరి పెంపుడు జంతువులు. పంది మాంసం తక్కువగా తిన్నా మిగిలినవి బాగానే తినేవారని తెలుస్తుంది.

[చాల్కోలిథిక్ ప్రజలు ప్రధానంగా దీర్ఘచతురస్రాకార లేదా వర్తులాకార గుడిసెల్లో నివసించారు.] ఇవి మట్టి గోడలు, వెదురుగడ్డి పైకప్పు కలిగి ఉండేవి. ఇళ్ల శైలుల్లో ప్రాంత ప్రాంతానికి మార్పులున్నాయి. అహార్ ప్రజలు Schist

లో (plinths) కట్టి వాటిపై మట్టి
లేదా మట్టిఇటుకల గోడలు కట్టారు. [ఇనాంగాంవ్
ఆధారాలు ఆ ఆవాస నిర్మాణం లో ఒక విధమైన
SP ② ప్రణాళిక ఉండేదేమోనని పిస్తున్నాయి. ఎర్రాన్, నవ్డా,
ఇనాంగాంవ్ ఆవాసాల చుట్టూ మట్టి రక్షణ గోడ,
కందకం ఉండడం విశేషం.]

చాల్కోలిథిక్ ప్రజలు రాతి, రాగి
పరికరాల తయారీ లో మంచి నిపుణులని
పురావస్తు అవశేషాలు చాటుతున్నాయి. వారు
కార్నేలియన్, ఏగేట్, జస్పర్ వంటి [విలువైనరాళ్ల
పూసలు తయారు చేశారు. ఏనుగుదంతం పై
Eco చెక్కడాలు, బెత్తంతో బొమ్మల తయారీ లోనూ వారు
నిపుణులే.]

[చాల్కోలిథిక్ ప్రజలకి నూలు వడకడం,
Eco నేయడం తెలుసు. పత్తి, ఫ్లాక్స్, సిల్క్ వస్త్రాలతయారీ
కి వాడేవారు.]

[చాల్కోలిథిక్ ఆవాసాల్లో మట్టి
Religion స్త్రీ ప్రతిమలు గణనీయంగా లభించడం] వల్ల వీరు
స్త్రీదేవతారాధకులని చెప్పవచ్చు. ఇది సంతాన
దేవతారాధన అని కొందరు అంటున్నారు. ఇనాంగాంవ్
లో దొరికిన తలలేని స్త్రీప్రతిమ లో సహా అనేక
ఇతర తలలేని స్త్రీప్రతిమలు పంటఫలాల దేవత
శాకంభరి (తొలి చారిత్రక కాలానికి చెందింది)
ఆరాధనని సూచిస్తున్నాయని ఇంకొందరంటారు. ఈమెని
కరువుల్ని పారద్రోలేందుకు ఆరాధించేవారు.

[చాల్కోలిథిక్ ఆవాసాల్లో పురుష
ప్రతిమలు అరుదు గా దొరికాయి.]

[చిత్రాలు ఎద్దు బొమ్మలు చాల్కోలిథిక్ సమాధుల్లో అసంఖ్యాకంగా లభించడం వల్ల ఎద్దు వీరికి పవిత్ర జంతువని చెప్పవచ్చు.]

మృతుల్ని ఖననం చేయడం చాల్కోలిథిక్ ప్రజలు ఆచారం. తల ఉత్తరం వైపు కాళ్ళు దక్షిణం వైపు పెట్టి సమాధి చేశారు. చాలా వరకు పెద్దవారిని పూర్తిగా పాతిపెట్టడం (buried in an extended position), పిల్లల్ని urn-burials చేయడం చేశారు. శవాల్ని ఇళ్ళ ఫ్లోరింగ్ కింద పాతి పెట్టేవారు. జోర్వే దశ లో పెద్దవాళ్ళ శవాల కాలి మడమల కింది భాగాన్ని కత్తిరించి తొలగించడం కనిపిస్తుంది. ఇలా [మృతుల్ని ఇళ్లలోనే పాతి పెట్టడం, పాదాల్ని తొలగించడం వంటివి మృతులు మానవరం. కాల ఆత్మలుగా మారడాన్ని నిరోధించే నమ్మకం లో చేసేవారని చెప్పవచ్చు. సమాధుల్లో నిండారంగా గా మరణానంతర జీవితం పై విశ్వాసం వల్ల వివిధ వస్తువుల్ని నివేదించడం కనిపిస్తుంది.]

చాల్కోలిథిక్ సంస్కృతుల ని అధ్యయనం చేస్తే (వివిధ పెట్టు ప్రాదేశిక విస్తరణ పద్ధతి ని) [స్థూలంగా (3) రెండు రకాలు కనిపిస్తాయి — పెటు ప్రాంతీయ కేంద్రాలు

రెండవది – గ్రామీణ ఆవాసాలు.

ఈ గ్రామీణ ఆవాసాలు చారిత్రాత్మక సంస్థలలో ఒక రకమైన పరిపాలనా వ్యవస్థ ఉండేదని సూచిస్తున్నాయి. రక్షణ గోడలు, కందకాలు, ధాన్యాగారాలు వంటి నిర్మాణాలు కేంద్ర పరిపాలనా అధికారాన్ని సూచిస్తున్నాయి. ఇది ఈ సమాజాల సాంఘిక వ్యవస్థ ర్యాంకింగ్ (ranking) స్వభావం కలిగి ఉందని తెలుపుతుంది.

ఇనాంగావ్ లో కుమ్మరి, స్వర్ణకారులు మొ|| చేతివృత్తుల వారి నివాసాలు ప్రధాన ఆవాసానికి పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఉన్నాయి. కాగా ధనిక రైతుల ఇళ్లు మధ్య భాగంలో ఉన్నాయి. చేతివృత్తుల వారి ఇళ్లు ధనికుల ఇళ్ల కంటే చిన్నవిగా ఉన్నాయి. ఈ రెండూ – ఇళ్ల స్థానం, పరిమాణం/సైజు సాంఘిక అసమానతల్ని అంటే చేతివృత్తికారులకి తక్కువ స్థాయిని సూచిస్తున్నాయి.

మహారాష్ట్రలో కొన్ని ఆవాసాలు 20 హెక్టార్లు కొన్ని కేవలం 5 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్నాయి. పెద్ద ఆవాసాలు చిన్న ఆవాసాలపై ఆధిపత్యం చెలాయించేవని తలుస్తున్నారు.

తెగ నాయకుడు, అతని బంధువులు పెద్ద చతురస్రాకార ఇళ్లలో నివసించేవారు గుండ్రని ఇళ్లలో నివసించే సామాన్యుల పై ఆధిపత్యం కలిగి ఉండేవారని తలుస్తున్నారు.

సమాధుల్లో కొన్ని కేవలం రాతి, రాగి పూసలు కలిగి ఉంటే కొన్ని విలువైన రాళ్ల ఆభరణాలు కలిగి ఉన్నాయి. ఈ విలువైన రాళ్ల

అలాగ ఉన్నవారు సమాజం లో ఉన్నతవారా.
అలాగ ఉండేవారన్నది స్పష్టం.

జేగురు రంగు మట్టి పాత్రల

<u>సంస్కృతి</u> (<u>ఓ.సి.పి.</u>) క్రీ.పూ. 2000-
క్రీ.పూ. 1500 మధ్య విలసిల్లిన ముఖ్య సంస్కృతి.

SP ఓ.సి.పి. నివాసాలు సాధారణంగా <u>నది తీరాల్లో</u>
ఉన్నాయి. ఈ నివాసాలు <u>చిన్నసైజు</u> లో ఉన్నాయి.
చాలా నివాసాల్లో <u>దిబ్బలు లేకపోవ ఎత్తు</u> లేక ఉన్నాయి.
ఇది ఈ నివాసాలు నిరవిచ్ఛిన్నంగా <u>లేకపోవ</u>
<u>దీర్ఘ</u> కాలం ఉండటాన్ని సూచిస్తుంది.

వీరు మట్టి, తెల్లగడ్డి ఇళ్ళ లో నివసించారు.

ECO ఓ.సి.పి. ప్రజలు వరి, బార్లీ, gram, kesari
పండించారు. చేపలు పట్టడం, వేట, చేతివృత్తులు చేశారు.

ఓ.సి.పి. సంస్కృతి ప్రధానంగా తూర్పున పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్యనున్న హర్యానా, గుజరాత్, దక్షిణాన ఆంధ్రప్రదేశ్,
ఉత్తరాన ఉత్తర ప్రదేశ్ ల మధ్య బయల్పడింది. ఓ.సి.పి.
నివాస ప్రాంతాలైన బిసౌలి, రాజ్‌పుర్ పర్సు (U.P.)
గుంగేరియా (M.P.) వంటి చోట్ల రాగి వస్తువుల
నిధులు (<u>copper hoards</u>) లభించాయి. అయితే
ప్రత్యక్ష పురాతత్త్వ సంబంధం లేకుండా లభించినా
ఈ రాగి నిధుల సంస్కృతి ని ఓ.సి.పి. సంస్కృతి
తో సంబంధం ఉన్నదానిగానే భావిస్తారు.
(though not in a direct archaeological
association)

[క్రీ.పూ. 1000 – క్రీ.పూ. 500
ల మధ్య విలసిల్లిన రంగువేసిన బూడిదరంగు పాత్రల (PGW)
సంస్కృతి మరో ముఖ్య సంస్కృతి. పి.జి.డబ్ల్యూ. ప్రాంతాలు
పశ్చిమ ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ లతో పాటు పంజాబు,
హర్యానా, రాజస్థాన్ లలో కూడా ఉన్నాయి.] దాదాపు
700 పి.జి.డబ్ల్యూ ప్రాంతాలు తెలిసినా కేవలం
హస్తినాపురం, అత్రంజిఖేర, నోహ్ వంటి కొన్ని
తవ్వబడ్డాయి. [ఈ ఆవాసాల అవశేషాల మందం
1 నుంచి 3 మీటర్లు ఉంది, ~~అంటే~~ ఈ ఆవాసాలు
SP కేవలం 1 నుంచి 3 శతాబ్దాల పాటు మాత్రమే
జనసాంద్రంగా ఉన్నట్లు తెలుస్తుంది. పైగా ఈ ఆవాసాలు
చాలా వరకు ఎలాంటి పూర్వపు లేని పూర్తి
పూజా స్థలాలు (places of worship):

మొహెంజదారో లో దుర్గం లోనూ పల్లపు పట్టణం లోనూ బయల్పడిన అనేక పెద్ద భవనాల్ని దేవతల ఆలయాలు గా చరిత్రకారులు భావిస్తున్నారు. ఈ అభిప్రాయాన్ని సమర్థించేందుకు గానూ చాలా వరకు పెద్ద రాతి శిల్పాలు ఈ భవనాల్లోనే బయల్పడ్డాయని చెప్పవచ్చు.

మొహెంజదారో లోని 'మహా స్నాన వాటిక' కేవలం స్నాన వాటిక మాత్రమే కాదు. భారతదేశం లో తర్వాతి కాలం లో ఇటువంటి భారీ స్నాన ఏర్పాట్లు చాలా పవిత్రమైన మతపరమైన స్థలాల్లోనే చేయబడడం దృష్ట్యా ఈ 'మహా స్నాన వాటిక' సింధూనాగరికతా కాలంలో కూడా చాలా మత ప్రాధాన్యత గలిగినదని చెప్పవచ్చు.

మృతుల్ని/మృతులను పూడ్చే అంతిమ సంస్కారాల్లో చాలా వైవిధ్యం కన్పిస్తుంది - ~~[illegible]~~ extended inhumation నుంచి ద్వంద్వ సమాధులు, కుండ సమాధుల దాకా చూడొచ్చు. కాలిబంగన్ లాంటి అవశేషాలు ఒకే నివాసం (settlement) లో కూడా భిన్న ~~అంతిమసంస్కార~~ ఆచారాలుండేవని తెల్పుతాయి. ఇలా ఒకే నివాసం లో భిన్న మత ఆచారాలు, నమ్మకాలు ఉండడమన్నది నగర కేంద్రాల్లోని సంక్లిష్ట స్వభావాన్ని తెల్పుతాయి. తెగ లాంటి ప్రాథమిక సమూహాలు ఒకే మతాచారాన్ని పాటించే ఆటవిక తెగ మాదిరిగా కాక, నగరకేంద్రాల్లో వివిధ మతాచారాల్ని పాటించే ప్రజలు కలిసి జీవించడం కన్పిస్తుంది. దీన్నిబట్టి సింధూనాగరికతలోని నగరాలు భిన్న సాంఘిక సమూహాల రాజకీయ, ఆర్థిక సమైక్యత వల్ల ఆవిర్భవించాయని తెలుస్తుంది. అలాగే భిన్న ప్రాంతాలకి చెందిన వర్తకులు వారి సొంత మతనమ్మకాల ఆచరణతో నగరాల్లో జీవించడాన్ని ఇది సూచిస్తుంది.

మతము

1) అమ్మతల్లి
2) భూమాత కి నరబలి – ముద్ర పై బొమ్మల ఆధారం గా
3) రావి చెట్టు కొమ్మల మధ్య దేవి కి జంతుబలి
4) అమ్మతల్లి ని నూనె, ధూపం తో ప్రసన్నం
5) పశుపతి
6) వృక్షాల ఆరాధన
   - → ప్రత్యక్షంగా
   - → వాటి లో ఉండే ఆత్మలని
7) జంతు ఆరాధన
   - → పౌరాణిక
   - → సంకీర్ణ eg: Unicorn
   - → సహజ
8) అగ్నిపూజ కాలిబంగన్, లోథల్, బనావలి (వ్యక్తిగత & సాముదాయిక)
9) లింగ, యోని ఆరాధన మార్షల్ → ఉందని డేల్స్ → లేదని
10) తాయెత్తులు
11) ప్రార్థనా స్థలాలు – విగ్రహారాధన + స్నానవాటిక
12) ఇతర అంశాలు → స్వస్తిక, కమండలం, యోగ, నొసట్లో సింధూరం
13) అంతిమ సంస్కారాలు
    1) ఖననం ఉ-దక్షి, తల ఉత్తర వైపు, వెల్లకిలా
    2) దహనం కాలిబంగన్ లో గుండ్రని గుంటల్లో బూడిద పాత్రలు
    3) లోథాల్ లో స్త్రీ, పురుష జంట సమాధులు
    4) హరప్పా లో శవపేటిక గల సమాధి

హరప్పా నాగరికత వ్యవసాయ ఆధారిత నాగరికతయే

a. వ్యవసాయము : కొన్ని హరప్పన నగరాలలో బయల్పడిన ధాన్యాగారాలను బట్టి, ధాన్యాలు ప్రజల అవసరాలకు సరిపడినంత వరకే కాక, భవిష్యత్తులో ఆపత్కాలిక పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగినంత నిల్వ చేయుటకు వీలున్నంత పెద్దయెత్తున పండించేవారని స్పష్టమవుతుంది* గోధుమ, బార్లీ ముఖ్యమైన ఆహార పంటలు. వరి కూడ తెలుసు కాని అంత ఎక్కువగా పండించలేదు. (గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాలలో వరి అవశేషాలు కనబడినాయి.) ఇతర ధాన్యాలలో రాగి, కోదాన (Kodan), సాన్వ (Sanwa), జొన్న మొదలైన చిరుధాన్యాలను, బఠాణీ, చిక్కుడులను కూడ పండించేవారు. ఖర్జూరము, మరికొన్ని రకాల ధాన్యాలు, నువ్వులు, ఆవాలను కూడ పండించేవారు. మొహంజదారో వద్దను, ఇంకా ఇతర ప్రదేశాల వద్ద లభ్యమైన నూలు వస్త్రాలు ముక్కలను బట్టి, ప్రత్తిని పండించటం సింధు ప్రజలకు తెలుసని ఋజువవుతోంది.

సాధారణంగా వ్యవసాయం శీతాకాలంలోను, ఋతుపవనాల కాలంలోను వరదముంపుకు గురయ్యే నదీ పరీవాహక ప్రాంతాలలో చేపట్టేవారు. వరదకు ప్రతి సంవత్సరం సారవంతమైన ఒండ్రు మట్టి కొట్టుకు రావడంవల్ల అంతగా దున్నవలసిన అవసరం కాని, నీటిపారుదల అవసరంకాని, ఎరువులు వేయవలసిన అవసరం కాని లేకుండానే పంటలు పండించే అవకాశం ఉండేది. సింధునదిని, నైలునదిలో పోల్చినట్లు ఊహించిన వరదలు వచ్చే అవకాశం లేకపోవటమే కాక, మెసపొటేమియాలో లాగా కాలువలు తవ్విన దాఖలాలు

* [illegible]

కూడా ~~లేకపోతే~~ లేని కాలంగా సింధు ప్రజలు ప్రధానంగా
సహజమైన వరదల మీద ఆధారపడేవారని తెలుస్తుంది.
సింధునదికి అనుకూలమైన చోట అడ్డుకట్టలు
కట్టడం వల్ల వరదలు వచ్చినప్పుడు వరద మట్టంకు
[illegible] భూమిని వ్యవసాయానికి ఉపయోగించేవారు.
కాలిబంగన్ వద్ద త్రవ్వకాలలో బయల్పడిన దున్నిన
చాళ్ళు (furrows) గల భూమిని బట్టి ఆ రోజులలో
భూమిని దున్నే వారని తెలుస్తుంది. ఈ చాళ్ళు నిలువుగాను
అడ్డంగాను ఉండటాన్ని బట్టి రెండు పంటలను ఒకసారి
పండించేవారని తెలుస్తుంది. ఈ పద్ధతి ఈనాటికీ కూడా
రాజస్థాన్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ లలో రైతులు
పాటిస్తున్నారు.

భూమిని దున్నడానికి కొయ్య నాగలిని వాడి
నారని భావిస్తున్నారు. ఈ నాగలికి కొయ్యతో చేసిన,
లేదా రాతితో చేసిన కర్రుని వాడి ఉండవచ్చు.
మొహంజదారో, బనావలి వద్ద బొమ్మ మట్టి నాగలి
నమూనాలు కనుగొనబడ్డాయి. అయితే ఈ నాగలిని
మనుషులు లాగేవారా, ఎద్దులు లేదా ఇతర జంతువుల
చేత లాగించేవారా అనేది తెలియదు. పంటను
కోయుటకు రాగి కొడవళ్ళను, కొయ్య పిడిలో బిగించిన రాళ్ళ బ్లేడులను
ఉపయోగించారు.

13-4-04 పంటలలో తొలి, సింధూ నాగరికతా వైభవానికి ఆధారభూతమైన
వ్యవసాయ ఆధిక్య వ్యవస్థలో ఆహారం కోసం పండించు

జంతువుల్లు. వన్య ప్రాణులను బాగా వాడుకొనే వారని
తెలుస్తుంది. గొర్రె, మేక, ఎద్దు,
గేదె, ఏనుగు, ఒంటె, పంది, కుక్క, పిల్లి మొదలైన
జంతువులను మచ్చిక చేసుకొన్నారు. వీటి ఎముకలు
వివిధ ప్రదేశాలలో త్రవ్వకాలలో కనుగొనబడ్డాయి.
ముద్రలపై గొర్రె, మేక, గంగడోలు ఉన్న ఎద్దు, గేదె,
ఏనుగు బొమ్మలు చిత్రించబడ్డాయి. ఒంటె ఎముకలు
చాలా పెద్ద సంఖ్యలో వేరువేరు ప్రదేశాల్లో కనిపించి
నప్పటికీ, ముద్రలపై ఈ జంతువు ఎక్కడా చిత్రించ-
-బడక పోవటం విశేషం. లోథల్, సుర్కొటడ, కలిబంగన్
వంటి కొన్ని ఇతర ప్రదేశాల్లో గుర్రపు ఎముకలు లభ్యమైనాయి.
నౌషరో, లోథల్ వద్ద గుర్రాల యొక్క
చిత్రాల్లు ప్రతిమలు కనుగొనబడ్డాయి. కాని గుర్రపు
బొమ్మలు మాత్రం ముద్రలపై చిత్రించబడలేదు.
ఏది ఏమైనా హరప్పా పూర్వకాలంలోను, హరప్పా కాలంలోను
నిత్య జీవితంలో గుర్రం వాడకం గురించి
ఆధారాలున్నాయని నిర్ధారించడం సమంజసం కాదు.
సింధు ప్రజలకు తెలిసిన అడవి జంతువుల్లో జింకలు,
దుప్పులు, ఏనుగులు, ఒంటెలు, ఖడ్గమృగాలు, పులులు
మొదలైనవి ఉన్నాయి. వీటి ఎముకలు త్రవ్వకాలలో
లభ్యమైనాయి. మొహంజదారో వద్ద మొసలి (gharial) ఎముకలు
కూడా లభ్యమైనాయి. ఈ వారికి తెలిసిన వన్యజంతువుల్లు,

పనిముట్లతో కుండలు, ఉంగరాలు, గాజులు, పూసలు,
పెంపుడు కోడి, పిల్లి ఉన్నాయి. కోళ్లను కూడా పెంచేవారని
తెలుస్తుంది. ఫైయన్స్ (faience) (ఒక రకమైన
గాజు) తో చేసిన బొమ్మ ఒకటి లభ్యమైంది.
సింధు ప్రజలకు చేపల వేట కూడా తెలుసు. వివిధ రకాల
చేపల ఎముకలు, పరికరాలు. fish-hooks లభ్యమైనాయి / లభించాయి.

ఇటుక పరిశ్రమ: హరప్పా ప్రజలు, స్థిరమైన కాలువలు గాని,
కాల్చిన ఇటుకలు గాని ఒక విధమైన (~~పలకలను~~) పలకలను
తలుపులను ఉపయోగించారు. దీనిని బట్టి ఇల్లు కట్టుకొనే
వారు ఎవరి ఇటుకలను వారే తయారు చేసుకొనేవారు,
ఇటుక తయారీ పరిశ్రమ పెద్దఎత్తున బాగా
జరిగేదని తెలుస్తుంది. ఇటుక ముఖ్యమైన చేతివృత్తి
(craft). మొహంజదారో వద్ద ఇటుక బట్టీ ఒకటి
బయల్పడినది. వివిధ రకాల భవన నిర్మాణానికి
ఇటుకలు తయారుచేసే ~~~~ నిపుణులైన
ఒక తరహా మేస్త్రీలు (masons) ఉండేవారని భావిస్తున్నారు.

వస్త్ర పరిశ్రమ: కదురులు (spindles), ~~~~ రాట్నాలు (spindle whorls), నూలు వస్త్రాల
ముక్కలు దొరకటాన్ని బట్టి ~~~~ వడకటం, నేయటం
హరప్పా ప్రజలకు తెలుసునని అర్థం అవుతుంది.

~~~~ తయారు కష్టమైన ఒక రకమైన గాజులను
(faience), చౌకగా ఉండే మట్టితో తయారు
చేసి ఉండటాన్ని బట్టి ధనికులు, పేదవారు నూలు ~~వస్త్రాలు~~
వస్త్రాలు ధరిస్తూ ఉండేవారని తెలుస్తుంది. పత్తి, ఉన్ని ఈ
పరిశ్రమలో వాడేవారు. * అంటే ఆనాటి ప్రజలను అర్థం చేసుకోవడానికి

* మొహంజదారో వద్ద ఒక నూలు బట్ట ముక్క లభ్యమైంది. ఈ నూలు బట్ట ఒక రకమైన ఎర్ర రంగు (?)
(1) అర్థం చేసుకో...
~~~~

తెలుసు. అద్భుతం ఉన్నట్టు సింధు లోయ ప్రదేశాల్లో బయల్పడిన

పాటరీ: పాటరీ ఒక ఉన్నతమైన సంక్రమ. హరప్పా ప్రజలు కుమ్మరి చక్రం సాయంతో ~~చేసిన~~ పాటరీ చేసేవారు. చేతితో పాటరీ చేయడం అరుదు. హరప్పా పాటరీ వివిధ రకాలు - సాదా, పెయింట్ వేసినవి, బొమ్మలు వేసినవి. హరప్పా పాటరీలో బెలూచిస్థాన్ లోని పింగాణీ వంటి తయారీ, సింధు నది లోయ ప్రాంతం మట్టిపాత్రల తయారీ రెండూ కనిపిస్తాయి. మెరిసే ఎర్రని రంగు పై నలుపు రంగులో అందంగా పెయింటింగ్ వేసేవారు.

పెయింటింగ్ లో అలంకరణలో ~~[illegible]~~ అద్భుతంగా గీసిన గీతలు. ఆకులు (లతలు), పొలుసులు, chequers( ), lattice work( ), రావి చెట్లు, రావి చెట్టు కనిపిస్తాయి. పక్షులు, చేపలు, జంతువులు కూడ చిత్రించబడ్డాయి. పాటరీలో స్టాండులు (పీఠములు), గిన్నెలు, (పాత్రలు), స్థూపాకార పాత్రలు తక్కువగా, మరింతైన ఆకారాల్లో ఉన్నాయి. సింధు నాగరికత వివిధ ప్రదేశాల్లో ని పాటరీలో ని వివిధ ఆకారాలలో, పెయింటింగ్ లో కనిపించే ఏకరూపత (uniformity) ఆశ్చర్యం కల్గిస్తుంది. దీన్ని వివరించడం కష్టం. వేలాది మైళ్ల ప్రాంతంలో ఇట్టి ఏకరూపత ఎలా సాధ్యం అయింది అనేది అర్థం కావడం లేదు. అయితే గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాలలో హరప్పన్ పాటరీ తో పాటు ఇతర రకాల పాటరీ కూడ తయారు చేయబడేది.

లోహపరిశ్రమ: హరప్పా నాగరికత కంచు యుగానికి చెందినది (అయినప్పటికి ఎక్కువగా టిన కలుపని, రాగి మాత్రమే ఎక్కువగా artefacts (తయారు చేయుటానికి వాడబడింది. కంచు తయారీకి రాగిలో టిన్ చాల (అరుదుగా మాత్రమే వాడబడింది. పనిముట్లు, ఆయుధాలు చాల సాదాసీదాగా ఉండేవి. వీటిలో చప్పటి గొడ్డళ్ళు (flat-axes), ఉలులు (chisels), బాణపు మొనలు (arrow-heads), బల్లెములు (అంచులు, కత్తులు, రంపములు, కొడవళ్ళు, బాకులు చేప కొక్కెలు (fish hooks) మొదలైనవి ముఖ్యమైనవి. వారు రాగిలోను, కంచులోను పాత్రలను కూడ తయారు చేసేవారు. సీసం (lead) ను ఉపయోగించు చిన్న పెట్టెలు, లోలకులు తయారు చేశారు. చెప్పుకోదగినంత పనితనములో బంగారము, వెండి (ఆభరణములు కూడ తయారు చేసేవారు. బంగారు వస్తువులలో పూసలు, చెవులకు ఆభరణములు, గాజులు, రక్షలు, పతకముల వంటి ఆభరణములు, ఇతర చిన్న ఆభరణములు ఉన్నవి. హరప్పా కాలము నాటి బంగారము తేలికరంగులో ఉండి, ఎక్కువ వెండితో కూడి ఉండేది. లోహ మిశ్రమాన్ని (alloy) బట్టి బంగారము దక్షిణ భారతము నుండి వచ్చి ఉండవచ్చునని భావిస్తున్నారు. వెండి వస్తువులు ఎక్కువగా లభించలేదు. బంగారము (అరుదుగా వాడబడింది. వెండితో పెద్ద పాత్రలు, ఇతర వస్తువులు చేయబడినాయి.

రాతి పరిశ్రమలు: హరప్పా (ప్రజలు chert blades తో చేసిన పనిముట్లను ఉపయోగించినట్లు తెలుస్తుంది. ...

(4) రాతి పరిశ్రమలు నూలు కలప పనులు కుమ్మరపని 14.4.04

Chert blades ప్రాంతీయ సంస్కృతులలో ఉండేవి.

2. పూసల తయారీ: పూసల తయారీ హరప్పా ప్రజలకు అత్యంత ముఖ్యమైన పని. ఈ పనిలో చెప్పుకోదగినంత పెద్ద సంఖ్యలో మొహెంజదారో, చాన్హుదారో, లోథాల్ నగరాలలో ప్రజలు నిమగ్నమైనారు. విభిన్న రకాలైన విలువైన రాళ్ళు ఉదా: కార్నీలియన్ (carnelian), Lapis Lazuli, అగేట్ (Agate), జాస్పర్ (Jasper) మొదలైన వాటిని పూసల తయారీ కోసం ఉపయో-గించేవారు. వివిధ రకమైన రాళ్ళకి నిపుణులైన పూసల పనివారు వేరువేరుగా ఉండే ప్రత్యేకం ఉండేది భావించబడింది. చేసా ఆకారంలో 10 సెం.మీ. పొడవు

Art గల కార్నీలియన్ పూసలు సింధు ప్రజల హస్తకళా నైపుణ్యానికి నిదర్శనం. అంతేకాక బంగారం, వెండి, మట్టి, గవ్వలు, రంగురాళ్లలో పూసలు తయారు చేసేవారు.

3. స్టియటైట్ (Steatite) (ఒక రకమైన మెత్తని రాయి) ని ఉపయోగించి పెద్ద రకాల వస్తువులు ఉదా: ముద్రలు (seals), పూసలు, ముంజేతి కంకణాలు, గుండీలు, పాత్రలు మొ|| తయారుచేసేవారు. దీనితో పాటు ఫయన్స్ (faience) ఒక రకమైన గాజు ను తయారు చేయడంలో స్టియటైట్ ను ఉపయోగించడం ప్రత్యేకించి పేర్కొన-దగినది. faience ను ఉపయోగించి పూసలు, గాజులు (గాజులు), సీలింగ్స్ (sealings), చిన్న సైజు జంతువుల బొమ్మలు తయారుచేసేవారు.

(4) 2500 పైగా ముద్రలు దొరికాయి. ఇవి ముఖ్యంగా చతురస్రాకార స్టియటైట్ లో, కొంత వరకు ఇతర వస్తువుల్లో తయారు

చేయబడ్డాయి. (ఇవి ~~...~~ ప్రత్యేకంగా ఎక్కువగా ఒక జంతువును చిత్రించబడి ఉంది — యూనికార్న్ బుల్ (unicorn bull), ఏనుగు, ఖడ్గమృగం మొదలైనవి. (అయితే కొన్ని ముద్రల పై చెట్లు, సగం మనిషి బొమ్మలు, మనిషి బొమ్మలు, ఇంకా కొన్ని సందర్భాలలో త్రిముఖ [illegible] ఉన్న వ్యక్తుల బొమ్మలు చిత్రీకరించబడ్డాయి.

(5) గవ్వలతో వస్తువులు: గవ్వలు (shell) తో పని చేయటం కూడా ఇక్కడ వర్థిల్లిన పరిశ్రమలలో ఒకటి. సముద్ర-తీర ప్రాంతాలలో ఉన్న ప్రదేశాలలో గల పనివారు (artisans) గవ్వలతో చేసిన ఆభరణాలు ~~[illegible]~~ (pendents), ఉంగరాలు, మణికట్టు కంకణాలు, పూసలు మొదలైనవి తయారుచేసేవారు. ఇంతేకాక పాత్రలు, ~~[illegible]~~, గరిటెలు, పావులు (gamesmen) వంటి ఇతర వస్తువులు కూడా ~~[illegible]~~ తయారు చేసేవారు. *

(6) ఆటవస్తువులు తయారు చేయడం కూడా ఒక ముఖ్య పరిశ్రమ. ఆటవస్తువుల తయారీకి చాన్హుదారో కేంద్రంగా విలసిల్లింది. బంకమట్టితో ~~[illegible]~~ పురుష, స్త్రీ బొమ్మలు, జంతువుల బొమ్మలు, ఈలలు (whistles), పాచికలు, చక్రాల బండ్లు మొదలైనవి చేసేవారు.

(7) దంతంతో వస్తువులు చేసే ~~[illegible]~~ పరిశ్రమ కూడా ఉంది. దంతంతో చేసిన వస్తువులు కొన్ని లభ్యమైనాయి. (మరి ఎక్కువగా ~~[illegible]~~ [illegible])

* బెలూచిస్తాన్ లోని లాస్ బేలా (Las Bela) జిల్లా బాలాకోట్ (Balakot) మరియు [illegible] గవ్వల పరిశ్రమ కేంద్రాలుగా [illegible]

8. కార్యాలతో ప్రజాక లు ఆర్థికమైన పనులు చేసిన పంచలులు, వారి హస్తకళల నైపుణ్యాలు విస్తృతంగా తెలుస్తాయి.

1) వ్యవసాయం
   - మిగులు
   - గోధుమ, బార్లీ
   - నవాజ, కృత్రిమ వరదలు
   - నిలువు-అడ్డం దున్నిన చాళ్లు
   - కొయ్య నాగలి
   - రాగి కొడవలి

2) చేపలు పట్టడం

3) ఇటుక పరిశ్రమ

4) వస్త్ర

5) మృణ్మయ పాత్రలు
   - చక్రం మీద ↑ చేతితో ↓
   - ఆకారం, డిజైన్ ఏకరూపత

6) లోహం
   - కాంస్యయుగం అయినా రాగి ↑
   - ఆయుధాలు సాదాసీదాగా
   - బంగారం లేక వెండి ఎక్క

7) పూసల తయారీ
   బం, వెం, మట్టి, విలువైన రాళ్లు, గవ్వలు, గుజ్జు, స్టియటైట్

8) గవ్వలతో బ్రాస్లెట్లు చేస్తా

9) ఆటవస్తువులు - చేస్తా

10) దంతం తో

11) కొయ్యలతో

19.4.04 వర్తక వాణిజ్యాలు:

ఈ answer సరిగా లేదు.

Q: Discuss the pattern of trade during the Indus valley Civilization. How far did it affect the nature of contemporary settlements in the Indian sub continent?

1. వర్తక సంబంధాల విస్తృతి : హరప్పా నాగరికత విస్తరించిన మేరకు అన్ని ప్రాంతాల మధ్య వర్తక సంబంధాలు ఉన్నట్లు విశ్వసించబడింది. హరప్పా నాగరికత విస్తరించిన ~~[illegible]~~ ~~[illegible]~~ హరప్పా జనావాసాల మధ్య ఆహారోత్పత్తి, పనిముట్ల తయారీ, వివిధ సంబంధమైన, వర్తక వ్యాపారాలు, ఆ వస్తువుల ఉత్పత్తి

మొ॥ నాగరికతలను సమన్వయపరిచాయి. వీరికి అవసరమైన ధాన్యాల సరఫరా చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల ~~[illegible]~~ అధిక ఉత్పత్తి నుంచి లభించేది. నగరాలు, పట్టణాలు చాలా వరకు, లేదా అన్నివిధాలా కేంద్రాలుగా విలసిల్లి వీటిలోని సంపదను ఆకర్షించాయి. పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి పన్నులు, కప్పాలు, బహుమానాలు, లేదా వస్తువుల రూపాల్లో నగరాలకు సంపద ప్రవహించేది. హరప్పా నాగరికత సమాజంలో ఈ సంపద, పట్టణ సమాజంలోని బలమైన వర్గాల చే నియంత్రించబడేది. అది సమాజంలో ~~[illegible]~~, ~~[illegible]~~ నగరాలు, పట్టణాలలోని

సంపన్న వర్గాలు, ఈ మంచి స్థాయిలో ఉన్న స్థలాల
విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. సమాజంలో వారి
ఉన్నత స్థితి, వారు నిర్మించిన పెద్ద భవనాల ద్వారా, వారు
సంపాదించిన విలాస వస్తువుల (తమ ప్రాంతంలో దొరకని)
ద్వారా వెల్లడి అవుతోంది. ఇదే [illegible]
ఇలా [illegible] సంపన్న వర్గాలు ఉన్నత వర్గాల
అవసరాల నిమిత్తం, నగరాలు వర్ధిల్లిన నగరాలు
సుదూర ప్రాంతాలతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నాయి.

ఆఫ్ఘనిస్తాన్ లోని షార్టుఘై (Shortughai),
గుజరాత్ లోని భగత్రావ్ (Bhagatrav) వంటి సుదూర
ప్రాంతాలలో వెలసిన అవుట్-పోస్ట్ (out post)లు
ఉండటానికి కారణం, భిన్న ప్రాంతాలు ఆర్థిక
పరంగా పరస్పరం ఆధారపడటం, వర్తక సంబంధాలు
కలిగి ఉండటమే కారణమని చెప్పవచ్చు. మారిన
వనరులైన వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు,
కలప మొదలైన వాటిని నగరాలలోనికి
తెచ్చుకోవడం కోసం వర్తక మార్గాలు (trade routes)
ఏర్పాటు చేసుకున్నారు. సారవంతమైన సింధూ-
-హక్రా (Indus-Hakra) మైదానాలలో అభివృద్ధి చెందిన
హరప్పా నాగరిక ప్రజలు విలాస వస్తువుల కోసం ఇరాన్-
ఇరాక్ ప్రాంతాలపై ఆధారపడటం వల్ల అప్పటి [illegible] మధ్య
ఆసియా, ఆఫ్ఘనిస్తాన్ లతో ఉన్న సంబంధాలు ఇంకా
మెరుగైనాయి. [illegible] గుజరాత్ లోని
గంగా మైదానంలోని ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారు.

20-4-04 polling date for 14th Lok Sabha

అంతర: ప్రాంత సంబంధాలు (intra-regional contacts)

నగర, పట్టణ కేంద్రాలు ఆహారంకోసం గ్రామీణ ప్రాంతాలపై ఆధారపడి వుండేవి. పెద్ద పెద్ద ధాన్యాగారాలు తవ్వబడటం వల్ల చాలా ప్రత్యేక గ్రామీణ ప్రాంతాలనుండి ఆహారధాన్యాల సేకరణ ~~జరిగేదని తెలుస్తుంది~~ జరిగి నిల్వ వుంచబడేదని తెలుస్తుంది. అయితే పట్టణ కేంద్రాలు స్థానికంగా లభ్యం కాని వివిధరకాల వస్తువులను సేకరించి వాటిని పరిసర గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేసేవారు. అట్టి వస్తువులలో రాగి పనిముట్లు ఒకటి. అన్ని హరప్పా పట్టణాలు, గ్రామాలలో ఉండే ప్రజలు సమానంగా ప్రత్యేకించి పనిముట్లు రాతి బ్లేడులను ఉపయోగించారు. ఈ బ్లేడులు చాలా నాణ్యమైన రాతితో చేయబడినవి. ఇటువంటి రాయి అన్నిచోట్లా దొరకదు. సింధులోని సుక్కూర్ (Sukkur) ప్రాంతం నుండి ఈ రాయి తేబడినది. హరప్పా నాగరికత ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు రాజస్థాన్లో ఖేత్రి వంటి ప్రాంతాల్లోని ప్రజలు దూర ప్రాంతాలనుంచి తెప్పించబడిన రాగి పనిముట్లను ఉపయోగించేవారు. హరప్పా నాగరికత క్షీణించడం ప్రారంభించిన పిదప ఈ వ్యాపారాలు

ప్రజలు స్థానికంగా లభ్యమయ్యే రాయిని [illegible]
ఉపయోగించారు. ఇటువంటి వస్తువులతో రాగి,
తగరపు వస్తువులు కూడ దొరుకుతున్నాయి. రాగి
కేవలం కొన్ని ప్రదేశాల్లో మాత్రమే లభ్యమవుతుంది.
అయితే [illegible] హరప్పా నాగరికత ప్రదేశాల్లో
వర్తక రాగి, తగరపు పనిముట్లు లభ్యమవుతాయి.
[illegible] ప్రదేశాల్లో దొరికిన ఈ పనిముట్లు
లోహాలతో ఒక్కసారి [illegible] తగ్గుతున్నది.
దీనిని బట్టి ఇక్కడి పనిముట్లు ఉత్పత్తి, [illegible]
కేంద్రీకృతంగా నిర్మాణాలు లేనుకొని అలాలు
చేసే వ్యవస్థలు ఉండేవని తెలుస్తుంది. నగరాల
పట్టణాలలో ఉండే పాలకులుగాని లేదా
వర్తకులు గాని ఇట్టి వ్యవస్థలు ఉండవచ్చు.
ఇంతేకాక చిన్న పెద్ద హరప్పా
ఆవాసాలలో బంగారం, వెండి, వస్తువులు,
పెద్ద రకాలు విలువైన రాళ్ల వస్తువులు
లభ్యమైనాయి. ఈ విలువైన లోహాలు, రాళ్లు
నగరాలలోని పాలకుల కోసం లేక వర్తకుల కోసం
సేకరించబడేవి. పట్టణ నాగరికత వృద్ధి
చెందినట్లు ఈ, వర్తకం విస్తృత పరిణామం
బాగా అభివృద్ధి చెందడమే కాక, వర్తకం వ్యవస్థ

కూడ సంబంధించినది. మొహెంజదారో వంటి ప్రదేశాల్లో పూసల తయారీ భారీ ఎత్తున జరిగినట్లు ఆధారాలున్నాయి. ఈ ఉత్పత్తులు పశ్చిమాసియా, ఈజిప్ట్ ఉర్ శ్మశానవాటికలలో లభ్యమైనాయి. హరప్పా నాగరికతకు చెందిన ప్రధాన కేంద్రాలలో జరిగే కార్యకలాపాలు కొన్ని దిగువ పేర్కొనబడ్డాయి.

1) బెలూచిస్థాన్ లోనున్న బాలకోట్ (Balakot), సింధ్‌లోని చాన్హుదారో లు గవ్వల పనికి, గాజుల తయారీకి కేంద్రాలుగా ఉండేవి

2) లోథల్, చాన్హుదారో లు కార్నీలియన్, పగడాల పూసలను ఉత్పత్తి చేసేవి.

3) చాన్హుదారో లో లభించిన పూర్తిగా తయారు కాని లాపిస్ లజులి (lapis lazuli) పూసల వలన, హరప్పా ప్రజలు విలువైన రత్నాలను ఈ సుదూర ప్రాంతాలనుండి దిగుమతి చేసుకొని, వాటిపై పని చేసి తయారీ ఉత్పత్తులను అమ్మేవారని తెలుస్తుంది.

4) రాతి పనివారు, పాటర్స్, రాగి, కంచు పనివారు, ఏనుగుదంతాలు తయారు చేసేవారు, సీళ్లు (ముద్రలు) చేసేవారు. పూసల తయారీవారు మొదలగు వివిధ తరగతుల హస్తకళాకారుల వారి పెద్ద సంఖ్యలో మొహెంజదారో లో ఉండేవారని ఆధారాలు లభ్యమైనాయి.

లోహపు ముడి పదార్థాలు లభ్యత ప్రదేశాలు:

1. రాగి రాజస్థాన్‌లోని ఖేత్రి (Khetri) గనుల నుండి లభ్యమయ్యేది. జోధ్‌పూర్, బాగోర్ (Bagor), గణేశ్వర్ (Ganeshwar) మొదలైన మధ్య రాజస్థాన ఆవాసాల నుండి (ఇవి హరప్పా నాగరికులకు సమకాలీనమైనవి) బహుశా రాగి ఖనిజం హరప్పా ప్రజలకు సరఫరా అయ్యేది. గణేశ్వర్ వద్ద నాలుగు వందలకు పైగా రాగి బాణపు మొనలు, 50 చేప పట్టే కొక్కేలు, 50 రాగి గొడ్డళ్లు లభ్యమైనాయి. కాని ఈ ఆవాసాలలోని ప్రజలకు ఇంకా సంచార పశుపోషణ, వేట జీవనాధారంగా ఉంది. వీరు హరప్పా నాగరికతచే ప్రభావితులైనట్లు కన్పించదు. పురావస్తు శాస్త్రవేత్తలు పట్టణ నాగరికులు హరప్పా ప్రజలు, రాగి పనిముట్లను పశుపోషణ, వేట ప్రధాన వృత్తిగా గల ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటూ ఉండేవారని భావించారు. ఈ రెండు రకాల ప్రజల మధ్య సంబంధాలు ఎలా ఉండేవో మనకు తెలియదు. బహుశా ఈ సంబంధాలు పరోక్షంగా ఉండేవేమో. హరప్పా ప్రజలు తమ రాగి అవసరాల కోసం ఇంకా మరెన్నో బెలూచిస్థాన, వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ లపైన కూడ ఆధారపడి ఉండేవారు.

2. బంగారం కర్ణాటకలోని కోలార్ బంగారు గనుల నుండి, కాశ్మీరు నుండి పొందేవారు. ఈ ప్రాంతంలో హరప్పా ప్రజలకు సమకాలీనంగా ఉన్న కొన్ని కొత్త రాతియుగానికి చెందిన ఆవాసాలు బయల్పడినాయి.

బంగారాన్ని శుద్ధి చేయడం (gold washing)

రాజస్థానలోని జైపూర్, సిరోహి (Sirohi), పంజాబులోని హజారా, కాంగ్రా and ఝంగ్ (Jhang), కాబూల్, సింధు నదుల వెంబడి ప్రాంతాలలో ఉన్నట్లు ఆధారాలు లభ్యమైనాయి.

వెండి ఆఫ్ఘనిస్థాన్, ఇరానలనుండి వచ్చేది. బహుశా సింధు వర్తకులు తమ సరకులని మెసపటోమియా వర్తకుల వెండికి మార్పిడి చేసుకుని ఉండవచ్చు.

4. సీసము (lead) కాశ్మీరు లేదా రాజస్థాన్ నుండి వచ్చి ఉండవచ్చు. పంజాబ్, బెలూచిస్థానలో కూడ దొరికేది అయ్యి ఉండవచ్చు.

5. లాపిస్ లజూలి (lapis-lazuli) అనే విలువైన రాయి ఉత్తర ఆఫ్ఘనిస్థానలోని బదక్షన్ (Badakshan) వద్ద మాత్రమే లభ్యమయ్యేది. షోర్టుఘై (Shortughai) అల్టిన్-డెపె (Altyn-Depe) లవద్ద బయల్పడిన హరప్పా ఆవాసాలు, హరప్పా ప్రజలు ఇక్కడ ఉనికి కేంద్రాలను వెతికి తెచ్చారని చెప్పవచ్చును ముఖ్యంగా. అన్నిటికీ మించి ⊛

6. టర్కోయిస్ (Turquoise), జేడ్ (Jade) సెంట్రల్ ఆసియా నుండి తెచ్చినవి లభ్యమయ్యేవి.

7. అగేట్ (agate), చాల్సిడొని (Chalcedony),

కార్నీలియన్ (carnelian) సౌరాష్ట్ర, పశ్చిమ భారత్ ప్రాంతాల నుండి వచ్చేవి.

8. హరప్పా ప్రజలు బాగా ప్రాముఖ్యం పొందిన సముద్రపు గవ్వలు (sea-shells), బాలాకోట్ సముద్ర తీరము, పశ్చిమ భారత తీరాలనుండి వచ్చేవి.

9. జమ్మూ ప్రాంతంలో లభ్యమయ్యే చలువ రాతి, చీనాబ్ నది మార్గం ద్వారా సింధూలోయ మధ్య ప్రాంతానికి చేరవేయబడేది.

ψ వర్తకులు, వర్తకాల మధ్య వస్తు మార్పిడిగా కాక, పాలకుల చేత నిర్వహించబడే వాణిజ్య కలాపంగా భావన ఉన్నది. ఎందుకంటే 500 కి.మీ. పైగా కల దూర ప్రాంతాల వద్ద ప్రజలు వలసను విస్తృతం చేసి వర్తకం చేయటం [illegible] వర్తులంతైతే సాధ్యం కాదు.

హరప్పా పాలకులే సుదూర ప్రాంతాలలో ఉండే వనరులపై ప్రత్యేక నియంత్రణ కోసం ప్రణాళిక చేసే వాళ్ళు.

10. చర్ట్ బ్లేడులు (chert blades) సింధూలోని రోహ్రీ కొండలు (Rohri hills) నుండి వచ్చేవి

11. అమెథిస్ట్ (amethyst) మహారాష్ట్ర నుంచి వచ్చేది.

మార్పిడి వ్యవస్థ : భారత ఉపఖండంలోని ప్రాంతాలలోను, ఉపఖండం బయటి ప్రాంతాలలోను హరప్పా ప్రజలు విస్తృత స్థాయిలో వర్తక సంబంధాలు ఏర్పాటు చేశారు. అయితే హరప్పా ప్రజలకు, హరప్పేతర ప్రజలకు మధ్య ఉండే మార్పిడి విధానము మనకు తెలియదు. ఆ రోజుల్లో దేశంలోని ఎక్కువ ప్రాంతాలలో వేట-సేకరణ జీవనాధారంగా గల ప్రజలు నివసించేవారు. కాని ఇతర ప్రాంతాలలో పశుపోషణపై ఆధారపడిన సంచార జీవనం చేసే ప్రజలుండేవారు. ఇంకా కొన్ని ప్రాంతాలలో ప్రథమ దశలో వ్యవసాయం చేసే ప్రజలుండేవారు. వీరితో పోల్చినట్లయితే హరప్పా ప్రజలు వ్యవసాయంలో ప్రగతి సాధించిన స్థితిలో ఉన్నారు. వేట-సేకరణ జీవనాధారంగా గల ప్రజలు ఉన్న ప్రాంతాలు, లేదా ఇతర ప్రాంతాలలో ఉన్న ఖనిజవనరులను అందుబాటులోనికి తెచ్చుకోవటానికి సింధు ప్రజలు ఏం చేశారో అనేది ప్రశ్నగా మిగులుతుంది. కొన్ని సందర్భాలలో హరప్పా ప్రజలు, అట్టి ప్రాంతాలలో వారి ఆవాసాలను ఏర్పాటు చేసుకొని ఆ వనరులను అందుబాటులోనికి తెచ్చుకున్నారు. ఉదాహరణకు ఆఫ్ఘనిస్థానులోని బదక్షాన్ వద్దగల షార్టుఘై ఆవాసం లాపిస్-లజూలి అనే విలువైన రాయికోసం ఏర్పాటుచేసుకోబడింది.

అయితే ఇలా సందర్భాలలో ఇది సాధ్యంకాదు. బహుశ
హరప్పా ప్రజలు, ఇతర ప్రాంతాల ప్రజలకు
వారు అలవాటైనవిగా భావించే వస్తువులను ఇచ్చేవారు.
అటువంటి పరిస్థితులలో ఈ వస్తుమార్పిడి (
నియమం తప్పకుండా జరుగుతుండనక్కరలేదు (regularగా).
బహుశా అది సీజనవారీగా జరిగే సమావేశాల వలసలలోను,
పెద్ద సమావేశాలలోను జరుగుతూ ఉండేదని
భావించవచ్చు. హరప్పా ప్రజలు తమ వర్తకులను
అలా జరిగే సీజనవారీ సమావేశాలకు పంపుతూ
ఉండేవారు. పశుపోషణపై ఆధారపడ్డ సంచార
జీవనులు ఈ వలసల ద్వారా దూరప్రాంతాలనుండి
సరకులను తీసుకొచ్చేవారు. ఇటువంటి
వస్తుమార్పిడులకు, ఇండియాలో ఇటీవలి కాలపు
ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా-
-నప్పటికీ, హరప్పా ప్రజల వస్తుమార్పిడి
విధానం గురించి మనకు అంతగా తెలియదు.

హరప్పాపట్టణాల వర్తక మార్పిడి విధానము:

హరప్పా ప్రజలు తమ మధ్య జరిగే వర్తకము,
మార్పిడిని క్రమబద్ధీకరించటం కోసం
నిర్దిష్టమైన ప్రమాణాలు చేశారు. చాలా
దూరప్రాంతాలలో ఉన్న హరప్పా ప్రజల ఆవాసాలవద్ద
కూడ ఏకరీతిగా ఉన్న తూనికలు, కొలతల
పద్ధతి అమలు జరిగినట్లు తెలుస్తున్నది.
తూనికలు తూలలు ద్విగుణీకృతమౌతూ

ప్రమాణాలు. ఉదా: 1, 2, 4, 8, ... నుండి 64 వరకు.
బరువులు 160 నుండి 16 రెట్లుగా గుణకాలుగా
పెరుగుతూ ప్రమాణాలు. ఉదా: 320, 640,
1600, 6400 (1600×4), 8000 (1600×5),
1,28,000 (16000×8). ఈ తూనికలు చర్ట్
(chert), సున్నపురాయి, జాస్పర్, అగేట్, స్లేట్
మొదలైన వాటితో చేయబడి, సాధారణంగా ఘనాకారంలో
ఉన్నాయి. కొలతకు వాడిన ప్రమాణం అడుగు
(foot) యూనిట్ చెంది 37.6 సెం.మీ. పొడవుగా
గాని, క్యూబిట్ యూనిట్‌కు చెంది 51.8 సెం.మీ.
నుండి 53.6 సెం. పొడవు కలిగి ఉంది. దేశం మొత్తం
ఏకరీతి తూనికలు, కొలతలు ఉండటంవల్ల,
కేంద్రీకృత అధికార వ్యవస్థ హరప్పా ప్రజల
మధ్య జరిగే వాణిజ్యాన్ని క్రమబద్ధీకరించడానికి
ప్రయత్నించిందని భావించవచ్చు.
హరప్పేతర ప్రజలతో వ్యాపారానికి కూడా ఈ
తూనికల కొలతల విధానమే అమలు
పరచబడి ఉండవచ్చు.

హరప్పా స్థావరాలలో చాలా పెద్దసంఖ్యలో
సీళ్లు, సీలింగ్స్ (seals and sealings)
లభ్యమైనాయి. ఈ సీళ్లు, సీలింగ్స్, దూర
ప్రాంతాలకు పంపే సరకుల నాణ్యతకు
గ్యారంటీని సూచించే ముద్రలుగా వాడబడినాయి.

సీల్స్ వర్తకంలో వాడబడినాయి అని, ...
వారాలు, శిలా శాసనాలు కొరకు వాడిన వారి ...
స్పష్టపరుస్తున్నాయి. ఈ సీలింగ్స్ వర్తకంలోను
పంపే ప్యాకింగులకు అంటించబడి వుండేవి.
లోహిత వర్ణం, గోధుమలతో చెక్క సీలింగ్స్
దొరికాయి. వినిమయం చేసుకున్న వస్తువుల
ప్యాకెట్లు, తెరచిన తరువాత ఈ సీలింగ్స్‌ను
ప్రక్కన పడవైచి వుంటారు. సీల్స్‌కు
బరవైన వద్ద, చెట్టు బొమ్మ గాని, ఏదో ఒక జంతువు
చిత్రతరణా గాని కనిపించాయి. బొమ్మపైన హరప్పా
ప్రజలు వాడిన లిపికి సంబంధించిన చిత్రసంజ్ఞలు
కనిపించాయి. వీటిని వర్తకులు సరుకుల రవాణా
జరిపే తరుణ సరుకుల మీద ముద్రవేయడానికి
వీటిని ఉపయోగించి ఉండవచ్చు.

20.4.84

పర్షియన్ గల్ఫ్, మెసపొటేమియాలతో వర్తకం:

హరప్పా ప్రజలకు పర్షియన్ గల్ఫ్ ప్రాంతాలతోను, మెసపొటేమియాలోని నగరాలతోను వర్తక సంబంధాలుండేవి. ఇందుకు పురావస్తు ఆధారాలు, సాహిత్య ఆధారాలు లభ్యమైనాయి.

పురావస్తు ఆధారాలు: హరప్పా నాగరికతకు చెందిన ముద్రలు లేదా హరప్పా శైలిలో ఉన్న ముద్రలు దాదాపు రెండు డజన్లు, మెసపొటేమియా నగరాలైన సుసా (Susa), ఉర్ (Ur), నిప్పూర్ (Nippur), (Kish) కిష్ మొదలైన చోట్ల లభ్యమైనాయి. ఉమ్మా (Umma) అనే ఇరాక్ నగరంలో సింధూలోయకు చెందిన సీలింగ్ ఒకటి కనుగొనబడింది. దీనిబట్టి సింధూలోయ నుండి కొన్ని వస్తువులు ఉమ్మా దిగుమతి చేసుకుందని తెలుస్తుంది.

మెసపొటేమియాకు చెందిన నగరాలైన ఉర్, నిప్పూర్, టెల్ అస్మార్ (Tell Asmar) మొదలైన చోట్ల సింధూ ప్రాంతం నుండి దిగుమతి చేసుకున్నవి అనేక వస్తువులు కనిపించాయి. ఉదా: పూసలు, సిరామిక్స్ (ceramics), ముత్యపు చిప్పలు, ఎముకలతో తయారు చేసిన వస్తువులు, టెర్రాకోట విగ్రహాలు, ప్రత్యేకించి భారతదేశంలో తయారైన మట్టి పెండాల ఆకృతులు

ఉండే వస్తువులు, సింధు లోయ కి సంబంధించిన ప్రాచీన
చాన హరప్పా కి సంబంధించిన ముద్రలు (పశువు, ఎద్దు,
వలయాలు ~~....~~ డిజైనలు కలవి) లాంటి పోలిన ముద్రలు
మెసపొటేమియాలో కిష్ (Kish) అనే ప్రాంతంలో
త్రవ్వబడ్డాయి. పర్షియన్ గల్ఫ్, మెసపొటేమియా
సైట్స్ లలో హరప్పా పూసలు లభ్యమైనాయి.

అయితే మెసపొటేమియా నుండి చెందిన
వస్తువులు హరప్పా పట్టణాల్లో దొరికినవి మాత్రం
అతి స్వల్పం. మొహెంజదారోలో మెసపొటేమియా
నాగరికతను పోలిన మూడు స్థూపాకారపు ముద్రలు దొరికాయి.
లోథల్ లో గుండ్రటి వలయాకారపు ముద్ర దొరికింది.
త్రవ్వబడింది. బహ్రైయిన్ ద్వీప వద్ద త్రవ్వకాల్లో
ఇలాంటి సీళ్లు బయల్పడ్డాయి. ఇవి పర్షియన్ గల్ఫ్
ప్రాంతానికి చెందిన సీళ్లు. లోథల్ వద్ద రేవు
ఆ కాలంలో ఉన్న రాతిముద్రలు బయల్పడినాయి.
సుమారుగా, పర్షియన్ గల్ఫ్ ద్వీపాల్లోను ఇలాంటి
రాతిముద్రలు త్రవ్వబడ్డాయి. ~~....~~ ఎక్కువగా లభ్యమైన
వస్తువులను బట్టి కొందరు పండితులు
మెసపొటేమియా, సింధులోయ ల మధ్య ప్రత్యక్ష
వర్తకం ఉండని చెప్పటానికి వీలులేదని అభిప్రాయ
పడ్డారు. హరప్పా ప్రజలు పర్షియన్ గల్ఫ్
ప్రాంతానికి తమ సరకులను తీసుకొని వెళ్తే,
ఆ ప్రదేశం కొంత భాగం, బహ్రైయిన్ వంటి ద్వీపాలు
గల వర్తకులు చే మెసపొటేమియా పట్టణాలకు

రవాణా చేయబడేవి అని భావిస్తున్నారు.

సాహిత్య ఆధారాలు: మెసపుటేమియా నుంచి లభ్యమైన కొన్ని పురాతన వ్రాతలవల్ల ఆ ప్రాంతానికి, హరప్పా నాగరికతతో వర్తక సంబంధాలున్నట్లు వెల్లడి అయింది. మెసపుటేమియాలోని అక్కద్ (Akkad) కు చెందిన ప్రఖ్యాత రాజైన సర్గాన్ (Sargon) (2350 B.C), దిల్మన (Dilmun), మగాన్ (Magan), మెలూహ లకు చెందిన ఓడలు తన ముఖ్యపట్టణానికి వచ్చేవని గొప్పగా చెప్పుకున్నాడు. మెలూహాను పండితులు హరప్పా లేక సింధు పట్టణ ప్రాంతాలు లేదా సింధునదీ ప్రాంతంగా గుర్తించారు. ఉర్ నగరానికి చెందిన వర్తకులు దిగుమతి చేసుకున్న కొన్ని వస్తువుల జాబితాలు మనకు లభ్యమైనాయి. వాటిలో ఉర్ వర్తకులు రాగి, కార్నేలియన్, దంతం, ముత్యపు చిప్పలు (shell), లాపిస్ లాజులి, ముత్యాలు, ఎబోని మెలూహ నుండి దిగుమతి చేసుకొనేవారని పేర్కొనబడింది.

మధ్య ఆసియాలోను, ఆఫ్ఘనిస్తానులోను ఉన్న వర్తక సంబంధాలు హరప్పా నాగరిక ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోబడి ఉండవచ్చు. ప్రారంభ కాలపు మెసపుటేమియా సాహిత్యాలలో, మెలూహాను (Meluhha) చెందిన ఒక వర్తక సమూహాలు మెసపుటేమియాలో నివసిస్తున్నట్లు పేర్కొనబడింది. ఇంకా సందర్భంలో మెసపుటేమియా

లో లభ్యమైన ఒక ప్రాచీన ముద్రిక దాన్ని మొదలైన
మెలూహాన్ భాషను తర్జుమా చేసే ద్విభాషి
(ప్రభుత్వ పరంగా) ఈ సారంబు వేయబడింది.
ఈ ఉదాహరణలన్నీ మెసపుటోమియాకు, హరప్పా
ప్రజలకు ఉన్న సంబంధాలు వర్తకమైనవి కావని
తెలుపుతున్నాయి. రెండు ప్రాంతాల మధ్య ఉన్న
మామూళ్ళు బట్టి రెండు సమాజాల మధ్య ఈ రెగ్యులర్
సంబంధాలున్నాయని చెప్పటం కష్టం. అయితే
పెద్దపెద్ద వర్గాల దగ్గర సంబంధాలు ఉన్నాయని భావించవచ్చు.

సంప్రదాయంగా మెసపుటోమియాకు వెళ్ళేవి
బట్టలు, ఉన్ని, సుగంధ తైలాలు, చర్మ ఉత్పత్తులు
మొదలైనవి చేసేవారు. ఇవన్నీ నాశనం అయ్యే సరకులు
కావటంతో మనకు వాటి అవశేషాలు లభించటంలేదు.
ఈ కారణంగా హరప్పా పట్టణాలలో మెసపుటోమియా
వస్తువుల ఆధారాలు లభించలేదని భావించబడింది.
వెండి కూడా మెసపుటోమియా నుంచి దిగుమతి అయిన
ముఖ్యమైనదిగా భావించవచ్చు. హరప్పా నగర
ప్రాంతాలలో వెండి లభించే ప్రాంతం ఏదీ లేదు
కానీ హరప్పా ప్రజలు వెండిని విరివిగా ఉపయోగించారు.
బహుశా ఈ వెండిని మెసపుటోమియా నుండి
దిగుమతి చేసుకొని ఉండవచ్చు.

హరప్పా, మొహంజదారో నగరాల వద్ద బయల్పడిన కొన్ని సీళ్ళ మీద, పాటరీ మీద ఓడలు, బోట్లు చిత్రీకరించబడి ఉన్నాయి. తెరచాప గుంజ పెట్టేందుకు వీలుగా ఉన్న ఆకారంగ, పడవ నడుపు తెడ్లు బిగించుటకు తన్నలు (eyeholes) కలిగిన టెర్రకోట ఓడ పడవ నమూనాలు లోథల్ వద్ద లభ్యమైనది.

సీళ్ళ, పాటరీ మీద చిత్రీకరించబడిన పడవలు సింధు, పంజాబ్ ప్రాంతాల్లో నేటికీ వాడకంలో ఉన్న పడవలను పోలి ఉన్నాయి. కనుక సముద్రంపై ఓడలు, పడవలు (బోట్లు) సరకుల రవాణాకు, ప్రయాణాలకు హరప్పా ప్రజలు ఉపయోగించారు.

భూ మార్గాలనుండి జరిగే రవాణాకు వస్తుబండిని ఉపయోగించారు. అట్లే బరువులు మోసే ఎద్దులు, ఒంటెలు, గాడిదలు మొదలైన జంతువులను కూడ రవాణా కొరకు ఉపయోగించారు. వస్తుబండి టెర్రకోట్ట నమూనా, [illegible] వద్ద బయల్పడిన రోడ్లపైన గల బండి దారులు (cart-tracks), ఆనాడు వాడకంలో ఉన్న బండ్లు దాదాపు నేటి వస్తుబండ్లవలె ఉన్నాయని చెప్ప వచ్చు. హరప్పా, చన్హుదారోలలో లభ్యమైన రాగి లేదా కంచుతో చేసిన బండి నమూనాలు [illegible] వలె ఎడ్ల బండి నమూనాలు

రక్షించేందుకు పైన వారి వలె ఉన్న ప్రాంత ఉన్నది
సంబంధంలో వీటి 'ఇక్క' (ikka) అని
వాడి ఉంది.

25.4.04

సాంఘిక పరిస్థితులు

హరప్పా ప్రజల సామాజిక వ్యవస్థ:

(1) సమాజంలోని వర్గాలు: హరప్పా సమాజంలో స్థూలంగా మూడు వర్గాలు స్పష్టంగా కనబడుతుంది. నగరములోని దుర్గము లోన నివసించే ఉన్నత శ్రేణి వర్గము, మధ్యంతరగతికి చెందిన సంపన్న వర్గము, రక్షణ గోడ కల్గిన దిగువ పట్టణంలో నివసించే సాధారణ బలహీన వర్గము. కొంతమంది చేతివృత్తుల వారు, కూలీలు (శ్రామికులు), ఈ రక్షణగోడ (ప్రాకారం) వెలుపల కూడ నివసించేవారు. ఈ సామాజిక వర్గాల విభజన కేవలం ఆర్థిక స్థితిగతులపైన ఆధారపడి ఉందా లేక సాంఘిక-మతపరమైన అంశాలపై ఆధారపడి ఉందా అనే విషయం మనం చెప్పలేము. కాలీబంగన్ వద్ద మతాధికారులు దుర్గము పై భాగంలో నివాసం ఏర్పరుచుకొని, దాని దిగువ భాగములన హోమ కుండాలలో (fire altars) క్రతువులు నిర్వహించేవారు.

(దుర్గానికి వెలుపల కోట రక్షణ గోడ బయట)

మరో విధంగా చూచినట్లు ఐతే

సమాజంలోని వివిధ తరగతుల ప్రజలు: పండితుల తరగతి (మతాధికారులు వేద పురోహితులతో సహా), వైద్యులు, అధికారులు, వర్తకులు, చేతివృత్తుల వారు, వ్యవసాయదారులు, జాలరులు, పశువుల కాపరులు, శారీరక శ్రమ చేసేవారు. వర్తక కుల తరగతి సమాజంలో ప్రముఖ పాత్ర నిర్వహించేది. వర్తకులు వ్యాపారం ద్వారా అమిత ధనాన్ని ఆర్జించేవారు. చేతి వృత్తుల (artisans) వారిలో మట్టి పాత్రలు చేసేవారు ముఖ్యమైన వారు. మొహంజదారో లో త్రవ్వగా బయటపడిన ఒక కాంస్య నర్తకి వల్ల నర్తకీమణులు ఉండేవారని తెలుస్తున్నది.

(2) వస్త్రాలు: అలంకరణ సింధు ప్రజలు సామాన్యంగా జుట్టుల గురించి [illegible] చిత్రాలు బొమ్మలు, రాతి విగ్రహాలు వున్నాయి. వాటి వలన మనకు ఈ అవగాహన కలుగుతుంది. హరప్పా ప్రజలు సామాన్యంగా స్త్రీ, పురుష భేదం లేకుండా అంతరీయం, ఉత్తరీయం ధరించేవారు. అంతరీయం, ఉత్తరీయం నూలుతో గాని, ఉన్నితో గాని తయారు చేసుకొనేవారు. [illegible] లేదా అద్దకం ఉన్న ఉత్తరీయాన్ని సంపన్నులు ధరించినట్లు కన్పిస్తోంది. పేద ప్రజలు నూలు నారలు, [illegible] వంటివి మొదలైన వస్త్రాలు వాడినట్లు తెలుస్తోంది. సామాన్య ప్రజలు నడుం కింది [illegible] భాగం దాకా వస్త్రాలు ధరించి నడుం పై భాగమంతా అర్థ దిగంబరంగా ఉండేవారు. ఆ నాటి హరప్పా పాలకులు నేడు రోడ్డు మీద నడిచి వెళ్తుంటే మనకి ఈ యాచకుని (భిక్షువు) ~~లాగా కన్పిస్తారు~~ అనిపిస్తారు.

(3) ఆభరణాలు: సంపన్నులు రత్నాలు, బంగారు, వెండి నగలు ధరించగా పేద ప్రజలు రాగి లోహం, మట్టి, ఎముక [illegible] నగలు పెట్టుకునేవారు. ఆ నాటి పురుషులు నేటి మన సమాజంలోని పురుషులకంటే చాలా ఎక్కువగా ఆభరణాలు ధరించేవారు. వారు ఉంగరాలు, [illegible], మెడ [illegible] చెవులకు పెద్ద ఆభరణాలు ధరించేవారు. అలంకరణందు స్త్రీలు, బంగారం, వెండి, రాగి, పూసల దండలు అలంకరణలలో ప్రధానంగా వాడారని తెలుస్తుంది. స్త్రీలు, పురుషులు జుట్టు [illegible] పెంచుకొనేవారు. [illegible] లభించిన [illegible] బట్టి కొందరు పురుషులు గడ్డం, మీసం తీసివేసి

కేవలం గడ్డం పెంచినట్లు గా తెలుస్తోంది. స్త్రీలు
జడలు, ముడులు (కొప్పులు) వేసుకొనే వారు. కొందరు
ఉన్నత వర్గాల స్త్రీలు, విసనకర్ర (వృత్త) ఆకారంలో
శిరోజాలంకరణ చేసుకొనేవారు. శిరోజాలంకరణలో
సింధు స్త్రీలు, నేటి స్త్రీలను మించిపోయారని
చెప్పవచ్చు. స్త్రీ, పురుష భేదం లేకుండా శిరోపట్టీలను
ధరించేవారు. ఇవి బంగారం, వెండి రాగిలతో
చేసేవారు. చన్హు దారోలో శిథిలాలలో
బయల్పడిన మేజాలు, కంచు అద్దాలు, దంతపు
దువ్వెనలు మొదలైనవి అలంకరణ కోసం
ఉపయోగించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా
హరప్పాలో లభించిన లోహం, శిల, మట్టి,
దంతంతో తయారుచేసిన ముస్తాబు, బరిణె,
మొహంజదారోలో లభించిన అలంకరణ
సామాగ్రి లాంటి అవశేషాల వల్ల స్త్రీలు
సౌందర్యపోషణకు రంగు కేకులు, పౌడరు, కాటుక
మొదలైన వాటికి అధిక ప్రాముఖ్యం ఇచ్చినట్లు గా
తెలుస్తున్నది. ~~అంతేకాకుండా~~

27.4.00 (4) ఆహారపు అలవాట్లు: పంజాబ్, సింధ్ ప్రాంతాలలోని
హరప్పా వాసులకు గోధుమ, బార్లీ ముఖ్య ఆహారం.
రాజస్థాన్ ప్రాంతంలోని పట్టణాలలో ఉండే వారికి
కేవలం బార్లీనే ముఖ్య ఆహారం. గుజరాత్ లోని
సుర్కొటాడ రంగాపూర్, సుర్కోటడ వంటి ప్రాంతాలలో
వరి జొన్న, సజ్జ ధాన్యాలు ఇష్టపడే వారు.
నువ్వులు, ఆవాలు ముఖ్యమైన నూనె గింజలు.

బహుశ నెయ్యి కూడ ఉపయోగించి ఉండవచ్చు
రేగు పండు వారికి తెలుసునో లేదో మనకు
అవగతం కాలేదు. లేనైనా వాడి ఉండవచ్చు.
jujube (   ), ఖర్జూరం మొదలైన పండ్లు
తినేవారు. ఇవేకాక అరటి, దానిమ్మ, నిమ్మ, పుచ్చకాయ
ఫిగ్స్ (figs), మామిడి మొదలైన పండ్లను కూడ
తినేవారు. బహుశ [illegible] కూడ వారికి తెలుసు. వారికి
మాంసాహారం కూడ ఎంతో ఇష్టం. చేప, పంది,
గొర్రె, మేక మొదలైన జంతువుల ఎముకల
శకలాలు అవశేషాలలో తరచూ లభ్యమైనాయి.
దీనిని బట్టి ఆ జంతువుల మాంసం తినేవారని
తెలుస్తుంది. అంతేకాక కోళ్ళు, పాలు, పెరుగు
కూడ వారి ఆహారంలో భాగమే

(5) గృహ సామాగ్రి - వినోదం :: త్రవ్వకాలలో లభించిన
కుర్చీలు, మంచాలు, చిన్న బల్లలు గృహోపకరణాలు
గదిలో ప్రత్యేకంగా అతిథులకోసం ఏర్పాటు
చేసినట్లుగా భావించవచ్చు. కూర్చోడానికి రెల్లుగడ్డి
చాపలు వాడేవారు. రాగి లేదా మట్టితో తయారు
చేసిన దీపపు సెమ్మెలు ఉపయోగించినట్లు
లభించిన వాటిని బట్టి తెలుస్తుంది. లోహం,
శిల, మట్టి, దంతాలతో చేసిన పాత్రలను వాడేవారు.
మట్టితో చేసిన ఆటబొమ్మలైన ఎనుబోతు,
ఖడ్గమృగం, పెద్దపులి, వానరం, కుక్క, పిల్లి, గాడిద,
ఎలుగుబంటు, జింక, ముంగిస, ఉడుత, చిలుక, నెమలి

గిలకలు మొదలైనవి లభించాయి. ఇవి పిల్లలు ఆడుకోవడానికి ఉపయోగించినవై ఉండాలి. బొమ్మలు, చదరంగం పాచికలు, సింధు శిథిలాల్లో లభించాయి. అంటే సింధు ప్రజలు వినోద సమయంలో వినోదాన్ని పొందడానికి ఇవి ఉపయోగించినట్లు భావించవచ్చు. చేపలు పట్టడం, మృగయా వినోదం వీరికి తెలుసు.

త్రవ్వకాలలో కత్తులు, గొడ్డలి, బాణాలు మొదలైన ఆయుధాలు లభించాయి. కాని త్రవ్వకాలలో లభించిన ఆయుధాలు బలమైనవిగా కన్పించడంలేదు. అంతే కాకుండా కవచాలు లభించక పోవడంవల్ల బహుశ ఈ ఆయుధాలు యుద్ధంలో ఉపయోగించడానికి కాకుండా కేవలం వేట కోసమే ఉపయోగించి ఉంటారని భావించవచ్చు.

(6) భాష లిపి: హరప్పా ప్రజలు మాట్లాడటానికి, చదవను, వ్రాయను ఏ భాష ఉపయోగించారో మనకు స్పష్టంగా తెలియటం లేదు. హరప్పా ప్రజలు వాడిన వ్రాసిన లిపి మనకు లభ్యమైనది. దానిని ఇంకా చదువలేక పోతున్నారు. ఈ లిపి బొమ్మ లిపి. అక్షరాలకు సంకేతాలుగా రకరకాల బొమ్మలు వాడేవారు. కుండలు, రాగి కడ్డీలు, మట్టి గాజులు, బంగారు నగలు, దంతం మొదలైన వాటిపై ఈ లిపి సంకేతాలు చెక్కి ఉన్నాయి. ఈ లిపి ఉన్న ముద్రికలు సింధు శిథిలాల్లో

రెండు వేలకు పైగా దొరికాయి. ఈ లిపిలోని [illegible]
సుమారు - చిహ్నాలలోని స్పష్టతయే. వీటిలో కొన్ని
చేప, పక్షి, మనిషి ఆకారాల్లో ఉన్న ఈ లిపి
మొదట చిత్రాలుగా ఉండి తరువాత క్రమంగా
అక్షరాలుగా స్థిరపడింది. సింధులిపికి, ఈజిప్ట్-చైనా
లిపులకి మధ్య సంబంధం ఉందని పండితులు
నిరూపించారు. కొంత మంది పండితులు సింధులిపి
ఆర్యుల భాషైన సంస్కృతానికి పురాతన రూపంలా
ఉందని భావించారు. అయితే కొంత మంది పండితులు
సింధులిపి, ద్రవిడ భాషా కుటుంబానికి చెందిన
తమిళం మొదలైన భాషలకు పురాతన రూపంలా
ఉందని భావించారు. సింధు ప్రజల లిపిలో మనం
గుర్తించవలసిన మరో ముఖ్యాంశం ఏమిటంటే
హరప్పా నాగరికత విలసిల్లిన కాలమంతటిలో అది
ఎట్టి మార్పు చెందకుండా ఉండటం. ఇతర ప్రాచీన
లిపులన్నీ కాలక్రమేణా స్పష్టమైన మార్పుల్ని
పొందాయి. దీని బట్టి హరప్పా లిపి సామాన్య ప్రజలచే
వాడబడలేదని భావిస్తున్నారు. బహుశ ఉన్నత స్థాయిలో
ఉండే ఏ కొద్ది మందికో మాత్రమే ఈ లిపిని
వాడే అవకాశం ఉండి వుంటుంది.

(7) కళలు: హరప్పా ప్రదేశాలలో త్రవ్వకాలలో లభ్యమైన
ముద్రలు, రాతి విగ్రహాలు, చిత్రకళలు, కుండపెంకులు, లోహ
విగ్రహాలు హరప్పా ప్రజల కళాపిపాసకు చక్కని
తార్కాణాలు. ~~మొహెంజొదారోలో~~ హరప్పాలో లభించిన
ముద్రలపై జంతువుల చిత్రాలు అద్భుతంగా ఉంది.

మట్టి పాత్రలపైన, ముద్రలపైనా అందమైన జంతువుల, మానవుల దేవతల బొమ్మలను అనేక రంగులలో చిత్రించారు. మొహెంజదారోలో లభ్యమైన ఒక యోగి యొక్క ~~అద్భుతమైన~~ బొమ్మ, హరప్పాలో లభ్యమైన రెండు ప్రతిమలు, అద్భుతమైనవి. మొహెంజదారోలో లభ్యమైన కంచుతో చేయబడిన 11.5 సెం.మీ. ఎత్తుగల నాట్యకత్తె విగ్రహాలు, కంచు విగ్రహాలలో ప్రసిద్ధి పొందినవి. ఇది మైనపు ఉపయోగించి ~~[illegible]~~ పోతపోసే విధానం ద్వారా తయారు చేయబడినది. దయమాబాద్ (Diamabad) వద్ద లభ్యమైన కంచు జంతువుల బొమ్మల వర్గము హరప్పా కాలానికి చెందినదనే భావించబడుతుంది. హరప్పా వద్ద లభ్యమైన ఎర్ర ఇసుకరాయి (red sand stone) తో చేసిన మొండెము, విరిగి [illegible] నిలువుగా ఉన్న అవశేషాలలో ~~[illegible]~~ కుక్క [illegible] (grey hounds) తో చేసిన మొండెము [illegible] నృత్యం చేస్తున్నట్టు ఉన్నది ఎంతో వాస్తవికతను సంతరించుకున్నాయి. అవి గనుక అన్య కాలాలలో లభ్యమైనవి కానిచో, హరప్పా కాలానికి చెందినవంటే ఎవరూ నమ్మరు.

హరప్పా ప్రజలు అనేక సంఖ్యలో బొమ్మలు ప్రతిమలు ~~[illegible]~~ సృష్టించారు. ఇవి చేతితో తయారు చేయబడినవి. మనుషులు, జంతువులు, పక్షులు, కోతులు, కుక్కలు, గొర్రెలు, పశువులు మొదలైన వాటి

ఉదాహరణలు తయారు చేశారు. గంగడోలు ఉన్న ఎద్దు, గంగడోలు లేని ఎద్దు రెండు రకాలు లభ్యమైనాయి. పెక్కు ముద్రలపై ఒంటికొమ్ము ఎద్దు (unicorn) చిత్రించబడింది. కాని గంగడోలు ఉన్న ఎద్దు ఎంతో కళాత్మకంగా చిత్రించబడింది. ఏనుగులు, పులులు, ఖడ్గమృగాలు, ram ( ) మొదలైనవి చిత్రించబడిన ఇతర జంతువులు. మనకు కూడ అప్పటి దృశ్యాలు చిత్రించడం ద్వారా, మొట్టమొదటిదైన పెయింటింగ్ కు మనకు లభ్యమైన తెలుపబడిన బొమ్మలే ఆధారాలు.

సాంఘిక

1. సామాజిక విభజన
2. దుస్తులు
3. ఆభరణాలు - అలంకరణాలు
4. ఆహారం
5. వినోదాలు
6. భాష - లిపులు
7. కళలు
8. ఇంటి సామాగ్రి

Q: హరప్పా ప్రజల పాలకులెవరు?

జ: హరప్పా సమాజంలో పరిపాలనా (administrato[rs]) వర్గాలు, పూజారులు (మతాధికారులు) అనే మూడు ఉండొచ్చని ఉన్నత స్థాయి వర్గాలు (పైకి కనిపించని) ఉన్నట్లు ఊహిస్తున్నారు. సాధికారంగా లేదు. "రాజ్యం" అనే కేంద్రీకృత నిర్ణయాత్మకమైన వ్యవస్థ ఏర్పడిన తర్వాతే నాగరికత అభివృద్ధి చెందుతుంది. హరప్పా నాగరికతలో మునిసిపాలిటీ పాలనా (నగర ప్రణాళిక) మనం నడపటానికి నిర్ణయాలు చేసే "అధికారం" గల వ్యవస్థ ఉండి ఉంటుందని మనం ఊహించవచ్చు.

1) విశాల ప్రాతిపదికపై డ్రైనేజి వ్యవస్థ నిర్మాణం, దాని నిర్వహణ, అగ్ని విధుల నిర్వహణకు నగరాలలో నగరపాలక వ్యవస్థ అవసరం.

2) అదే విధంగా పెద్ద ధాన్యాగారాలు ఉండటాన్ని బట్టి చుట్టుపక్కల గ్రామ ప్రాంతాలనుండి ధాన్య సేకరణకు, ఆ ధాన్యాన్ని నగరాలలో ఉండే వారికి పంపిణీ చేయటానికి ఒక అధికార వ్యవస్థ ఉండి ఉంటుంది.

3) ఒకే కాలం నాటి పనిముట్లు, ఆయుధాలు, తూనికలు మొదలైన వాటి నిర్మాణం, డిజైన్లలో అద్భుతమైన ఏకరూపత (uniformity) కనిపిస్తుంది. కాన్నీ పనిముట్లు, ఆయుధాలు ఒక చోట భారీ ఎత్తున ఉత్పత్తి చేయబడి, అన్ని నగరాలకు, పట్టణాలకు

ప్రజల నివాస ప్రదేశాలకు పంపిణీ చేయబడేవని
అర్థం అవుతుంది. ఇలా చేయడం ఎంతో
అభివృద్ధికి దారితీస్తుంది.

4) పెద్ద పెద్ద నగరాలలో నివసించే వారు వారి విలాసవంతమైన జీవితం కోసం వాడిన వస్తువుల పై విధించిన పన్నులను బట్టి ఏదో ఒక రకమైన పాలకవర్గం ఉండి ఉండవచ్చునని తెలుస్తుంది.

5) నగరాలలో పెద్ద పెద్ద నిర్మాణాలు (రాజప్రసాదాలు, ధాన్యాగారాలు, దేవాలయాలు, గిడ్డంగులు మొ॥) బట్టి ఈ భవనాలలో నివసించిన వారు రాజకీయ పరంగా కానీ, ఆర్థిక పరంగా కాని, మతపరంగా కానీ అధికారాన్ని చెలాయించి ఉంటారు. పెద్ద పెద్ద భవనాలు బయల్పడిన మొహంజదారో నగరంలో పెద్ద సంఖ్యలో seals సీళ్లు బయల్పడడాన్ని బట్టి ఈ సీళ్లు వర్తకులు, పాలకుల అధికారానికి చిహ్నాలుగా ఉండేవనుటలో ఆశ్చర్యం లేదు.

అలాగని మొహంజదారో హరప్పా నగరాలను విభిన్న పట్టణాలను (capital) చెప్పజాలము. ఈ నాగరికతలో రెండు ప్రధాన పెద్ద స్వతంత్రమైన రాజకీయ అంశాలు ఉండి ఉండవచ్చు కదా. అయితే మనం అనుకొనేదేమంటే నగరాలు రాజకీయ, ఆర్థిక అధికారాలగల కేంద్రాలుగా

కుటుంబ వ్యవస్థ కాదని. మానవ పరిణామ క్రమంలో ఆ
పాలించిన పాలకులు ఎవరు అనేది స్పష్టంగా
వారు రాజులుగా వచ్చు, పురోహితులు (priests)
కావచ్చు, లేదా వర్తక ప్రముఖులు కావచ్చు.
అయితే ఆయా సమాజాల్లో ఆర్థిక,
ధార్మిక, పరిపాలన ~~వ్యవహారాలు~~ వ్యవహారాల అధికారం నిర్దిష్టంగా
ఒకరి ~~చేతిలోనే~~ పడి వుండేది కాదు. అంటే ఒకే వ్యక్తి
పురోహిత ప్రముఖుడు, రాజు మొదలైన అధికారాలన్నీ-
-వంటివాడైన వర్తకుడు కూడా అయి వుండవచ్చు.
కాని మనకు లభించిన ఆధారాల వల్ల పాలనా ఆ
అధికారం వ్యవస్థ ఒకటి వుండి వుండేదని
తెలుస్తుంది. అయితే ఈ అధికార వ్యవస్థ
ఏ రూపంలో వుండేది అనేది మనకు ఇప్ప
పూర్తిగా ~~తెలియ~~ ఇప్పటివరకు తెలియదు.

— o —

ప్ర: హరప్పా నాగరికత నిర్మాతలెవరు? (authors)

జ. హరప్పా నాగరికత జనాభాలో గల వివిధ జాతుల (races) గురించి చాలా కష్టంతో తెలుసుకోవచ్చు. హరప్పా నాగరికత నిర్మాతల గురించి మనకు గల నిర్దిష్టమైన ఆధారం శిథిలాలలో లభించిన మానవ అస్థిపంజరాలు, పుర్రెలు. వీటిని బట్టి ఆనాటి జనాభా [illegible] కనీసం నాలుగు విభిన్న జాతులకు చెందిన వారని భావించారు. అవి ప్రోటో-ఆస్ట్రలాయిడ్, మెడిటరేనియన్, ఆల్పినాయిడ్ (ఆర్మనాయిడ్ శాఖ) మంగోలాయిడ్. మొహంజదారో జనాభా ముఖ్యంగా మెడిటరేనియన్ జాతికి చెందినదని భావిస్తున్నారు. కాలక్రమేణ [illegible] బట్టి విభిన్న జాతులు కలిసిపోయినాక ఆ జాతులు పరస్పరం స్వేచ్ఛగా వివాహం చేసుకున్నట్లు తెలుస్తుంది.

హరప్పా, మొహంజదారో, చాన్హుదారో, లోథాల్ వద్ద జరిపిన త్రవ్వకాలను బట్టి Dr. కే. సేన్ గుప్తా ఈ ప్రదేశాల వద్ద జనాభా [illegible] (homogeneous) [illegible] లేదా [illegible]. [illegible] ఆకారాల పరంగానూ, [illegible] ఒకే విధంగా (homogeneous)గా ఉన్నారని, జీవశాస్త్ర పరంగా ఒకే విధంగా ఉన్నారని, అవి వివిధ జాతులకు (races) చెందినవారుగా లేరని అభిప్రాయపడ్డారు. అయితే హరప్పా సంస్కృతి ఆరంభ

పూర్వమున్న జనాభాల నుండి ప్రవర్తించినదని
సిద్ధాంతీకరించారు.

కొంతమంది పండితులు హరప్పానాగరికత
నిర్మాతలను ఆర్యులు, ద్రావిడుల పరంగా
నిర్ధారించటానికి ప్రయత్నించారు. నిజానికి
ఈ ఆర్యులు ద్రావిడులు అనే పదాలు భాషా
పరంగా వచ్చినవే అయినా, ఈ సందర్భంలో
జాతుల పరంగా వాడటం జరిగింది.
~~ఈ విధంగా సింధూనాగరికత నిర్మాతలు~~
ద్రావిడులు, ఆర్యులు, సుమేరియన్లు,
పణిలు (Panis), అసురాస్, వ్రత్యాస్, దాసాస్,
దాసులు, నాగులు ఆర్యులు మొదలైన వారిని
సింధూనాగరికత నిర్మాతలుగా భావిస్తున్నారు.

మెజారిటీ అభిప్రాయం సింధూనాగరికత
నిర్మాతలు ద్రావిడులని. అయితే చారిత్రక
వ్యక్తులను పట్టిపెట్టి సాంస్కృతికాంశాల ద్రావిడుల
పరిశోధించిన వారి అభిప్రాయాల పరంగా చూచినట్లయితే
సింధూనాగరికత నిర్మాతలని చెప్పటం కష్టం.
కాగ ఋగ్వేదంలో ప్రాచీన హరప్పా
నాగరికత లక్షణాలు ఒక్కటి కూడా కనపడకపోవటం
తప్పక కూడా ద్రావిడుల హరప్పా నాగరికత
నిర్మాతలని అభిప్రాయానికి దోహదమవ్వడం
లేదు.